తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM హైదరాబాద్ : fb.com/vaartha Digital
Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
5-4-2026 ఆదివారం సంపుటి: 32 సంచిక: 64 పేజీలు: 10+4 వెల: 8.00





కేరళంలోని అలప్పుజాలో శనివారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో రాహుల్, కాంగ్రెస్ సీనియర్ నేత కెసి వేణుగోపాల్ తదితరులు

# ఇబ్రహీంపట్నంలో బిఆర్ఎస్-బిజెపి

>> ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అభ్యంతరం వ్యక్తం చేశారు. ముందుగా బీజేపీ అభ్యర్థి పేరు ఎలా ప్రతిపాదిస్తారంటూ ఆందోళన చేశారు. అధికారులతో వెడ్మ బొజ్జు వాగ్వాదానికి దిగారు. ఛైర్మన్ ఎన్నికను ఆదివారానికి వాయిదా వేశారు. సమావేశం నుంచి ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు బయటకు వెళ్లిపోయారు. మున్సిపల్ కార్యాలయం ముందు బీజేపీ, బీఆర్ఎస్ నేతలు ఆందోళన చేశారు. వెడ్మ బొజ్జుకు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తమ అభ్యర్థికి మెజారిటీ ఉన్నా ఛైర్మన్‌గా ప్రకటించలేదని బీజేపీ, బీఆర్ఎస్ నేతలు ఆందోళన చేశారు. ఖానాపూర్ మున్సిపాలిటీలో మొత్తం 12 వార్డుల్లో అధికార కాంగ్రెస్ పార్టీ నుంచి ముగ్గురు కౌన్సిలర్లు గెలుపొందగా స్వతంత్రంగా గెలిచిన మూడోవార్డు కౌన్సిలర్ కాంగ్రెస్‌లో చేరడం, ఎమ్మెల్యే ఎక్స్ అఫీషియో ఓటుతో ఆ పార్టీ బలం ఐదుకు చేరింది. బీఆర్ఎస్‌కు నలుగురు కౌన్సిలర్లు, బీజేపీకి నలుగురు కౌన్సిలర్లు ఉండటంతో ఖానాపూర్‌లో హంగ్ ఏర్పడి ఉమ్మడి జిల్లాలోనే ఖానాపూర్ రాజకీయం ఆసక్తికరంగా మారింది. బీజేపీ, బీఆర్ఎస్ కలిసి అధికారం చేజిక్కించుకోవాలని చూస్తుంటే, ఛైర్మన్ పదవి చేజారకుండా అధికార పార్టీ కాంగ్రెస్ ఎత్తుగడలు వేస్తోందని సమాచారం. మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపల్ ఛైర్మన్ పీఠాన్ని బీఆర్ఎస్, సీపిఐ కూటమి దక్కించుకుంది. 51 రోజుల ఉత్కంఠకు తెరదించుతూ ఛైర్‌పర్సన్‌గా బీఆర్ఎస్ 17వ వార్డు అభ్యర్థి గొడిసెల సంధ్యారాణి ఎన్నికయ్యారు. 22వ వార్డు సీపిఐ అభ్యర్థి మిట్టపల్లి సరితను వైస్‌ఛైర్మన్ పదవి వరించింది. క్యాతనపల్లిలో మొత్తం 22 స్థానాలకు గానూ 14 స్థానాలలో బీఆర్ఎస్,సిపిఐ సభ్యులు గెలిచారు. 7 స్థానాలను కాంగ్రెస్ గెలుచుకుంది. ఇప్పటికే 2 సార్లు వాయిదా పడ్డ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికకు హైకోర్టు ఆదేశాలతో అధికారులు శనివారం ఏర్పాట్లు చేశారు. క్యాతనపల్లి పురపాలక ఎన్నిక గతంలో రెండు సార్లు వాయిదా పడింది. కోరం సరిపడా సభ్యులు లేనందున ఫిబ్రవరి 17న ఛైర్మన్ ఎన్నిక వాయిదా పడగా కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య ఘర్షణతో ఎన్నిక ప్రక్రియ పూర్తి కాలేదు.ఎన్నిక సమయంలో రెండు పార్టీల సభ్యులు పరస్పరం కుర్చీలు విసురుకోవటం మహిళా అభ్యర్థులను తోసేయటంతో సమావేశంలో గందరగోళం ఏర్పడింది. దీంతో సరిగ్గా పాలకవర్గం ఎన్నిక జరిగిపోతుందనుకునే క్రమంలో బీఆర్ఎస్ సభ్యులు తమపై దౌర్జన్యం చేశారని ఆరోపిస్తూ మంత్రి వివేక్, ఎంపీ వంశీకృష్ణ సహ కాంగ్రెస్ సభ్యులంతా బయటికి వెళ్లిపోయారు. దీంతో ఉన్నతాధికారులు సూచనలకు మేరకు ఎన్నిక వాయిదా వేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ఆ రోజు ఉదయం బీఆర్ఎస్, సీపీఐ సభ్యులతో కలిసి మున్సిపల్ కార్యాలయానికి వెళ్లేందుకు ప్రయత్నించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొవ్వ లక్ష్మ, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ లను పోలీసులు క్యాతనపల్లి ఫ్లైఓవర్ వద్ద అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు ఆ అభ్యర్థులను మున్సిపల్ కార్యాలయానికి ఎస్కార్ట్ చేసి తీసుకెళ్లారు. వీరితో పాటు పార్టీ కార్యకర్తలు అక్కడే ఉన్న మంత్రి వివేక్, పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ కాన్వాయ్ అటువైపుగా వెళ్తుండగా ఇరు వర్గాలకు చెందిన కార్యకర్తలు ఒకరిపై ఒకరు పోటీ నినాదాలు చేశారు. ఈ క్రమంలో కొందరు వ్యక్తులు మంత్రి కాన్వాయ్‌పై రాళ్లు విసిరారు. ఈ దాడిలో ఓ పోలీస్ కానిస్టేబుల్, ఇద్దరు కాంగ్రెస్ నాయకులకు తీవ్ర గాయలయ్యాయి. వారిని వెంటనే ఆస్పత్రికి తరలించారు. కాగా, క్యాతనపల్లి మున్సిపాలిటీలో పాలకవర్గం ఎన్నిక ప్రక్రియ దుశ్శాసన సర్వాన్ని తలపించిందని మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్ విమర్శించారు. తమకు స్పష్టమైన మేజార్టీ ఉన్నా మంత్రి వివేక్ ఎన్నిక జరగకుండా అడ్డుకున్నారని మండిపడ్డారు. ఈ ఘటన తర్వాత తిరిగి మళ్లీ మూడోసారి ఎన్నిక నిర్వహించడంతో శనివారం మున్సిపల్ ఛైర్మన్ పీఠాన్ని బీఆర్ఎస్, సీపీఐ కూటమి దక్కించుకుంది. ఛైర్మన్, వైస్ ఛైర్మన్ల ఎన్నికపై అధికారిక ప్రకటన సమయంలో క్యాతనపల్లి ఛైర్మన్ ఎన్నికకు కాంగ్రెస్ కౌన్సిలర్లు దూరంగా ఉన్నారు.

# తెలంగాణలో అటల్ టింకరింగ్ ల్యాబ్‌లు

>> సంస్థాగత మద్దతు అందించనున్నారు. ప్రాంతాల వారీగా క్లస్టర్లుగా విభజించి, నోడల్ సంస్థలతో అనుసంధానం చేయడం ద్వారా విద్యార్థులు తమ ఆలోచనలను ఆచరణాత్మక పరిష్కారాలుగా, వ్యాపారావకాశాలుగా మార్చుకునేలా చేయడమే దీని లక్ష్యం. 'వికసిత భారత్ 2047' దిశగా ఇది ఒక కీలక అడుగు అని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, పాఠశాలలలో ఆవిష్కరణల బలోపేతం చేయడంలో ఈ కార్యక్రమం కీలకంగా మారుతుందన్నారు. విద్యార్థులు సృజనాత్మకంగా ఆలోచించి, వాస్తవ సమస్యలకు పరిష్కారాలు కనుగొనేలా ఇది దోహదపడుతుందని చెప్పారు. ఆత్మవిశ్వాసం, సామర్థ్యం, భవిష్యత్‌కు సిద్ధంగా ఉన్న తరాన్ని తీర్చిదిద్దడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలకం. ఈ దిశగా తిఎల్ విశేషంగా పనిచేస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ పథకం కింద రాష్ట్రంలోని 379 ఎటిఎల్‌లను క్లస్టర్లుగా విభజించి, ప్రతి క్లస్టర్‌కు ఒక నోడల్ సంస్థను అనుసంధానించనున్నారు. రాష్ట్ర నోడల్ సంస్థగా వర్ధమాన్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌ను నియమించారు. ఈ సంస్థ సాంకేతిక మార్గదర్శకత్వం, మెంటారింగ్, ఉపాధ్యాయ శిక్షణ, స్టార్టప్‌లకు అవసరమైన మద్దతు అందించనుంది.గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, కార్మిక, ఉపాధి, శిక్షణ, ఫ్యాక్టరీలు, విపత్తు నిర్వహణ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం దాన కిషోర్ మాట్లాడుతూ, యువత సామర్థ్యాన్ని సమర్థంగా వినియోగించుకోవడంపైనే భారత్ గ్లోబల్ ఇన్నోవేషన్ నాయకత్వం ఆధారపడి ఉందన్నారు. అటల్ ఇన్నోవేషన్ మిషన్ ద్వారా విద్యార్థులు మార్గదర్శకత్వం పొందుతూ, ప్రయోగాత్మక నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని, తమ ఆలోచనలను ఫలితాలుగా మార్చుకునే అవకాశం లభిస్తోందనీ తెలిపారు. అటల్ ఇన్నోవేషన్ మిషన్ డైరెక్టర్ దీపక్ బగ్లా మాట్లాడుతూ, చిన్న వయసు నుంచే ఆవిష్కరణ సంస్కృతి పెంపొందించడమే లక్ష్యమన్నారు. ఆలోచనల నుంచి ప్రభావం దిశగా ప్రతి యువ ఆవిష్కర్తను తీసుకెళ్లడమే మా లక్ష్యం. పాఠశాలలు, సంస్థలు, ఆవిష్కరణ వ్యవస్థల మధ్య బలమైన అనుసంధానం ద్వారా భవిష్యత్ అభివృద్ధికి అవసరమైన ప్రతిభను పెంపొందిస్తున్నాం అని చెప్పారు.దేశవ్యాప్తంగా ఇప్పటికే 15 వేలకుపైగా అటల్ టింకరింగ్ ల్యాబ్‌లు ఏర్పాటు చేసిన ఏఐఎం కార్యక్రమంలో భాగంగా తెలంగాణలో వీటి అమలుకు శ్రీకారం చుట్టారు.

## 10 లక్షల ఉచిత బీమా

>> అధికారులు ఎవరైనా సరే సహజ మరణానికి గురయినట్లయితే వారిపై ఆధారపడిన కుటుంబాలకు 10లక్షల రూపాయల బీమా సౌకర్యాన్ని వర్తింప జేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు సింగరేణి సంస్థకు బ్యాంకు యాజమాన్యం తెలియజేసింది. ఈ మేరకు దీనఇకి సంబంధించి శనివారం సింగరేణి యాజమాన్యం విడుదల చేసిన ఒక ప్రకటనలో సింగరేణి సిఎండి డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి ఆదేశాల మేరకు డైరెక్టర్ పర్సనల్, ఫైనాన్సు పొట్టు గౌతమ్ ప్రత్యేక చొరవ ఫలితంగా యూనియన్ బ్యాంకు యాజమాన్యం ఇందుకు అంగీకరించిందని తెలిపింది. ఈ ఉచిత బీమా ఈ నెల 1వ తేదీ నుంచి ఇది అమలులోకి వచ్చినట్లు పేర్కొంది. కాగా 2024 లో సింగరేణి కార్మికులకు ఉచిత కోటి రూపాయల ప్రమాద బీమా పథకాన్ని యూనియన్ బ్యాంకు అమలు చేయడం ప్రారంభించింది. ఈ ఒప్పందానికి కొనసాగింపుగా తాజాగా సహజ మరణానికి కూడా 10 లక్షల రూపాయల బీమాను వర్తింపజేస్తూ నిర్ణయించినట్లు యూనియన్‌బ్యాంకు అధికారులు పేర్కొన్నారు.

## డిజిటల్ విప్లవం

>> పనులను కేవలం 10 నిమిషాల్లో పూర్తి చేయగలిగే శక్తి ఎఐ సాంకేతికతలో ఉందన్నారు. ఇది మనిషి సృష్టించిన అద్భుతమని, దీనిని సక్రమంగా వినియోగిస్తే సంస్థల పనితీరులో విప్లవాత్మక మార్పులు సాధ్యమని పేర్కొన్నారు. ప్రతి విభాగం తమ అవసరాలకు అనుగుణంగా ఎఐని మలుచుకొని వినియోగిస్తే అధిక ఫలితాలు సాధించవచ్చని సూచించారు. కృత్రిమ మేధ వినియోగం ద్వారా విద్యుత్ రంగంలో వేగం, ఖచ్చితత్వం, పారదర్శకత పెరిగి వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించే దిశగా ఉత్తర తెలంగాణ పంపిణీ సంస్థ కీలక అడుగులు వేస్తోందని చెప్పారు. ఎఐ అమలు కోసం దశలవారీ కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ద్వారా సంస్థ సేవలను నూతన స్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులకు నిరంతరాయ, నాణ్యమైన సేవలు అందించడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. అనంతరం ఓగులాపూర్ 400 కెవి మానవ రహిత సబ్‌స్టేషన్‌ను సందర్శించారు. నిర్వహణ పద్ధతులను, అనుసరిస్తున్న విధానాలను, వోల్టేజి స్థాయిలు తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. తదుపరి వివిధ విభాగాల్లో ఇప్పటికే చేపడుతున్న డిజిటల్ చర్యలు, భవిష్యత్‌లో అమలు చేయనున్న ఎఐ ఆధారిత పరిష్కారాలను నవీన్ మిట్టల్ సమీక్షించారు. ఈ సమావేశంలో రైతు పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ సీఎండీ ముషారఫ్ ఫారూఖీ తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

05-04-2026, ఆదివారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం
వసంత ఋతువు, కృష్ణపక్షం, రేవతి కార్తె
తదియ ప.12.01
విశాఖ రా12.09
వర్జ్యం : తె.4.37 - ఉ.6.24
దు.సా.4.38-సా.5.27
శుభసమయం:ఉ.10.00-11.00
రాహుకాలం సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం:** బంధువుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం.

**వృషభం:** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. చర్చాగోష్ఠులలో పాల్గొంటారు. మాట మీద నిలబడే వ్యక్తిగా మంచిపేరు సంపాదిస్తారు.

**మిథునం:** సేవా కార్యక్రమాలపై ఆసక్తి చూపుతారు. శుభకార్యల విషయాలలో మీ నిర్ణయాలు చర్చనీయాంశమౌతాయి.

**కర్కాటకం :** మీ వ్యక్తిగత రహస్యాలు కాపాడుకోవడానికి ప్రాధాన్యతనిస్తారు. విలువైన వస్త్రాలు కొనుగోలు చేస్తారు.

**సింహం:** స్థిర చరాస్తుల అమ్మకాలలో, కొనుగోలులో మెలుకువలు పాటించండి. వివాదాలకు దూరంగా వుండండి.

**కన్య :** శ్రమించని వాళ్లకు హోదాలు లభించడం మీకు ఆశ్చర్యం కలిగిస్తుంది. మీ శ్రమకు తగిన ఫలితం ఉండదు.

**తుల :** ఎంతో కొంత ధనలాభం మాత్రం ఊరట కలిగిస్తుంది. కుటుంబ సభ్యుల నుండి ప్రోత్సాహం లభిస్తుంది.

**వృశ్చికం:** వ్యర్థమైన ఖర్చులు, ప్రయాణాలు, అర్థం లేని గొడవలు, పంచాయితీలు, విలువైన సమయాన్ని హరిస్తాయి.

**ధనుస్సు:** రహస్య పెట్టుబడి బెట్టిన వ్యవహారాలు న్యాయవరమైన చిక్కుల్లో పడతాయి. సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు.

**మకరం:** జీవితభాగస్వామి సహకారాలు కీలక సమయంలో మీకు అండగా నిలుస్తారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే.

**కుంభం:** ఏకపక్ష నిర్ణయాలు ఏకపక్ష వాదన ఆధారంగా నిర్ణయాలు చేయవద్దు. వ్యాపారాలు లభిస్తాయి.వాహన సౌలభ్యం.

**మీనం :** వృత్తి, ఉద్యోగాలలో బదిలీ సమస్యగా మారవచ్చు. ఆర్థికంగా కనీస అవసరాలకు లోటు ఉండదు.వస్త్రలాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# అసత్యాల స్పెషలిస్ట్‌లు ఎల్డీఎఫ్, యుడిఎఫ్

>> ఆయన అన్నారు. కేరళలోని తిరువల్లాలో జరిగిన ర్యాలీలో ఆయన ఎల్డీఎఫ్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఎల్డీఎఫ్, యూడీఎఫ్ కూటములు అబద్ధాలు చెప్పడంలో ఆరితేరిపోయాయని విమర్శించారు. జనాభా నియంత్రణతో దక్షిణాది రాష్ట్రాల్లో పార్లమెంటు స్థానాలు తగ్గిపోతాయన్న వాదన అవాస్తవమని ఆయన స్పష్టంచేసారు. లెఫ్ట్, కాంగ్రెస్ పార్టీలు అబద్ధాల ఫ్యాక్టరీలుగా మారాయని అన్నారు. విదేశీ విరాళాల (నియంత్రణ) చట్టం (ఎఫ్‌సిఆర్ఎ), యూనిఫాం సివిల్ కోడ్ (యూసిసి)లకు తమ ప్రభుత్వం చేసిన సవరణలపై అనవసర భయాలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. దేశంలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం ద్వారా ఇరాన్, గల్ఫ్ దేశాల్లో నివసిస్తున్న కోటి మంది భారతీయ వలసదారుల ప్రాణాలను ప్రమాదంలోకి నెడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేసారు. ఎన్నికల ప్రయోజనం కోసం ఈ వలసదారుల భద్రతను కాంగ్రెస్ ప్రమాదంలోకి నెడుతోందని విమర్శించారు. ఇలాంటి బాధ్యతారాహిత్యమైన మాటల ద్వారా గల్ఫ్ దేశాలో భారత్‌కు ఉన్న బంధాన్ని దెబ్బతీయాలని చూస్తున్నారని అన్నారు. పశ్చిమాసియా దేశాలు భారత్‌ను శత్రువుగా చూడాలని చూస్తున్నారని కాంగ్రెస్‌పై ఆరోపణలు గుప్పించారు. ఇరాన్‌లో పనిచేస్తున్న తమిళనాడు, గోవా, కేరళ, తెలంగాణ, పుదుచ్చేరి రాష్ట్రాలకు చెందిన భారతీయ మత్స్యకారులు ప్రస్తుతం ప్రమాదంలో ఉన్నారని ఆయన పేర్కొన్నారు. వారిని రక్షించే పనిలో ప్రభుత్వం చురుకుగా నిమగ్నమై ఉందని, ఇప్పటికే వందలాది మంది సురక్షితంగా భారతదేశానికి తిరిగి వచ్చారని ఆయన తెలిపారు. గల్ఫ్, ఇరాన్‌లో ఉంటున్న భారతీయుల భద్రతకు ప్రధాని మోడీ హామీ ఇచ్చారు. శబరిమల ఆలయం నుంచి బంగారం అదృశ్యం కావడంపై మోడీ మాట్లాడుతూపుణ్యక్షేత్రం ప్రతిష్టను దెబ్బతీయడానికి ఎల్డీఎఫ్, యూడీఎఫ్‌లు కుమ్మక్కయ్యాయని ఆరోపించారు. ఈ రెండు పార్టీలు నాణేనికి రెండు వైపులు అని అన్నారు. కేరళలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ రెండు పార్టీలు జవాబుదారీగా ఉండాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

# ఎస్ఎల్‌బిసి తవ్వకానికి రాకెట్ బూమర్లు

>> శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ప్రత్యక్షంగా పర్యవేక్షణ చేస్తున్నా కాంట్రాక్టర్‌లో వేగం లేక పోవడంతో ముఖ్యమంత్రి కూడా దృష్టి సారించాల్సి వస్తోంది. ఎస్ఎల్‌బి సొరంగం నిడివి 43 కిలోమీటర్లకు ఉంటుంది.గత ఏడాది ఫిబ్రవరిలో ఎస్ఎల్‌బిసి సొరంగంలో 14కి.మి దూరంలో సుమారు మూడు మీటర్ల మేరకు సొరంగం పై కప్పు కూలిపోయి లోపల పనిచేస్తున్న ఎనిమిది మంది ఇంజనీర్లు కూలీలు, మట్టిదిబ్బల్లో చిక్కుకొన్నారు. సొరంగం పైకప్పు కూలిన ప్రాంతంలో రెండు రాతి పలకలు, బలహీనమైన మట్టి ఉండటంతో ఉపరితలం నుంచి సొరంగంలోకి నీటి ఊట పెద్దఎత్తున వచ్చిందని హెలీ బోర్న్ సర్వేలో నిపుణులు గుర్తించారనీ తెలిసింది. అప్పట్లో ఊటను నియంత్రించేందుకు పీయూ కాంక్రీట్ మిక్చర్‌తో పంపింగ్ చేస్తూ, ఎక్కడికక్కడ నియంత్రిస్తూ సొరంగం జాగ్రత్తగా నెమ్మదిగా తవ్వుతూ వెళ్ళారు. ఈ క్రమంలో భూమి పొరల్లో నీటి ఊట, వదులైన మట్టి పేరుకుపోయాయి. ఈ ప్రాంతాన్ని షీర్‌జోన్‌గా గుర్తించి నెమ్మదిగా పనులు చేపట్టినా చివరికి ఫిబ్రవరిలో ఒక్కసారిగా పైకప్పు నుంచి పెద్ద ఎత్తున నీళ్లు, బురదతో పైకప్పు కూలి పనిచేస్తున్న కార్మికులపై పడింది. ప్రస్తుతం ఇక్కడ పనులు చేపట్టడం ఒక సవాలేనని, అత్యాధునిక టెక్నాలజీ, నిశిత పరిశీలనతో పూర్తి చేయాల్సి ఉంటుందని నిపుణులు అంచనా వేయడంతో కాస్తావెనక్కి వచ్చి గుర్రపునాడ ఆకృతిలో పనులు చేయడానికి నిర్ణయంకు వచ్చారు. ప్రమాదం జరగడంతో సంవత్సరకాలం నిలిచిపోయిన పనులు తిరిగి ఈ సంవత్సరం ఫిబ్రవరి 17న తిరిగి ప్రారంభమయ్యాయి. అప్పటి వరకు టన్నెల బోర్ మిషన్ యంత్రంతో సొరంగం పనులు చేయగా, ప్రమాదంలో యంత్రం దెబ్బ తినడంతో పాత విధానంను పక్కనబెట్టారు.రెండు వైపుల నుంచి పనులు జరుగుతున్నాయి. అప్పటి నుంచి ఇప్పటి వరకు 86 మీటర్లకు పైగా తవ్వకం జరిగింది. ఒకవైపు ఎనిమిదిన్నర మీటర్లు తవ్వగా, మరోవైపు 77 మీటర్లకు పైగా తవ్వారు. ఇన్ లైట్ వైపు నుంచి ప్రమాదం జరిగిన ప్రాంతాని కంటే కాస్త వెనక్కి వెళ్లి, అక్కడి నుంచి ఎడమ వైపునకు గుర్రపునాడ ఆకృతిలో సొరంగం తవ్వుతున్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి డిబిఎం విధానంలో పనులు చేస్తున్నారు. జాతీయ భూభౌతిక పరిశోధనా సంస్థ ఆధ్వర్యంలో హెలీ బోర్న్ సర్వే నిర్వహించి ఫాల్టీ షియర్ జోన్లను గుర్తించారు. ఇంకా తొమ్మిది కిలోమీటర్లకు పైగా తవ్వాల్సి ఉండటంతో గుర్రపునాడ ఆకారంలో తవ్వుతున్నారు.



ముంబయిలోని ఓ గ్యాస్ ఏజెన్సీ కేంద్రం వద్ద బుధవారం ఖాళీ సిలిండర్లతో క్యూలో ఉన్న ప్రజలు

# వార్ హోరాహోరీ

>> కేంద్రాలు, అమెరికా స్థావరాలే లక్ష్యంగా క్షిపణులు,డ్రోన్లతో తెగబడుతోంది. అదేవిధంగా ఇరాన్‌పై దాడులకు నాయకత్వం వహిస్తున్న ఇజ్రాయెల్ ఆస్తులను కూడా లక్ష్యంగా చేసుకుంది ఇరాన్. ఇజ్రాయెల్‌కు చెందిన ఒక వాణిజ్యనౌకపై డ్రోన్‌తో దాడిచేసి ధ్వంసంచేసామని ఇరాన్ ఐఆర్‌జిసి వెల్లడించింది. ఎంఎస్ సీ ఇషికా అనే వాణిజ్యనౌకను మా డ్రోన్లతో ధ్వంసంచేసామని ఇరాన్ రేడియో ప్రకటించింది. ఇరాన్‌లోని ఖుజెస్థాన్‌ప్రావిన్స్ లో ఉన్న పెట్రోకెమికల్ కంపెనీలపై అమెరికా ఇజ్రాయెల్‌లు దాడులుచేసి బాంబుల వర్షం కురిపించాయి.

అలాగే ఇరాన్‌లోని బుషెహర్ అణువిద్యుత్‌కేంద్రంపైనా ఇజ్రాయెల్ ఫైటర్‌జెట్‌లు దాడులుచేసాయి. 48 గంటలే మీకు గడువు త్వరగా ఒప్పందానికి రాకుంటే ఇరాన్‌లోని అణువిద్యుత్‌కేంద్రాలను ధ్వంసంచేస్తామని ఇరాన్‌ను సమూలంగా నాశనంచేసామని అమెరికా చేస్తున్న ప్రకటనలకు ధీటుగానే ఇరాన్‌కూడా స్పందిస్తోంది. అమెరికాకు చెందిన ఎంక్యూ-1 డ్రోన్ ను ఐఆర్‌జిసి దళాలు కూల్చివేసాయి. అంతేకాకుండా శాశ్వతపరిష్కారమే యుద్ధం ముగింపునకు పరిష్కారం అని ఇరాన్ విదేశాంగమంత్రి అబ్బాస్ ఆరాగ్చి స్పష్టంచేసారు.

ఇదిలా ఉంటే శత్రుదేశాలకు సంబంధించిన 160కిపైగా డ్రోన్లను కూల్చివేసామని ఇరాన్‌కమాండర్‌ప్రకటించారు. హర్ముజ్ జలసంధితోపాటు గల్ఫ్‌ఆఫ్ ఓమన్,రెడ్‌సీలనుకలిపే బాబ్ ఎల్ మండెబ్ జలసంధిని కూడా మూసివేస్తామని ఇరాన్ ప్రకటించింది. హౌతీల సాయంతో ఆ జలసంధిని మూసివేస్తామని రాకపోకలు నిలిపివేయడంజరుగుతుందని అమెరికా అవమానకర రీతిలో దిగిరావాల్సిందేనని ఇరాన్ హెచ్చరించింది. కాగా యుద్ధం కారణంగా ఇరాన్‌లో 3500 మంది, ఇజ్రాయెల్‌లో 19 మంది చనిపోయారని ఐక్యరాజ్యసమితి మానవతా విభాగం ప్రకటించింది. గల్ఫ్‌దేశాల్లో కీలకంగా ఉన్న యుఎఇపై 450కిపైగా క్షిపణులు, రెండువేలకుపైగా డ్రోన్లతో దాడులుచేసినట్లు ఇరాన్‌ప్రకటించింది. అలాగే అమెరికా, ఇజ్రాయెల్‌లకు కీలకంగా ఉన్న టెక్‌రంగంపైనా దాడులుచేస్తామని హెచ్చరించిన ఇరాన్ బహ్రెయిన్‌లోని అమెజాన్ డేటా సెంటర్‌పైనా దాడులుచేసింది. మొత్తంగాచూస్తుంటే ఇరాన్‌కు మద్దతుగా ఇపుడు చెచెన్యా దళాలు కూడా సిద్ధంఅవుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే అమెరికా రష్యా ఇరాన్‌కు సహకరిస్తున్నదన్నఆరోపణలుచేస్తోంది. అదేవిధంగా రష్యాకు చెచెన్యా మిత్రదేశంగానే ఉంది. అందువల్ల ఇపుడు ఇరాన్‌కు మద్దతుగాకదనరంగంలోకి కూడా దిగుతున్నట్లు అంచనా.

అమెరికా వేలాదిమంది సైనికులను ఇరాన్‌పై దాడికోసం పశ్చిమాసియాకు తరలించడంతో ఇపుడు ఇతర దేశాల్లో కూడా నిరసన పెరుగుతోంది. అందుకు తగ్గట్టుగానే గల్ఫ్‌దేశాలపై ఇరాన్ దాడులుచేస్తోంది. మొత్తంగాచూస్తే ట్రంప్ ఇచ్చిన 48 గంటల గడువును ఇరాన్ ఏమాత్రం లక్ష్యపెట్టకుండా తన దాడులతో ముందుకుపోతోంది.

# 6 నుంచి ఆరోగ్యవారం

>> స్ట్రీట్ ఫుడ్ వ్యాపారులకు సర్టిఫికేట్ల పంపిణీ, హైజీన్ రేటింగ్ సర్టిఫికేట్ల పంపిణీ చేయనున్నారు. జిల్లాల్లో కూడా ఉదయం ఈట్ రైట్ వాక్‌లు, మధ్యాహ్నం ఫుడ్ రిజిస్ట్రేషన్ మేళాలు నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని మంత్రి సూచించారు. కేన్సర్ పేషెంట్లకు అత్యాధునిక వైద్య సేవలు అందించేందుకు నిమ్స్‌లో ఏర్పాటు చేసిన అధునాతన లినాక్ యంత్రాన్ని ఉదయం 10 గంటలకు మంత్రి ప్రారంభించనున్నారు. అనంతరం రవీంద్రభారతిలో జరిగే కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్, సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ పోస్టులకు ఎంపికైన 871 మంది డాక్టర్లకు మంత్రి నియామక పత్రాలు అందజేయనున్నారు. ఏప్రిల్ 8న సేఫ్ మదర్ డేగా నిర్వహిస్తారు. ఎయిడ్స్‌పై అవగాహన కల్పించేందుకు ఏప్రిల్ 9న ఉదయం 7గంటలకు హైదరాబాద్‌లో రెడ్ రన్ నిర్వహించనున్నారు. ఏప్రిల్ 10న హోమియోపతి, ఆయుష్ డేగా నిర్వహించనున్నారు. ఏప్రిల్ 11న డ్రగ్స్ కంట్రోల్ రెగ్యులేటరీ స్ట్రెంథెనింగ్ డేగా నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా మెడిసిన్ సేఫ్టీ, డ్రగ్స్ తీసుకోవడం వల్ల కలిగే అనర్థాలపై హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి గాంధీ హాస్పిటల్ డీ అడిక్షన్ ట్రీట్మెంట్ క్యాంపు నిర్వహించనున్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, డాక్టర్ క్రిస్టినా జడ్ చొంగ్తు, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్, డాక్టర్ సంగీత సత్యనారాయణ, పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ రవింద్ర నాయక్, వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నరేంద్ర కుమార్ పాల్గొన్నారు.

## విచారణకు కౌశిక్‌రెడ్డి దంపతులు

>> ఎద్దేశించి ఏమీ అనలేదు , జాతరలో పాల్గొనేందుకు కుటుంబంతో కలిసి వెళ్లిన తనను పోలీసులు కావాలని అడ్డుకుని రగడ సృష్టించారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నేను అనని మాటలను అన్నట్లుగా చిత్రీకరించి విచారణ పేరిట తనతో పాటు తన సతీమణికి కూడా వేధింపులకు గురిచేయడం సరైంది కాదని ఆయన అన్నారు. మంత్రి పొంగులేని శ్రీనివాస్ రెడ్డి మైనింగ్ కుంభకోణం నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు అసెంబ్లీలో జరిగిన వివాదాన్ని పెద్దదిగా చేసి తనపై ఎథిక్స్ కమిటీ వేశారని, ఇప్పుడు మేడారం జాతర ఘటనను మరింత పెద్దది చేసి సిఐడి విచారణ చేయిస్తున్నారని కౌశిక్ రెడ్డి తెలిపారు. వాస్తవానికి హుజూరాబాద్‌లో డంపింగ్ యార్డు ఏర్పాటును వ్యతిరేకిస్తూ తాను చేస్తున్న పోరాటంలో భాగంగా శనివారం నాడు దీక్ష చేబట్టాల్సి వుందని, దీనిని పక్కదోవ పట్టించేందుకు సిఐడి విచారణకు రమ్మని పిలిచారని ఆయన తెలిపారు. కరీంనగర్‌లో వున్న చెత్తను అంతా హుజూరాబాద్‌లో వేస్తే ఎలా అని ఆయన ప్రశ్నించారు.

ఇక్కడ ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డు కరోనా కంటే ప్రమాదమని ఆయన అన్నారు. ఈ డంపింగ్ యార్డుకు వ్యతికేనంగా తాను ఈ నెల ఏడవ తేదీన హుజూరాబాద్‌లో దీక్ష చేబడతానని, ఈ విషయంలో ఎలాంటి మార్పు వుండబోదని ఆయన స్పష్టం చేశారు. కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌస్ ఆలంపై తాను మతపర వ్యాఖ్యలు చేసినట్లు వస్తున్న ఆరోపణల్లో కూడా ఎలాంటి వాస్తవం లేదని, ఇదంతా అబద్ధమని కౌశిక్ రెడ్డి తెలిపారు. అయితే కరీంనగర్ పోలీసు గ్రౌండ్స్‌లో జరిగిన ఫైరింగ్ రేంజ్‌లో కమిషనర్ గౌస్ ఆలం చట్ట విరుద్ధంగా వ్యవహరించిన మాట నిజమని, దీనిపై దమ్ముంటే సర్కారు విచారణ చేయించాలని ఆయన డిమాండ్ చేశారు. చట్టాన్ని గౌరవించే పౌరుడిగా తాను సిఐడి విచారణకు హాజరైనట్లు ఆయన తెలిపారు.

# సిజెఐ జస్టిస్ సూర్యకాంత్‌కు సిఎం విందు

## నేడు హైకోర్టు జోన్2 భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్4:** భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ హైదరాబాద్‌కు చేరుకున్నారు. రాజేంద్రనగర్‌లో నూతనంగా నిర్మిస్తున్న హైకోర్టు భవనాల సముదాయ పనులను ఆదివారంనాడు పరిశీలించనున్నారు. ఈ సందర్భంగా హైకోర్టు జోన్2 భవన నిర్మాణ పనులకు సీజెఐ శంకుస్థాపన చేయనున్నారు. సీఎస్, హైకోర్టు సీజే జస్టిస్ సూర్యకాంత్‌కు విమానాశ్రయంలో స్వాగతం పలికారు.కాగా, శనివారం ఆయన గౌరవార్థం ఏర్పాటు చేసిన విందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్‌ను మర్యాదపూర్వకంగా సిఎం కలిశారు. శంషాబాద్ లోని హోటల్ నోవాటెల్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో విందు చేయగా, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అపరేష్ కుమార్ సింగ్, న్యాయమూర్తులు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.



శనివారం హైదరాబాద్‌లో సిజెఐ జస్టిస్ సూర్యకాంత్‌తో భేటీ అయిన సిఎం రేవంత్

# రాయల్‌గా రాజస్థాన్ విజయం

## ఆరుపరుగుల తేడాతో గుజరాత్ టైటాన్స్ ఓటమి

**అహ్మదాబాద్, ఏప్రిల్ 4:** ఐపీఎల్ 2026లో భాగంగా అహ్మదాబాద్ వేదికగా ఇవాళ గుజరాత్ టైటాన్స్, రాజస్థాన్ రాయల్స్ మధ్య జరిగిన ఉత్కంఠ పోరులో రాజస్థాన్ రాయల్స్ అద్భుతమైన విజయాన్ని అందుకుంది. గుజరాత్ టైటాన్స్‌పై 6 పరుగుల తేడాతో గెలుపొందారు. చివరి ఓవర్లో తుషార్ దేశ్‌పాండే అద్భుతమైన బౌలింగ్‌తో గుజరాత్ నుంచి రాజస్థాన్ మ్యాచ్‌ను లాగేసుకుంది. ముందుగా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న రాజస్థాన్.. నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 210 పరుగుల భారీ స్కోరును సాధించింది. ధ్రువ్ జురెల్ (75), ఓపెనర్ యశస్వి జైస్వాల్ (55) అద్భుతమైన బ్యాటింగ్‌తో జట్టు స్కోర్ బోర్డును పరుగులు పెట్టించారు. జురెల్ కేవలం 42 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్సులతో చెలరేగాడు. జైస్వాల్ 36 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్సర్లతో రాణించాడు. యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ కేవలం 18 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్సుతో 31 పరుగులు చేసి మంచి ఆరంభాన్ని అందించాడు.

దీంతో రాజస్థాన్ భారీ స్కోర్ సాధించింది. చివర్లో షిమ్రాన్ హెట్మెయర్ (18) వేగంగా పరుగులు చేసే ప్రయత్నంలో ఔటయ్యాడు. కెప్టెన్ రియాన్ పరాగ్ (8), డోనోవన్ ఫెరీరా (1) నిరాశపరిచారు. ఇక గుజరాత్ బౌలర్లలో సిరాజ్, రబాడ, ప్రసిద్ధ్ కృష్ణ, అశోక్ శర్మ ,రషీద్ ఖాన్ ఒక వికెట్ తీసుకున్నాడు. 211 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన గుజరాత్ టైటాన్స్ సాయి సుదర్శన్, కుమార్ కుసంగర మొదటి వికెట్‌కు 78(48) భాగస్వామ్యం నిర్మించి భారీ శుభారంభాన్ని అందించారు. ఆ తర్వాత కుమార్ కుసంగర 18(14) పరుగులు చేసి రియాన్ పరాగ్ బౌలింగ్‌లో హెట్ మెయర్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. ఆతర్వాత జాస్ బట్లర్ బ్యాటింగ్‌కు దిగాడు. అప్పటికే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకొని మంచి ఊపు మీద ఉన్న సాయి సుదర్శన్‌ను 73(44) రవి బిష్ణోయ్ పెవిలియన్ పంపాడు. ఆ వెంటనే గ్రెన్ ఫిలిప్ 3 పరుగులకే ఔటయ్యాడు. ఆ తర్వాత బ్యాటింగ్‌కి వచ్చిన వాషింగ్టన్ సుందర్ 4 పరుగులు చేసి రవి బిష్ణోయ్ బౌలింగ్‌లో జడేజాకు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. కాస్త ఆచితూచి ఆడుతున్న బట్లర్‌ను 26(14) బర్గర్ ఇంటికి పంపించాడు. డేంజర్ బ్యాట్స్‌మెన్ తెవాటియాను రవి బిష్ణోయ్ ఔట్ చేశాడు. యువ డేంజర్ బ్యాటర్ షారుఖ్ ఖాన్ రన్ అవుట్‌గా వెనుదిరిగాడు.

## వాషింగ్టన్ డిసి మేయర్‌గా భారత సంతతి మహిళ పోటీ!

**వాషింగ్టన్ డీసీ, ఏప్రిల్ 4:** అమెరికాలోని వాషింగ్టన్ డీసీ మేయర్ అభ్యర్థిగా రినీ సంపత్ పోటీ చేయనున్నారు. 31 ఏళ్ల ఆమె భారతీయ సంతతి మహిళ. రినీ సంపత్ పేరెంట్స్‌ది తమిళనాడులోని తేని జిల్లా. అయితే డెమోక్రటిక్ అభ్యర్థిగా వాషింగ్టన్ డీసీ మేయర్ పదవి కోసం ఆమె పోటీ చేయనున్నారు. ప్రభుత్వ కాంట్రాక్టర్‌గా పనిచేస్తున్నారామె. వాషింగ్టన్ డీసీ సిటీ మేయర్‌గా పోటీపడుతున్న తొలి దక్షిణాసియా మహిళగా ఆమె నిలుస్తుంది. ఫిక్స్ ద బేసిక్స్ అన్న నినాదంతో ఆమె ప్రచారం నిర్వహిస్తున్నారు. ఉత్తమ మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా వ్యవస్థ మెరుగుపరచడమే లక్ష్యంగా పనిచేయనున్నట్లు ఆమె చెబుతున్నారు. రినీ సంపత్ తమిళనాడులోని తేనిలో జన్మించారు. ఏడేళ్ల వయసులో ఆమె అమెరికా వెళ్లారు. ప్రస్తుతం ఆమె వయసు 31 ఏళ్లు. ఓ దశాబ్ధ కాలం పాటు ఆమె వాషింగ్టన్ డీసీలో ఉన్నారు.



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్

: fb.com/vaartha Digital

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

5-4-2026 ఆదివారం సంపుటి: 32 సంచిక: 64 పేజీలు: 10+4 వెల: 8.00




రాయల్‌గా రాజస్థాన్ విజయం

ఆరుపరుగుల తేడాతో గుజరాత్ టైటాన్స్ ఓటమి

2



అమిత్‌షా రోడ్‌షోలో

**భద్రతా వైఫల్యం**

డిసిపిసహా ముగ్గురు అధికారుల సస్పెన్షన్

5



యుద్ధంలో ఉన్నాం.. చర్చలపై ఎఫెక్ట్ ఉండదు

-డొనాల్డ్ ట్రంప్

8



**మళ్లీ స్టాలిన్‌కే!**

రెండోస్థానంలో అన్నాడిఎంకె

టివికె విజయ్‌కి మూడోస్థానం

8



శనివారం ఇబ్రహీంపట్నంలో మునిసిపల్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న చైర్మన్ టేకుల సుదర్శన్ రెడ్డి. చిత్రంలో మాజీ మంత్రి సబిత, బిఆర్‌ఎస్ కౌన్సిలర్లు

## ఇబ్రహీంపట్నంలో బిఆర్‌ఎస్-బిజెపి

### మునిసిపల్ చైర్మన్‌గా బిఆర్‌ఎస్ నేత టేకుల సుదర్శన్‌రెడ్డి.. వైఎస్ చైర్మన్‌గా బిజెపి కౌన్సిలర్ శ్యామల

### క్యాతనపల్లిలో బిఆర్‌ఎస్-సిపిఐ

### ఖానాపూర్ చైర్మన్ ఎన్నిక నేటికి వాయిదా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 4:** ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్, వైస్‌చైర్మన్ ఎన్నికపై ఉత్కంఠకు తెరపడింది. రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీని బీఆర్‌ఎస్ పార్టీ దక్కించుకుంది. చైర్మన్‌గా టేకుల సుదర్శన్‌రెడ్డిని ఎన్నుకున్నారు. వైస్ చైర్‌పర్సన్‌గా బీజేపీ కౌన్సిలర్ ముత్యాల శ్యామల ఎన్నికయ్యారు. మరోవైపు ఖానాపూర్ చైర్మన్ ఎన్నిక నేపథ్యంలో కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. చేతులు ఎత్తే క్రమంలో కౌన్సిలర్ల మధ్య వివాదం నెలకొంది. అధికారులతో ఎమ్మెల్యే, కాంగ్రెస్ కౌన్సిలర్లు వాగ్వాదానికి దిగారు. దీంతో చైర్మన్ ఎన్నిక గందరగోళం మధ్య వాయిదా పడింది. ముందుగా చైర్‌పర్సన్ ఎన్నిక వేళ అధికారులు బీజేపీ అభ్యర్థి మౌనిక పేరు ప్రతిపాదించారు. మౌనికకు మద్దతుగా ఎనిమిది మంది కౌన్సిలర్లు చేతులెత్తారు. ఎన్నిక తీరుపై >>2

అసత్యాల స్పెషలిస్టులు

## ఎల్డీఎఫ్, యుడిఎఫ్

కేరళం ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ ధ్వజం

జనాభా నియంత్రణలో ఎంపి సీట్లు తగ్గుతాయనడం అవాస్తవం



**తిరువనంతపురం, ఏప్రిల్ 4:** ప్రధాని నరేంద్రమోడీ కేరళ ఎన్నికల ప్రచారంలో లెఫ్ట్ పార్టీలు, కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు. కేరళ స్టోరీ నుంచి ధురంధర్ వరకు ప్రతీ సినిమా అబద్ధమని చెబుతున్న ఈ పార్టీలే అబద్ధాలు చెప్పడంలో నిపుణులయ్యారని >>2



శనివారం బాసర సరస్వతి ఆలయంపై సమీక్షలో సిఎం రేవంత్, మంత్రి సురేఖ

## ఆలయాల్లో తిరుమల మోడల్

### సంప్రదాయ బద్ధంగా బాసర అభివృద్ధి

### 6న శంకుస్థాపన చేయనున్న సిఎం రేవంత్

### రూ.225 కోట్లతో సరస్వతి ఆలయం నవీకరణ

### అధికారులతో సమీక్ష జరిపిన సిఎం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్4:** రాష్ట్రంలో ప్రముఖ ఆలయాల పరిసరాల్లో తిరుమల తరహాలో నిబంధనలు అమలు చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. రాజకీయ పార్టీల సభలు, జెండాలు, ప్రదర్శనలు లేకుండా ఆధ్యాత్మికతకు పెద్దపీట వేయాలని సీఎం సూచించారు. శనివారం బాసర జ్ఞాన సరస్వతిదేవాలయ అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ నివాసంలో సమీక్ష నిర్వహించారు. తొలుత బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్ ను అధికారులు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వివరించారు. ఆలయ అభివృద్ధి పనులకు రూ.225 కోట్ల వ్యయమవుతుందని అధికారులు తెలియజేశారు. మాస్టర్‌ప్లాన్‌ను పరిశీలించిన సీఎం పలు మార్పులు సూచించారు. సంప్రదాయాలు, శాస్త్రాలను పరిగణనలోకి తీసుకొని భక్తుల విశ్వాసాలకు పెద్ద పీట వేస్తూ బాసర ఆలయ అభివృద్ధి పనులు చేపట్టాలని సిఎం సూచించారు. భవిష్యత్ అవసరాలు, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని విశాలమైన రోడ్లు నిర్మించాలని సిఎం ఆదేశించారు. ఆలయ ప్రాంగణం భవిష్యత్‌లో భారీ వృక్షాలతో అలరారేలా అవసరమైన మొక్కలు నాటాలని సిఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఎంతటి ప్రముఖుల వాహనాలైనా ఆలయ ప్రాంగణానికి బయటే నిలిచిపోవాలని, ఆలయ ప్రాంగణంలోకి కేవలం ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) ద్వారానే చేరుకునేలా చూడాలని సిఎం ఆదేశించారు.

ఇందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని సిఎం సూచించారు. వాహనాల పార్కింగ్ ప్రదేశంలో సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేయాలన్నారు. అభివృద్ధి పనుల సమయంలో ఆలయ పవిత్రతకు ఎటువంటి భంగం కలగకుండా జాగ్రత్త పడాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల నాణ్యతలో రాజీపడితే ఏమాత్రం సహించేది లేదని సిఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు.

సమీక్షలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ,రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్‌రెడ్డి,రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్‌రెడ్డి,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్.కమిషనర్ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు. కాగా, ఈనెల 6న బాసర ఆలయ అభివృద్ధి పనులకు సిఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు.

## సింగరేణిలో సహజ మరణానికి 10 లక్షల ఉచిత బీమా

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** ఇప్పటివరకు సింగరేణిలో కోటి రూపాయల ప్రమాద బీమా పథకాన్ని అమలుచేస్తున్న యూనియన్ బ్యాంక్ సింగరేణి యాజమాన్యం చేసిన సూచనల మేరకు సహజ మరణం చెందిన కార్మికులకు కూడా ఉచిత బీమా సౌకర్యాన్ని కల్పించాలనినిర్ణయించింది. యూనియన్ బ్యాంకులో కార్పోరేట్ శాలరీ అకౌంటు కలిగి ఉన్న కార్మికులతో పాటు, >>2

## 6 నుంచి ఆరోగ్యవారం



### వివిధ థీమ్‌లతో కార్యక్రమాలు

### మరింత చేరువగా వైద్య సేవలు

### ఆహార నాణ్యతపై ప్రత్యేక ఫోకస్

### ఉన్నతాధికారులతో మంత్రి దామోదర రాజనర్సింహ

**హైదరాబాద్, ప్రభాతవార్త, ఏప్రిల్ 4:** ఈ నెల 6నుంచి హెల్త్ వీక్‌ను ప్రారంభించనున్నారు. ఇందుకు సంబంధించి వారం రోజుల పాటు విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించడానికి ఉన్నతాధికారులకు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ దిశానిర్దేశం చేశారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 6 నుంచి 11 వరకూ హెల్త్ వీక్‌ను నిర్వహించనున్నారు. హెల్త్ వీక్‌లో రోజువారీగా నిర్వహించనున్న కార్యక్రమాలపై ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో మంత్రి దామోదర్ రాజనర్సింహ శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంచేలా, ప్రభుత్వ వైద్య సేవలను మరింత చేరువ చేసేలా కార్యక్రమాలు ఉండాలని మంత్రి సూచించారు. హెల్త్ వీక్‌లో ప్రతి రోజు ప్రత్యేక థీమ్‌తో నిర్వహించే కార్యక్రమాల వివరాలను మంత్రి సమీక్షించారు. అన్ని శాఖల సమన్వయంతో కార్యక్రమాలను విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు. హెల్త్ వీక్‌లో భాగంగా నిర్వహించే అన్ని కార్యక్రమాల్లోనూ విద్యార్థులు, మహిళలు, యువతను భాగస్వాములను చేయాలన్నారు. ఆహార నాణ్యత ప్రాముఖ్యతను తెలిపేలా ఏప్రిల్ 6న ఫుడ్‌సేఫ్టీ ఫోకస్ డే నిర్వహించనున్నారు. ఉదయం 6.30 గంటలకు హైదరాబాద్ నెక్లెస్ రోడ్ వద్ద ఈట్ రైట్ వాక్ నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి నేచురోపతి హాస్పిటల్‌లో 40 స్టాళ్లతో మిల్లెట్ మేళా నిర్వహించనున్నారు. ఇదే కార్యక్రమంలో ఫుడ్ హ్యాండ్లర్లకు శిక్షణ, >>2



శనివారం హైదరాబాద్‌లో ఎటిఆర్ సార్థి అండ్ మెంటర్ ఇండియా అకాడమీని ప్రారంభిస్తున్న గవర్నర్ శుక్లా

## తెలంగాణలో అటల్ టింకరింగ్ ల్యాబ్‌లు

### పాఠశాల నుంచి స్టార్టప్‌ల దిశగా ఆవిష్కరణలు

### ప్రారంభించిన గవర్నర్ శివప్రతాప్ శుక్లా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్4:** పాఠశాలల నుంచి స్టార్టప్‌ల దిశగా ఆవిష్కరణలను ప్రోత్సహించే లక్ష్యంతో అటల్ ఇన్నోవేషన్ మిషన్ ఆధ్వర్యంలో నీతి అయోగ్ రూపొందించిన తెలంగాణ తొలి ఎటిఆర్ సార్థి అండ్ మెంటర్ ఇండియా అకాడమీని శనివారం వర్ధమాన్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో ప్రారంభించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా హాజరయ్యారు..రాష్ట్రంలోని 379 అటల్ టింకరింగ్ ల్యాబ్‌లకు (ఎటిఎల్) ఈ కార్యక్రమం ద్వారా సమగ్ర మార్గదర్శకత్వం, >>2

మేడారం జాతర వివాదం:

## సిఐడి విచారణకు కౌశిక్‌రెడ్డి దంపతులు

### పోలీసులతో ఎందుకు గొడవపడ్డారని ప్రశ్నించిన సిఐడి డిఎస్‌పి



**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** గత జనవరి నెల 29వ తేదీన మేడారం జాతర సందర్భంగా పోలీసులతో జరిగిన గొడవ కారణంగా నమోదైన కేసుకు సంబంధించి హుజూరాబాద్ ఎంఎల్‌ఎ పాడి కౌశిక్ రెడ్డి తన సతీమణితో కలిసి శనివారం నాడు సిఐడి విచారణకు హాజరయ్యారు. ఉదయం 11.30గంటల సమయంలో లక్‌డికాపూల్‌లోని సిఐడి ప్రధాన కార్యాలయంలో విచారణకు కౌశిక్ రెడ్డి దంపతులు హాజరుకాగా డిఎస్‌పి రంగ స్వామి వీరిని సు మారు మూడున్నర గంటల పాటు విచారించారు. మేడా రం జాతరలో పోలీసులతో జరిగిన వివాదంతో పాటు ఆ సమయంలో పో లీసులపై చేసిన అనుచిత వ్యాఖ్యల గురించి సిఐడి విచారణ సాగినట్లు తెలిసింది. కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌస్ ఆలంను ఉద్దేశించి చేసిన వ్యా ఖ్యలపైనా సిఐడి డిఎస్‌పి రంగస్వామి కౌశిక్ రెడ్డి దంపతులను విచారించినట్లు తెలిసింది. మేడారం ఘటనలో ఉద్దేశ పూర్వకంగానే పోలీసులతో గొడవపడి, అనుచిత వ్యాఖ్యలు చేసినట్లుగా వచ్చిన ఆరోపణలకు మీ సమాధానం ఏమిటి...? అని సిఐడి డిఎస్‌పి రంగస్వామి కౌశిక్ రెడ్డి ప్రశ్నించినట్లు తెలిసింది. దీంతో పాటు మేడారం జాతరలో ఎందుకు గొడవ జరిగింది...? పోలీసుల ఆజ్ఞలను ఎందుకు ఉల్లంఘించారు...? అని కూడా వీరిని అడిగినట్లు తెలిసింది. అవసరం అయితే మరోసారి విచారణకు రావాలని సిఐడి డిఎస్‌పి కౌశిక్ రెడ్డి దంపతులను కోరినట్లు సమాచారం. కాగా విచారణ అనంతరం బయటకు వచ్చిన కౌశిక్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. తనపై జరుగుతున్న సిఐడి విచారణ అతిపెద్ద జోక్‌గాఆయన అభివర్ణించారు. మేడారం జాతరలో నేను ఎవరినీ కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయలేదు, ఎవరిని >>2





## విద్యుత్ రంగంలో డిజిటల్ విప్లవం

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** విద్యుత్ రంగంలో డిజిటల్ విప్లవం నడుస్తోందని ఆ శాఖ రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ నవీన్‌మిట్టల్ అన్నారు. విద్యుత్ రంగంలో సాంకేతిక పరిణామాలు వేగంగా మారుతున్న నేపథ్యంలో, సంప్రదాయ టైప్‌రైటింగ్ నుంచి కృత్రిమ మేధ (ఎఐ) వరకు ప్రయాణం సంస్థల పనితీరును పూర్తిగా మార్చివేస్తోందని పేర్కొన్నారు. విద్యుత్ భవన్‌లో శనివారం ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ సీఎండీ వరుణ్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఏఐ హ్యాకథాన్ పై సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండు మూడు రోజులు పట్టే >>2

ఎస్‌ఎల్‌బిసి తవ్వకానికి

## రాకెట్ బూమర్లు



### రోజుకు 14 మీటర్ల సొరంగం తవ్వకం

### ఇంకా నాలుగు ప్రధాన షియర్ జోన్లు

**హైదరాబాద్,ఏప్రిల్4,ప్రభాతవార్త:** ఎస్‌ఎల్‌బిసి పనులను వేగవంతం చేసే విషయమై రాష్ట్ర ప్రభుత్వం విదేశాల నుంచి రాకెట్‌బూమర్, ఆటోమెటిక్ లోడర్ వంటి అత్యాధునిక పరికరాలు విదేశాల నుంచి సమకూర్చుకొంటున్నది. రాకెట్‌బూమర్‌తో మూడునాలుగు మీటర్లు తొలచి బ్లాస్టింగ్ చేస్తూ ఎస్‌ఎల్‌బసిని రోజుకు పది నుంచి 14 మీటర్ల సొరంగం తవ్వేలా పనులు చేపట్టాలని రాష్ట్రప్రభుత్వం యోచిస్తోంది. ఎస్‌ఎల్‌బిసి సొరంగ తవ్వాల్సిన మార్గంలో ఇంకా నాలుగు ప్రధాన షియర్ జోన్లను ఉన్నట్లు జాతీయ భూభౌతిక పరిశోధనా సంస్థ ఆధ్వర్యంలో చేసిన హెలీ బోర్న్ సర్వే తో గుర్తించారు. వాటిని దృష్టిలో పెట్టుకొని పనులు సాగిస్తున్నారు. ఈ ఏడాది బడ్జెట్‌లో ప్రాజెక్టుకు రూ.800 కోట్లు ఎస్‌ఎల్‌బి సొరంగం తవ్వడానికి కేటాయించారు. 2028జూన్ నాటికి పనులు పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం వడివడిగా అడు గులు వేస్తోంది. ప్రాజెక్టు పనుల కోసం ప్రత్యేక పర్యవేక్షక విభాగాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారంలోగా ప్రాజెక్టు పనులపై సమీక్ష నిర్వహించి, కీలకమైన నిర్ణయాలు తీసుకోబోతున్నారని ఇంజనీరింగ్ అధికారులు నివేదికలను సిద్ధం చేసుకొంటున్నారు. ఎస్‌ఎల్ బిసి పనుల పురోగతిపై నీటి పారుదల >>2

## వార్ హోరాహోరీ

### అమెరికా ఎంక్యూడ్రోన్ కూల్చివేసిన ఇరాన్

### బుషెహార్ అణువిద్యుత్ కేంద్రంపై ఇజ్రాయెల్ దాడి

### ఇరాన్ పెట్రో కెమికల్ కంపెనీలే అమెరికా, ఇజ్రాయెల్‌ల టార్గెట్

### 48 గంటల గడువు మాత్రమే మిగిలిందని హెచ్చరించిన ట్రంప్



**టెహ్రాన్ / టెల్‌అవీవ్/ వాషింగ్టన్, ఏప్రిల్ 4:** పశ్చిమాసియాలో నెలరోజులు దాటి ఇరాన్‌యుద్ధం మరింతగా ముదురుతోంది. ఇక 48 గంటలే మీకు గడువు ఉందని ఆపై హార్ముజ్ జలసంధిని ఎలా తెరిపించాలో మాకు తెలుసు అంటూ ట్రంప్ ఇచ్చిన వార్నింగ్‌లను ఇరాన్ బేఖాతరుచేస్తోంది. క్షేత్రస్థాయిలో భూతల దాడులకు దిగితే ఎలా ఉంటుందో మేం కూడా అమెరికా, ఇజ్రాయెల్‌లకు చవిచూపిస్తామని బదులిచ్చింది. ఇదిలా ఉంటే ఒకేరోజు రెండు అమెరికా ఫైటర్‌జెట్ విమానాలను కూల్చివేసిన ఇరాన్ చమురుక్షేత్రాలు, నీటి శుద్ధికేంద్రాలే లక్ష్యంగా శనివారం కూడా దాడులునిర్వహించింది. గల్ఫ్‌దేశాల్లోనిగ్యాస్, చమురు >>2

ఇరాన్-అమెరికా యుద్ధంతో గల్ఫ్ దేశాల్లో నెలకొన్న ఉద్రిక్తల కారణంగా ఎరువుల కొరత మరింత తీవ్రం కానుంది. ఈసారి ఖరీఫ్‌కు ఎరువుల కొరత తప్పేలా లేదని వ్యవసాయ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హార్మూజ్ జలసంధి నుంచి గ్యాస్ రాకపోవడంతో ఎక్కడికక్కడ ఎరువుల ప్లాంట్లు మూతపడు తున్నాయి. తెలంగాణలోని రామగుండం ఎరువుల ఫ్యాక్టరీలో ఉత్పత్తి రెండు వారాలుగా నిలిచిపోయింది. ఎరువుల సరఫరా తగ్గడంతో రెండు వారాల్లోనే ధరలు 40 శాతం పైగా పెరిగాయి. అయితే యుద్ధంలో చమురు క్షేత్రాలు, రిఫైనరీలే ప్రధాన లక్ష్యం గా మారడంతో రానున్న ఖరీఫ్‌లో ఎరువుల కొరత కారణంగా తెలుగు రాష్ట్రాల్లో వరి, గోధుమ, మొక్కజొన్న వంటి ప్రధాన ఆహార ధాన్యాల దిగుబడి 30 శాతం వరకు తగ్గే ప్రమాదం పొంచి ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ఇరాన్ – అమెరికా యుద్ధం నెల రోజులుగా కొనసాగుతుండడంతో రిటైల్ మార్కెట్లో నూనెల ధరలు కూడా ఒక్కసారిగా పెరుగుతున్నాయి. అదే విధంగా పొద్దుతిరుగుడు, వేరుశనగ నూనెతో సహా చాలా వంట నూనెల ధరలు లీటరుకు రూ.10 నుండి రూ.20 వరకు పెరిగాయి. వంట నూనె ధరలు పెరగడం, ఎల్‌పీజీ ధరలు పెరగడం వల్ల హోటళ్లలో ఆహార ధరలపై ప్రభావం చూపడం ప్రారంభమైంది. కొన్ని హోటళ్ల తమ మెనూలో ధరలను మార్చాయి. గ్యాస్ కొరత కారణంగా టీ మొదలు అల్పాహారం, ఇతర ఆహారపదర్థాల ధరలను హోటళ్ల యాజమాన్యాలు పెంచుతున్నాయి. హైదరాబాద్ నగరంలో వ్యాపారులు ఛాయిని సాధారణ రోజుల్లో కంటే రూ. 5 నుండి రూ.10మేర ధర పెంచి అమ్ముతున్నారు. అదే సమయంలో పలు టిఫిన్ల ధరలు సైతం ప్లేట్‌కు రూ. 10దాకా పెరిగాయి.

# సామాన్యుడిని చుట్టుముట్టిన యుద్ధం

**బోయిని మల్లికార్జున్**

ఎక్కడో దూరంగా ఉన్న గల్ఫ్ దేశాల్లో జరుగుతున్న యుద్ధం నెలరోజులుగా సామాన్యుడి జీవితాన్ని తలకిందులు చేస్తోంది. అమెరికా-ఇరాన్ యుద్ధం ప్రభావం ముందుగా రోజు/నెలవారీగా అరకొర ఆదాయంతో కుటుంబాలను నెట్టుకొచ్చేవారి జేబుకే చిల్లుపెడుతోంది. వంటగ్యాస్ మొదలు, నిర్మాణ సామాగ్రి, ఎరువులు ధరలు పెరుగుతుండగా పెట్రో, డిజిల్ ఇంధనంతోపాటు ఆటో ఎన్‌పిజి, కమర్షియల్ ఎల్‌పిజి గ్యాస్ కొరత రోజురోజుకూ తీవ్రమవుతోంది. ఇరాన్, ఇతర గల్ఫ్ దేశాలు యుద్ధంలో చిక్కుకోవడంతో చమురు ధరలు పెరిగి సామాన్యుడి దైనందిన జీవితంపై తీవ్రప్రభావం చూపుతున్నాయి. భారతదేశం తన అవసరాలకు కావాల్సిన చమురులో దాదాపు 85శాతం విదేశాల నుంచే దిగుమతి చేసుకుంటోంది. దీనివల్ల అంతర్జాతీయంగా ముఖ్యమైన స్ట్రెయిట్ ఆఫ్ హార్ముజ్ ప్రాంతంలో స్వల్ప అలజడి రేగినా సామాన్యుడి జీవితంపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. చమురు ధరలు పెరగడం అంటే కేవలం పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడంమాత్రమే కాదు. రవాణా, విమానయానం, పెయింట్లు, టైర్లు కెమికల్స్ వంటి పెట్రోలియం ఆధారిత పరిశ్రమలన్నింటిలోనూ ఖర్చులు పెరుగుతున్నాయి. ఈ భారమంతా చివరికి సామాన్య వినియోగదారుడి పైనే పడుతోంది. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో యుద్ధ ప్రభావం తీవ్రంగా కనిపిస్తోంది. యుద్ధ ప్రభావం కనిపిస్తోందా లేదా? తెలియాలంటే దగ్గర్లోని పెట్రోల్ బంక్‌కు వెళ్తే తెలుస్తుంది. బంక్‌కు అటు అర కిలోమీటర్, ఇటు అర కిలోమీటర్ ఫుల్ ట్రాఫిక్ జామ్. పైగా పెట్రోల్ పంపుల దగ్గర పోలీసుల పహారాలు. ట్రాఫిక్ క్లియరెన్సులు. గత కొద్ది రోజులుగా తెలంగాణతోపాటు ఏపిలోని పలు నగరాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. చాలా పెట్రోల్ బంకులు నోస్టాక్ బోర్డులు పెట్టేస్తున్నాయి. ఇక పశ్చిమాసియా యుద్ధం హైదరాబాద్ నగరంలోని ఎల్‌పిజితో నడిచే ఆటోవాలాల జీవితాన్ని రోడ్డున పడేసింది. ఆటో ఎల్‌పిజికి తీవ్ర కొరత నెలకొనడంతో గ్యాస్ కోసం ఆటో డ్రైవర్లు రాత్రిబవళ్లు ఎల్‌పిజి గ్యాస్ బంకుల వద్దే పడిగాపులుగాయాల్సి వస్తోంది. రోజుల తరబడి పడిగాపులు గాస్తున్నా ఎల్‌పిజి దొరకుతుందన్న గ్యారంటి లేకుండా పోతోందని ఆటోవాలాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఏ రోజుకారోజు ఉదయం ఆటోలో గ్యాస్ నింపించుకునే వారమని, ప్రస్తుతం నాలుగైదు రోజులకు ఒకసారి కూడా ఆటో ఎల్‌పిజి అందుబాటులో ఉండడం లేదని వాపోతున్నారు. కొరతను ఆసరాగా చేసుకున్న కొన్ని ఆటో ఎల్‌పిజి బంకులు ధర పెంచి అమ్ముతున్నాయని, అధిక ధరనూ చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నా క్యూలో తమ వంతు వచ్చేసరికి గ్యాస్ అయిపోయిందన్న సమాధానం బంకు నిర్వహకుల నుంచి వినాల్సి వస్తోందని వాపోతున్నారు. దాదాపు నెల రోజులుగా ఎల్‌పిజి గ్యాస్ కొరతతో ఆటో బయటకు తీయని పరిస్థితి నెలకొందని, దాంతో కుటుంబాలు గడవడం కష్టంగా మారిందని, భార్యా పిల్లలకు రెండుపూటల భోజనం పెట్టడం కూడా కష్టంగా మారిందని ఎల్‌పిజి ఆటో డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే ఆటో ఎల్‌పిజి కొరతను నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని మార్గాలను అన్వేషిస్తున్నా కొరత రోజు రోజుకూ తీవ్రమవుతూనే ఉండడం గమనార్హం. హైదరాబాద్‌లో నెలకొన్న ఆటోఎల్‌పిజి కొరత ఎపిలోనూ నెలకొంది. ఆటో ఎల్‌పిజి కొరతతో తలెత్తిన రవాణా సవాళ్లను ఎదుర్కోవడానికి హైదరాబాద్ మెట్రో రైలు, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సులతో సహా ప్రజారవాణా సేవలను విస్తరించే మార్గాలను తెలంగాణ ప్రభుత్వం అన్వేషించాల్సిన పరిస్థితి నెలకొంది. హైదరాబాద్ నగరంలో ఎల్‌పీజీ ప్రస్తుత పరిస్థితిని పరిశీలిస్తే ఆటోలకు రోజువారీగా 202 టన్నుల గ్యాస్ అవసరమైతే, ప్రస్తుతం రోజుకు 147 టన్నులే అందుబాటులో ఉంటోంది. అంటే ప్రతిరోజూ 27నుంచి 30 శాతం మేర లోటు కొనసాగుతోంది. ఆటో ఎల్పీజీ సరఫరాలో 75 శాతం వాటా ప్రైవేటు సంస్థలదే ఉంది. మధ్య ప్రాచ్యంలో నెలకొన్న యుద్ధ పరిస్థితులు ముందుగా సామాన్యుడి వంటగదిపైనేపడ్డాయి. ఇంటి వంటగదిలో వినియోగించే డొమాస్టిక్ గ్యాస్ సిలిండర్లతోపాటు చిరు వ్యాపారులు మొదలు ఫైవ్‌స్టార్ హోటళ్ల వరకు వినియోగించే కమర్షియల్ ఎల్‌పిజి గ్యాస్ సిలిండర్లకు తీవ్ర కొరత నెలకొంది. దాదాపు నెల రోజులుగా వంట గ్యాస్ కొరతతో అటు గృహ వినియోగదారులు ఇటు వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కమర్షిల్ ఎల్‌పిజి సిలిండర్లకు కొరత మరింత తీవ్రంగా ఉండడంతో చిరు వ్యాపారుల జీవనోపాధి దెబ్బతింటోంది. పెద్ద పెద్ద ఫైవ్‌స్టార్ హోటళ్లతోపాటు రెస్టారెంట్లు సైతం వంట గ్యాస్ లేక వ్యాపారాలను మూసివేసే పరిస్థితికి వచ్చేశాయి. పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధం వల్ల దేశంలో గ్యాస్ సిలిండర్ల కొరత ఎక్కువైంది. దీంతో బ్లాక్ మార్కెట్ కేటుగాళ్లు దోపిడీకి తెరలేపుతున్నారు. ముఖ్యంగా ఒకప్పుడు వెయ్యి రూపాయలకే దొరికే సిలిండర్ నేడుబ్లాక్‌లో రూ. 6,500కు దొరుకుతోంది. అలాగే రీఫిల్‌కు 4000 వేల రూపాయల వరకు ఛార్జ్ చేస్తున్నారు. మరోవైపు చమురు నిల్వలు చాలానే ఉన్నాయని, ఎలాంటి సమస్య లేదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలుచెబుతున్నా క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితులు భిన్నంగా కనిపిస్తున్నాయి. యుద్ధం కారణంగా కమర్షియల్ ఎల్‌పిజి సిలిండర్ల కొరత మరింత తీవ్రమైంది. ఈ కొరత హోటల్ పరిశ్రమను పెద్ద సంక్షోభంలోకి నెట్టివేసింది. ఒకప్పుడు సాధారణ మిస్డ్‌కాల్‌తో గ్యాస్ సిలిండర్లను పొందిన హోటల్ యజమానులు ఇప్పుడు సరఫరాలను పొందటానికి ఇబ్బంది పడుతున్నారు. దీనివలన రోజువారీ కార్యకలాపాలకు అంతరాయం ఏర్పడింది. ఇదే అదునుగా కొందరు దళారులు కమర్షియల్ గ్యాస్‌సిలిండర్‌ను రూ.7,000లకు బ్లాక్‌లోఅమ్ముతున్నారు. గ్యాస్ బ్లాక్‌దందాను అరికట్టేందుకు పోలీసులు, పౌరసరఫరాల శాఖ ముమ్మరంగా దాడులు నిర్వహిస్తున్నా అక్రమ దందాకు అడ్డుకట్ట పడడం లేదు. మరోవైపు ఎఫ్‌ఎం సిజి ఫ్యాక్టరీలలో కూడా ఉత్పత్తి నెమ్మదించింది. ఈగ్యాస్ కొరత పారిశ్రామిక రంగాన్ని తీవ్రంగా దెబ్బతీస్తోంది. ఫార్మా పరిశ్రమలకూ గ్యాస్ కొరత కారణంగా తీవ్ర ఆటంకాలు ఎదు రవుతున్నాయి. స్టీల్ పరిశ్రమలు గ్యాస్‌ఆధారిత ఇంధనంతో ఉత్పత్తి కొనసాగిస్తుండడంతో గ్యాస్‌కొరత కారణంగా వాటిఉత్పత్తి తగ్గిధరలు భారీగా పెరిగిపోతున్నాయి. ఇలా అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధం కారణంగా ఇల్లు గడవడం కష్టంగా మారడంతో యుద్ధం ఎప్పుడు ముగుస్తుందా..? అని అన్ని వర్గాల ప్రజలు ముఖ్యంగా పేద, సామాన్యులు వేయికళ్లతో ఎదురు చూస్తున్నారు. ●



శీర్షిక: కేరళం

# సగం అటు.. సగం ఇటు!

**ఎ.వి.వి ప్రసాద్**

వరుసగా రెండోసారి సాధించిన విజయం సహజంగానే మూడోసారిపై ఆశలు పెంచుతుంది. కేరళం ముఖ్యమంత్రి పినరై విజయన్ ఇప్పుడు అలాగే కనిపిస్తున్నారు. ఎల్డీఎఫ్, యుడిఎఫ్‌లు సాధారణంగా చెరో టెర్మ్‌ను ఎగరేసుకు పోతూంటాయి. ఒక ఫ్రంట్ వరుసగా రెండోసారి అధికారంలోకి వచ్చేఆనవాయితీ 2021కిముందు రాష్ట్రంలో లేదు. ఆ సంవత్సరం విజయన్ రెండోసారి అధికారం స్వీకరించి కొత్త రికార్డు సృష్టించారు. గత పదేళ్లుగా కేరళంను అభివృద్ధి పథంలో తాము నడిపించిన తీరు మరే రాష్ట్రంలోను లేదనీ, అటువంటి ఆదర్శవంతమైన పాలన వామపక్ష కూటమికే సాధ్యమనీ ఆయన అంటున్నారు. కానీ దానిని అంగీకరించని వారు సంధిస్తున్న ప్రశ్నలకు విజయన్ సరైన సమాధానమివ్వలేకపోతున్నారు. ముఖ్యంగా ఎన్నో అవినీతి కేసులు గతఐదేళ్లలో వెలుగు చూశాయి. మొదటి టెర్మ్ కంటే రెండవ టెర్మ్‌లో విజయన్ అప్రూవల్ రేటింగ్ గణనీయంగా తగ్గిన మాట వాస్తవం. శబరిమల బంగారం దోపిడీ కేసు విజయన్ సర్కార్ ప్రతిష్టను చాలా వరకు దిగజార్చిందనే చెప్పాలి. ఆ సొమ్ము ఇప్పటికీ లభ్యం కాలేదు. సకాలంలో చార్జిషీట్లు దాఖలు చేయకపోవడంతో సిపిఎం నాయకుడు ఎ.పద్మకుమార్ సహా పలువురు నిందితులు బెయిలుపై బయటే ఉన్నారు. వారంతా బలమైన రాజకీయ సంబంధాలున్న వారు కావడంతో శబరిమల కేసు కూడా నీరుకారుతోంది. ఆలయంలోని ద్వారపాలక విగ్రహాలు, గర్భగుడి తలుపులపై ఉన్న బంగారు పూత ప్లేట్లు మరమ్మతుల పేరుతో తీసుకువెళ్లి మళ్లీ అమర్చిన తరువాత వాటితూకంలో చాలా తేడా వచ్చినట్లు 2025సెప్టెంబర్‌లో హైకోర్టుకు ఇచ్చిన నివేదిక ద్వారా స్పష్టమైంది. 2019 లో రిపేర్ తర్వాత తిరిగి తెచ్చినప్పుడు దాదాపు4.5 కిలోల బంగారం తగ్గిపోయినట్లుగా కోర్టు గుర్తించింది. ఈ కేసుకు సంబంధించి కొందరు 'పెద్ద మనుషుల'ను అరెస్టు చేసినా వారు తేలికగానే బెయిలు సాధించుకోగలిగారు. దాదాపు 100కోట్ల రూపాయల స్కాంలో పలువురు వామపక్ష నేతలకు కూడా సంబంధాలున్నట్లు ఆరోపణలున్నాయి. వాటిపై సిట్ దర్యాప్తు సాగుతున్నా, మనీ లాండరింగ్ కోణంలో ఇడి దర్యాప్తు జరుపుతున్నా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది. రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచారంలో ఈ కేసునే ప్రధాన అస్త్రంగా చేసుకుని విజయన్ ప్రభుత్వాన్ని నిశితంగా విమర్శిస్తున్నారు. అలాగే ప్రధాని మోడీ, ఇతర బిజెపి నేత లు కూడా తరచుగా విజ యన్‌ను ఈ కేసుతోకలిపి విమర్శించడంతో ప్రజల్లో కూడా అనేక అపోహలు ఏర్పడుతున్నాయి. వాటి ప్రభావం ఎన్నికలపై పడు తుందనే పరిశీలకులుభావి స్తున్నారు. కొన్ని ప్రాజెక్టులకు సంబంధించి కూడా పలువురు సిపిఎం ముఖ్యులపై ఆరోపణలున్నాయి. ప్రభుత్వం చేపట్టిన లైఫ్ మిషన్ ప్రాజెక్టు, ఎఐ కెమెరా ప్రాజెక్టులో పెద్ద ఎత్తున అవినీతి జరిగినట్లు ఆరోపణలున్నాయి. ఆ ప్రాజెక్టుల టెండర్లలో అనేక అవకతవకలు జరిగినట్లు తెలుస్తోం ది. సంచలనం సృష్టించిన కేరళ గోల్డ్‌స్మగ్లింగ్ కేసులో ప్రభుత్వానికి దగ్గరగా ఉన్న కొందరు వ్యక్తుల పేర్లు బయటకు వచ్చాయి. ముఖ్యంగా స్వప్న సురేష్ అనే నాయకురాలి పాత్రపై పెద్ద రాజకీయ వివాదమే చెలరేగింది. యుడిఎఫ్, బిజెపి నేతలు ఈ వివాదాలపైనే తమ దృష్టిని సారించి విజయన్ ప్రభుత్వ పనితీరును ఎండ గడుతున్నారు. అలాగే శబరిమల ఆలయంలోకి మహిళల ప్రవేశం కూడా పెద్ద వివాదమైంది. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం అన్ని వయసుల మహిళలకు ప్రవేశం అనుమతించడంతో ప్రభుత్వం అమలు చేయడానికి ప్రయత్నించింది. దీనికి వ్యతిరేకంగా కొందరు భక్తులు, కొన్ని హిందూ సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేశాయి. అది కొనసాగుతూనే ఉంది. నిరసనల తర్వాత విజయన్ సర్కార్ తటస్థ వైఖరి అవలం భించినా భక్తులు మాత్రం ప్రభుత్వ ధోరణి పట్ల వ్యతిరేకత తోనే కనిపిస్తున్నారు. సిపిఎంలోను వర్గ విభేదాలు ఎక్కువే. ప్రధానంగా విజయన్, అచ్యుతానందన్ మధ్య పెల్లుబికిన విభేదాలు ఎన్నికలపై ప్రభావం చూపుతాయనుకొంటున్నారు. ఎల్డీఎఫ్‌కు నాయకత్వం వహిస్తున్న సిపిఎం లో ఇటీవల అంతర్గత విభేదాలు ఎక్కువ కావడం అనేక అనుమానాలకు తావిస్తోంది. పార్టీ నుంచి ఇటీవల బయటకు వెళ్లిన కొందరు నేతలు యుడిఎఫ్ మద్దతుతో ఇండిపెండెట్లుగా పోటీ చేయడం విజయన్‌ను నిరాశలోముంచెత్తుతోంది. మాజీమంత్రి, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడైన జి.సుధాకరన్ యుడిఎఫ్ మద్దతుతో బరిలోకి దిగారు. ఎన్నికల షెడ్యూలు విడుదలైన తర్వాత నలుగురు సీనియర్ నేతలు పార్టీనుంచి వైదొలగడం అధిష్ఠాననేతలను ఎక్కువగా కలవరపరచింది. కున్హికృష్ణన్, పికె శశి, టికె గోవిందన్ వంటి నేతలు కాంగ్రెస్ మద్దతుతోబరిలోకి దిగడం ఆశ్చర్యం కలిగిస్తోంది. కొందరు నాయకులనుఆకర్షించే గాలం కాంగ్రెస్ విసురుతున్నట్లు దీనిని బట్టి స్పష్టమవుతోంది. పాలక్కాడ్, మలబార్ ప్రాంతాల్లో సిపిఎం కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ లో చేరినట్లు చెబుతున్నారు. సిపిఎంలో, ఎల్డీఎఫ్‌లో క్షీణత ఎంత ఉన్నా యుడిఎఫ్‌లో కూడా పరిస్థితి అంతంత మాత్రమే కావడంతో అధికార మార్పు పట్ల ప్రజలు అంతగా ఆసక్తి చూపకపోవచ్చనే అభిప్రాయం కూడా వినిపిస్తోంది. కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలు ఇటీవల మరింత అధికమయ్యాయి. రాహుల్ చేసే విమర్శలకు కూడా తగినంత స్పందన రావడం లేదని తెలుస్తోంది. మరో ప్రధాన పార్టీ అయిన బిజెపికి కేరళలో తగినంత బలం లేకపోవడంతో మళ్లీ ఎల్డీఎఫ్ వైపే ప్రజలు మొగ్గు చూపవచ్చనే అభిప్రాయం వినిపిస్తోంది. సిపిఎం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలపై విమర్శలు తక్కువ కావడంతో ఆ ప్రభావం ఎన్నికల వేళ కనిపిస్తుందనే చెప్పాలి. ఈ నేపథ్యంలో మరో నాలుగు రోజుల్లో జరిగే ఎన్నికలు విజయన్ కు హ్యాట్రిక్ విజయం అందిస్తాయో, లేదో చూడాలి. ●



పినరై విజయన్



శీర్షిక: మయన్మార్

# నియంతకే మళ్లీ పగ్గాలు!

**గన్ని మోహన్**

మిలిటరీ పాలనలో ఐదేళ్లుగా కొనసాగిన మైన్మార్ అంటే ఒకప్పటి బర్మా ఇప్పుడు మళ్లీ నియంత పాలనలోకే వెళ్లింది. మైన్మార్‌కు జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో తిరుగుబాటునేత జుంటా అధిపతి మిన్ ఆంగ్ ప్లెయింగ్ తిరిగి ఎన్నికయ్యారు. ఐదేళ్ల పాలనలో అణచివేత, విపక్ష నేతలను జైలు పాలు చేయడం, లేదా కేసులు బనాయించి విచారణల పేరిట వేధింపులకు గురిచేసి తనకంటూ ఎదురులేకుండా చేసుకున్న మిలిటరీ చీఫ్ మిన్ ఆంగ్ ప్లెయింగ్ ఇక వచ్చే ఐదేళ్లలో మరింత నిరంకుశ పాలన అవలంభించవచ్చన్న సందేహాలు చుట్టుముడుతున్నాయి. ఈ ఎన్నికల్లో ప్లెయింగ్‌కు మొత్తం 584 ఓట్లకుగాను 429 ఓట్లు వచ్చాయి. యున్యోసాకు 126 ఓట్లు, నాన్ నిని ఆయేకు 29 ఓట్లు వచ్చాయి. సగానికిపైగా ఓట్లు సాధించడంతో బ్రిటన్ నుంచి 1948లో స్వాతంత్ర్యం సాధించినప్పటి నుంచి అత్యధిక కాలం మిలిటరీ తిరుగుబాట్లలోనే మగ్గిన ఈ దేశంలో హక్కుల నేతగా ఆంగ్‌సాంగ్ సూకీ అవలంభించిన నిరవధిక నిరాహారదీక్షతో ఆనాటి ప్రభుత్వం దిగివచ్చింది. ఆ తర్వాత నేషనల్ లీగ్ ఫర్ డెమొక్రసీ పార్టీ తరపున ప్రజాస్వామ్యప్రభుత్వం ఏర్పడినా కొద్దికాలం మాత్రమే మనగలిగింది. ఆనాడు చట్టసభకు ఎన్నికైన నేతలందరూ ఇప్పుడు జైళ్లలో మగ్గుతున్నారు. హక్కులనేత ఆంగ్ సాంగ్‌సూకీ సైతం జైలు జీవితానికే పరిమితం అయ్యారు. మిలిటరీ తిరుగుబాటుతో ఆనాటి సైనిక జనరల్ మ్యింట్ ష్వే తాత్కాలిక అధ్యక్షుడయ్యారు. రాజ్యాంగంలోని 417, 418 సెక్షన్లను అమలు చేసి అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. మొత్తం కార్యనిర్వాహక, శాసన, న్యాయవ్యవస్థలన్నింటినీ తమ అధీనంలోకి తీసుకున్నారు. తదనంతరం సీనియర్‌జనరల్ కమాండర్ ఇన్‌ఛీఫ్‌గా ఉన్న మిన్ ఆంగ్ ప్లెయింగ్ తనదైన మిలిటరీ మార్కుపాలనలో దేశాన్ని నడిపించారు. తర్వాత 2023 వరకూ కూడా ఎమర్జెన్సీ కాలమే నడిచింది. పదవిని చేపట్టిన నాడే ఎన్నికలు నిర్వహిస్తామన్న ప్లెయింగ్‌కు ఐదేళ్లకాలం పట్టింది. ఈఎన్నికలను అంతర్జాతీయ వ్యవస్థలు ఏవీకూడా ధృవీకరించడంలేదు. కానీ అధ్యక్షుడుగా ప్లెయింగ్ ఎన్నిక అక్కడ రాజ్యాంగ బద్ధత ఏర్పడటంతో ఇక తనదైన పాలనకు శ్రీకారం చుడుతున్నారు. తనకు వీర విధేయుడుగా ఉన్న ఆర్మీ జనరల్‌యేవిన్ వూను మిలిటరీ ఛీఫ్‌గా నియమించుకున్నారు. తిరుగుబాటు కాలం నుంచే అణచివేతను ముమ్మరం చేసిన జుంటా సర్కార్ విప్లవాలు, ఆందోళనలకు నాయకత్వం వహించిన నేతలు, హక్కులనేతలు అందరినీ విడిచిపెట్టలేదు. వారిని వేధింపులు, చిత్రహింసలకు గురిచేసి జైళ్లపాలుచేస్తే మరి కొందరు దేశం దాటి థాయిలాండ్, లావోస్, బంగ్లాదేశ్ వంటి ప్రాంతాల కు పారిపోయి తలదాచుకున్నారు. ఎక్కువశాతం చైనాతోనే సరిహద్దుపంచుకుంటున్న ఈ దేశం చైనా తరహా పాలన ఎక్కువ సాగుతుంది. తిరుగుబాటుకు ముందు ప్రభుత్వం నడిపిన నేషనల్ యూనిటీ సర్కార్ ఆధ్వర్యంలోని ప్రతిఘటనగ్రూపులు ఇప్పటికీ థాయిలాండ్ సరిహద్దుప్రాంతాల నుంచి తమతమ ఆందోళనలు నిరసనలు కొనసాగిస్తూనే ఉన్నారు. ప్రతిఘటన పేరిట ఉద్యమాలునడుపుతున్న ఈ రెసిస్టెన్స్‌గ్రూపులపైనే ఇప్పుడు మిన్ ఆంగ్ తనఫోకస్ పెంచుతారని అంచనా. అందులో నూతనకు విధేయుడుగా ఉన్న యే విన్ వూనే కమాండర్‌ఇన్‌చీఫ్ కావడంతో ఇప్పుడు మైన్మార్‌లో మిలిటరీ నియంతకు ఆడింది ఆట పాడింది పాటగానే సాగుతుందని నిస్సందేహంగా చెప్పవచ్చు. రెసిస్టెన్స్‌గ్రూపుల నేతలు సైతం తాము ఆందోళనలు విరమించలేదమని, తమ భావితరానికి గడ్డురోజులుకల్పించలేమని పేర్కొంటు తమ హక్కుల కోసం తామునిరంతర పోరాటంచేస్తూనే ఉంటామని చెపుతున్నారు. అయితే పూర్తిగా నిర్వీర్యం అయిన మైన్మార్ ఆర్థిక వ్యవస్థను ఈ మిలిటరీ నేత అధ్యక్షుడు ఏరీతిన గాడిలో పెట్టగలరన్న సందేహాలు కూడా ఎక్కువగానే ఉన్నాయి. ఆ దేశ జిడిపి పడిపోయింది. ద్రవ్యోల్బణంఊహాకందని స్థాయిలోపెరిగింది. దేశ ప్రజల తలసరి ఆదాయం కూడా పతనం అయింది. అందువల్లనే ఇప్పుడు దేశ ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దడంలో ఆదేశ విదేశాంగ విధానం కూడా కీలకమే అవుతుంది. పశ్చిమాసియాయుద్ధం పరంగా ఆ దేశానికి చమురు కొరత పీడిస్తోంది. 90శాతం దిగుమతులపైనే ఆధారపడిన ఈ దేశం సరిహద్దుల్లో ఉన్నదేశాలపైనే ఆధారపడుతోంది. దేశ ద్రవ్యోల్బణం 28శాతానికి పెరిగింది. జనాభా 55.77 మిలియన్లవరకూ ఉన్నారు. వ్యవసాయం, సహజవాయువు, ఉత్పత్తిరంగాల పైనే ఆధారపడిన ఈదేశంలో జిడిపి వృద్ధికూడా అంతంతమాత్రంగానే ఉంది. మొత్తం జిడిపి 65.17 బిలియన్ డాలర్లుగా ఉంటే తలసరి ఆదాయం కూడా 1256 డాలర్లుగా ఉంటుందని అంచనాలు వేసారు. కానీ ఇప్పుడు ఆపరిస్థితి లేదు. చమురు, గ్యాస్ కొరత ఆ దేశాన్ని అల్లాడిస్తోంది. ఆసియా దేశాల్లోనే అత్యంత తక్కువ జిడిపి, తలసరి ఆదాయం ఉన్నదేశంగా కొనసాగుతుంది. దేశం రుణభారం కూడా 63శాతానికి పెరిగింది. ఐఎంఎఫ్ వంటి సంస్థలు 3శాతం వృద్ధిని సాధించవచ్చని చెపుతున్నా ఈ మిలిటరీ అధినేత పాలనలో దేశం ఏదిశగా వెళుతుందనేది అంతుబట్టకుండా ఉంది. ఆ దేశం ఆర్థికవృద్ధిలోకి రావాలంటే ముందు విదేశాంగ విధానం స్పష్టత రావాలి. ఇరుగు పొరుగు దేశాలతో సత్సంబంధాలు, ఎగుమతి, దిగుమతుల విధానాల్లో పారదర్శకత అనేది కనిపించాలి. పూర్తి అనిశ్చితితో ఉన్న తరుణంలో పాలన బాధ్యతలు చేపట్టిన కొత్త అధ్యక్షుడు అటు దేశ ఆర్థికవ్యవస్థను గాడిన పెట్టడంతోపాటు దేశంలో తనపై పెరుగుతున్న అసమ్మతిని అధిగమించాల్సిన సవాళ్లు కూడా ఉన్నాయి. అభివృద్ధి చెందుతున్న ఇతర ఆసియా మిత్రులను కలుపుకుంటూ ముందుకు సాగితేనే ఆర్థికవ్యవస్థ చక్కదిద్దుకోగలుగుతారు. ఐదేళ్లకాలంలో పాలనతీరును చవిచూసిన ప్రజలుమిన్‌ఆంగ్ ప్లెయిన్‌ను ఇకపై విశ్వసిస్తారా లేదా అన్నదిమిలిటరీచీఫ్ పాలన తీరుపైనే ఆధారపడి ఉంది. ●



మిన్ ఆంగ్ ప్లెయింగ్

# బాబూజీ శక్తి... సమానత్వపు సూక్తి

**పట్ట.హరిప్రసాద్**

బాబూ జగ్జీవన్ రాం... ఇండియన్ దళిత ఐకాన్.. ఆయన ఇప్పటికే కాదు.. ఎప్పటికీ తెలియాల్సినవసరం ఉంది. ముందుముందు తరాలకు కూడా జగ్జీవన్ రామ్ ఆశయాలను తీసుకెళ్లాల్సిందే. ఎందుకంటే ఆయన దళితుల శ్రేయస్సు కోసం జీవితాన్ని అంకితం చేశారు. దేశంలోని దళితులకు చిహ్నంగా(బాబూజీ)గా మారారు. బాబూజీ ఒక సామాన్య కుటుంబంలో 1908ఏప్రిల్ 5న జన్మించారు. ప్రతిఏడాది ఏప్రిల్ 5న ఆయన జయంతిని ఘనంగా దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నాం. నాయకులకు, ప్రస్తుత తరానికి స్ఫూర్తినిచ్చే ఆదర్శ వ్యక్తిత్వం బాబూ జగ్జీవన్ రామ్ ది. జగ్జీవన్ రామ్ చదువుకుంటున్నరోజుల్లో దళితులు, కాలి చెప్పులు తయారు చేసేవాళ్లకు కొన్ని ఆంక్షలుండేవి. స్కూల్లో అగ్రకులాల పేరుతో హిందువులకు, ముస్లింలకు వేరువేరు మంచినీటి కుండలుండేవి. ఒకరోజు దాహంతో ఉన్న జగ్జీవన్ రామ్ తెలియనితనంతో ఓ అగ్రకుల (హిందూ) కుండలోని మంచినీళ్లు తీసుకుని తాగాడు. ఇదిచూసిన అగ్రకులాల విద్యార్థులు చర్మకారుడైన అయిన జగ్జీవన్ రాం ముట్టుకున్న కుండని మేముముట్టుకోంఅంటూ స్కూలు కుండలో మంచి నీటిని తాగడం మానేశారు. వీరి ప్రదర్శనకు ఇతరులు (అప్పటి ముస్లింలు)కూడా మద్దతుగా ఉండాల్సి వచ్చేది. దీనితో హెడ్మాస్టర్ అగ్రకుల విద్యార్థులకు, దళిత విద్యార్థులకు వేరు వేరు మంచినీటి కుండలు పెట్టించారు. ఇది చూసిన జగ్జీవన్ రామ్ హిందువులు, ముస్లింల కంటే తన దళితుల స్థాయి ఇంత హీనమైనదా అని తీవ్రంగా కలత చెంది ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో స్కూల్లో పెట్టిన రెండు కుండలను పెట్టినప్పుడల్లా జగ్జీవన్ రాం బద్దలు కొట్టేసేవాడు. హెడ్‌మాస్టర్ కు తెలిసినప్పటికీ ఏం చేయలేని పరిస్థితి. చివరికి అభిమతాన్ని గుర్తించి ఒక్కటే నీళ్లకుండ పెట్టించారు. అలాగే బనారస్‌లో క్షవరం కోసం మంగలి షాప్‌కి వెళ్ళేవాడు. జగ్జీవన్ రాం చెప్పులు కుట్టే కులస్థుడని మంగళి వారు క్షవరం చేయడంమానేస్తే.. ఇది మానవత్వానికే తీరని అవమానమని, ఇందుకు నిరసనగా ప్రజలు మంగళ షాపులను బహిష్కరించాలనిజగ్జీవన్ రామ్ బస్తీలన్నీ తిరిగి జనాన్ని ఐక్యం చేశారు. దీంతో ప్రజలు బహిష్కరించడం మొదలుపెట్టారు. తమ వైఖరిని మార్చుకొని చెప్పులుకుట్టేవాళ్లకూ క్షవరం చేసేందుకు ఒప్పుకోవాల్సి వచ్చింది. వృత్తులకు, పుట్టిన జాతులకు సంబంధం ఉండదని నిరూపించగలిగారు. అలా జగ్జీవన్ రామ్ భవిష్యత్ పోరాటాలకు స్కూల్లోనే బలమైన పునాదులు పడ్డాయి. జగ్జీవన్ రామ్ ఆర్య సమాజం వారి హాస్టల్‌లో ఉన్న రోజుల్లో ఆయన కులం తెలుసుకున్న హాస్టల్లోని వంటవారు అతని పాత్రలు కడగడం మానేసారు. ఇది చూసిన ఓ అధ్యాపకుడు తమ ఇంట్లోనే బాబూజీని పెట్టుకున్నారు. కొన్నాళ్లు అక్కడ ఉన్న బాబూజీ కులం తెలుసుకున్న పనివాళ్లు అధ్యాపకుడి ఇంట్లో పని చేయడం మానేశారు. తర్వాత ఓఇంట్లో అద్దెకు దిగిన బాబూజీ యజమానికి డబ్బులు చెల్లించినా కూడా ఆయన కులం తెలిశాక మళ్లీ తిరిగిచ్చే ప్రయత్నం చేశారు. బాబూజీ మాత్రం డబ్బులు తీసుకోకుండా అద్దెంట్లోనే మాకాం వేసి మొండిగా ఉన్నారు. ఇలా ఎన్నోఅవమానాలు ఎదురౌతున్నా సమానత్వంతోనే ముందుకెళ్లే ప్రయత్నం చేశారు జగ్జీవన్ రామ్. బాబూ జగ్జీవన్ రామ్ 1914లో ప్రాథమిక విద్య ప్రారంభించి, 1925లో అగర్వాల్ మిడిల్ స్కూల్ నుండి మెట్రిక్యులేషన్ పాసయ్యారు. కాలేజీ విద్య కోసం బెనారస్ విశ్వవిద్యాలయంలో చేరి, చదువు మధ్యలో వదిలివేయవలసి వచ్చింది. బాబూజీ ఉన్నత విద్య పట్ల శ్రద్ధతో కలకత్తాలోని విద్యాసాగర్ కాలేజీలో చేరాడు. 1927లో కలకత్తా విశ్వవిద్యాలయం నుంచి బి.ఎస్ డిగ్రీ పట్టా పుచ్చుకున్నారు. అప్పట్లో బాబూజీకి బాల్యవివాహమే జరిగింది. భార్య కొద్ది కాలానికే చనిపోవడంతో తిరిగి 1935లో డాక్టర్ బీర్బల్ కుమార్తె ఇంద్రాణి దేవితో పెళ్లి జరిగింది. వీరికి సురేష్ కుమార్, మీరా(లోక్ సభ స్పీకర్) అను ఇద్దరు సంతానం కలిగారు. 1935లో కాన్పూర్‌లో జరిగిన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ (అఖిల భారత దళిత వర్గాల సంఘం) మహాసభలకు అధ్యక్షత వహించగా, ఈ మహాసభలను గాంధీప్రారంభించారు. డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్‌కు 1936 నుండి 1942 వరకు బాబూజీఅధ్యక్ష వహించారు. అదే సమయంలో బీహార్‌శాసన మండలికినామినేట్‌అయ్యారు. 15ఎస్‌సి రిజర్వుడుఎమ్మెల్యే స్థానాలకు జగ్జీవన్ రామ్ అభ్యర్థులను పోటీకి దింపితే 15నియోజక వర్గాలకు 15 మంది అభ్యర్థులు గెలిచారు. వీరిలో 14 మంది ఏకగ్రీవంగా ఎన్నిక కావడం మరో ముఖ్యమైన విశేషం. 1942 ఆగస్టు 7న ప్రారంభమైన క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నందుకు జగ్జీవన్ రామ్ జైలుకు వెళ్లవలసి వచ్చింది. కాగా అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్‌ను రద్దు చేసింది. 1943లో జగ్జీవన్ రామ్ జైలు నుండి విడుదలయ్యాడు. తర్వాత విస్తృత పర్యటనలు చేసి, సభలు, సమావేశాలు పెట్టి, దళిత వర్గాల్లో చైతన్యం తీసుకురావడానికి జగ్జీవన్ రామ్ ఎంతో కృషి చేశారు. 1946లో నెహ్రూ కేబినెట్‌లో మొదటి మంత్రి మండలిలో జగ్జీవన్‌రామ్ మొదటి కార్మికశాఖమంత్రిగా చేరారు. మంత్రులందరిలోకెల్లా చిన్న వయసు కాబట్టి బాబూజీని 'బేబీ మినిస్టర్' అని పిలిచేవారు. అప్పటి నుండి 29 సంవత్సరాలు కేంద్రమంత్రిగా, ఉప ప్రధానమంత్రిగా, సెంట్రల్ పార్లమెంట్ బోర్డు సభ్యునిగా, పిసిసి అధ్యక్షునిగా, ఇంకా అనేక కీలక పదవులను బాబూజీ చేపట్టడం విశేషం. 1947లో రాజ్యాంగ పరిషత్తుకు బాబూజీ ఎన్నికయ్యారు. ఇదేఏడాది ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ కార్మిక మహాసభ అధ్యక్షునిగా బాబూజీ ఎన్నికయ్యారు. కేంద్ర కార్మిక శాఖ, వ్యవసాయం, ఆహారం, ఉపాధి, పునరావాసం, రక్షణ, రైల్వే, సమాచార శాఖలను మూడు దశాబ్దాలు ఎంతో బాధ్యతతో చేపట్టారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో, నాయకత్వాల్లో, అణగారిన వర్గాలకు ప్రాతినిధ్యం లభించడానికి బాపూజీ లైన్ ఎనలేనిది. ఇందిరా గాంధీ ధోరణితో విసిగిపోయిన జగ్జీవన్ రామ్ కాంగ్రెస్ పార్టీ నుండి విడిపోయి కాంగ్రెస్ ఫర్ డెమోక్రసీ అనే పార్టీని స్థాపించారు. కొన్ని కారణాలతో తర్వాత ఇది జనతా పార్టీలోవిలీనమైంది. 1977లోమురార్జీ దేశాయ్ ప్రధాన మంత్రిగా జనతా పార్టీ ఏర్పాటు చేసిన ప్రభుత్వంలో జగ్జీవన్ రామ్ కేంద్ర రక్షణ శాఖ మంత్రిగా ఉప ప్రధాన మంత్రిగా 1979 వరకు కొనసాగారు. తర్వాత జనతా పార్టీ ప్రభుత్వం పడిపోయింది. మళ్లీ 1980లో బాబూజీ కాంగ్రెస్(జె) పేరుతో పార్టీని స్థాపించారు. రెండు తెలుగురాష్ట్రాల్లో మహాసభల్లో భాగంగా నిజామాబాద్, ఏపీలోని కృష్ణా, తూర్పుగోదావరి, ప్రకాశంలో మాదిగల దహనం విషయంలో సందర్శించినట్లు సమాచారం. బాబు జగ్జీవన్ రామ్ 1986జూలై 6న ఆయన మరణించారు. 1985లో దేశ ప్రజలు బాబూజీ జన్మదినోత్సవాన్ని సమతా దివస్‌గా జరుపుకున్నారు. అప్పటి కేంద్ర ప్రభుత్వం దేశమంతటా 3రోజులు సంతాపదినాలుగా ప్రకటించింది. జూలై 7వ తేదీని రాష్ట్ర ప్రభుత్వాలు సంతాప సెలవుదినాన్ని ప్రకటించాయి. సాహసి, ఉద్యమకారుడు, పరిపాలనాదక్షుడు, విజేత అయిన బాబూజీ జీవితం ఒక గొప్ప విజయగాథ. ప్రజల్లో, కార్యకర్తల్లో, నేతల్లో స్ఫూర్తి రగిలిస్తూనే ఉంది. బాబూజీ జయంతి సందర్భంగా దేశంలో గౌరవంగా సెలవు దినంగా కొనసాగిస్తున్నాం. బాబూజీ కోసం తెలిసినవాళ్లు, తెలుసుకున్నవాళ్లు మాత్రమే ప్రాధాన్యత ఇస్తున్నారు. మిగతా తరమంతా ఏదోమొక్కుబడిగా స్మరించుకునే పరిస్థితి. దేశంలో ఎక్కువ కాలం పనిచేసిన కేబినెట్ మంత్రిగా బాబూజీ రికార్డు సృష్టించారు. ఆయన కుమార్తె మీరా కుమార్ 2009-2014 వరకు లోక్‌సభ స్పీకర్‌గా పనిచేశారు. బాబూజీ విగ్రహాలకు నివాళులర్పించడం తప్పితే ఆశయాలను ఏ మాత్రం ముందుకెళ్లని దుస్థితి. ప్రతి ఉన్నత రాజకీయ నేతలు బాబూజీ పేరుతో సమానత్వమంటూనే అసాంఘికతత్వాన్ని పోషిస్తున్నారు. అప్పట్లో బాబూజీ బరితెగింపు, ఆయన సమానత్వపు అంశం ఇప్పటి తరానికి తెగువ సరిపోవడం లేదు. జగ్జీవన్ రామ్ పేరుతో దళితవర్గం నుంచి సానుభతి కోసం కొందరు నాయకులు మచ్చుకు కార్యక్రమాలు చేస్తున్నారే తప్పితే నాణ్యమైన స్ఫూర్తిని కొనసాగించడంపై దృష్టి పెట్టడం లేదు. మారుతున్న కాలానికి, టెక్నాలజీకి అనుగుణంగా బాబూ జగ్జీవన్ రామ్ గురించి విద్యాసంస్థల్లో సిలబస్‌గా పెట్టాలి. ప్రస్తుత జనరేషన్‌లోనూ ఎంతో కొంత సమానత్వపు లోపం కనిపిస్తూనే ఉంది. దానిపై బాబూజీ మార్గంలో ఉద్యమించే ప్రదర్శనలు లేవు. బాబూజీ జగ్జీవన్ రామ్ పై ప్రతి ఏటా స్పెషల్ సినిమాతో పాటు భారత రత్న పురస్కారం అందించుకొని సంపూర్ణ గౌరవాన్ని నిలబెట్టుకోవాల్సినవసరం ఉంది. ●



బాబూ జగ్జీవన్ రాం




## కారు బావిలోపడి తొమ్మిది మంది మృతి

### మృతులంతా ఒకే కుటుంబీకులు

**నాసిక్, ఏప్రిల్ 4:** మహారాష్ట్రలోని నాసిక్‌లో ఘోరవిషాదం చోటుచేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన తొమ్మిది మంది ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న బావిలో పడిపోయింది. ఈ దుర్ఘటనలో కారులో ఉన్న వారంతా మృతి చెందారు. దిండోరి తాలూకాకు చెందిన దర్గోడే కుటుంబం శివాజీనగర్‌లోని రాజే బాంక్వెట్‌హాల్‌లో జరిగిన వడ్జే క్లాసెస్ సమావేశానికి హాజరైంది. శుక్రవారంరాత్రి కార్యక్రమం ముగించుకుని మారుతి ఎక్స్‌ఎల్ కారులో తిరిగి ఇంటికి బయలుదేరారు. ఈ క్రమంలో డ్రైవర్ వాహనంపై నియంత్రణ కోల్పోవడంతో కారు రోడ్డుపక్కన నీటితో నిండి ఉన్న బావిలోకి దూసుకెళ్లింది. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే తహసీల్దార్ ముకేశ్‌కాంబ్లే, పోలీస్ ఇన్‌స్పెక్టర్ భగవాన్ మధురే, ఇతర అధికారులు, పోలీసు సిబ్బంది, అగ్నిమాపకదళం, విపత్తు నిర్వహణ బృందాలు ఘటనా స్థలానికి చేరుకు న్నాయి. బావి నీటితో నిండి ఉండటంతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. రెండు క్రేన్ల సహాయంతో అర్ధరాత్రి సమయంలో కారును బయటకు తీశారు. ఈ ఆపరేషన్‌లో 8 మృతదేహాలను వెలికితీశారు. గల్లంతైన ఓ బాలిక కోసం ప్రత్యేకంగా గాలించగా, ఆమె మృత దేహం కూడా లభ్యమైంది. మృతులను సునీల్ దత్తాత్రేయ దర్గోడే (32), రేష్మ సునీల్ దర్గోడే (27), రాఖీ (10), మాధురి అనిల్ దర్గోడే (13), శ్రావణి అనిల్ దర్గోడే (11), ఆశాఅనిల్ దర్గోడే (32), శ్రేయాష్ అనిల్ దర్గోడే (11), సృష్టి అనిల్‌దర్గోడే (14), సమృద్ధి రాజేష్‌దర్గోడే (7)గా గుర్తించారు. ఈ ఘటనపై దిండోరి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బాబూజగ్జీవన్‌రామ్ జీవితం దేశానికి ఆదర్శం: సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 4:** స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధానమంత్రి డా. బాబూ జగ్జీవన్ రామ్ జీవితం దేశానికి ఆదర్శమని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు. ఆయన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆదివారం బాబూజీ 119వ జయంతి సందర్భంగా సీఎం ఆయనను స్మరించుకున్నారు. దళితుల హక్కుల కోసం ఆయన జీవితాంతం పోరాడారని గుర్తుచేశారు. పేదరికంలో పుట్టినా, తన పట్టుదలతో ఉన్నత స్థాయికి ఎదిగారని చెప్పారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని, తొలి ప్రధాని నెహ్రూ మంత్రివర్గంలో మంత్రిగా సేవలందించారని అన్నారు. అణగారిన వర్గాలు, కార్మికుల సంక్షేమం కోసం ఆయన కృషి చేశారని తెలిపారు. కుల వివక్ష, అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడారని చెప్పారు. బాబూజీ స్ఫూర్తితోనే తెలంగాణలో ప్రజా పాలన కొనసాగిస్తున్నామని సీఎం అన్నారు. సామాజిక న్యాయం, అన్ని వర్గాల మేలుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. దేశానికే ఆదర్శంగా కుల గణన చేపట్టామని, బీసీ రిజర్వేషన్ల పెంపు, ఎస్సీ వర్గీకరణకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. బాబూజీ ఆశయాలే తమకు మార్గదర్శకమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

## ఐదు రోజుల వ్యవధిలో క్షీణించిన హెచ్‌డిఎఫ్‌సి షేర్లు




**ముంబయి, ఏప్రిల్ 4:** మధ్యప్రాచ్యంలో జరుగుతున్న యుద్ధం ప్రభావం భారతీయ స్టాక్ మార్కెట్లపై ఎక్కువ చూపిస్తున్న సంగతి తెలిసిందే. యుద్ధ ప్రభావంతోపాటు ఆర్థిక అనిశ్చితి, ఆదాయ వ్యయాలు వంటివి కూడా కొన్ని కారణం అవుతున్నాయి. ఇక్కడ దేశంలోనే అతిపెద్దప్రైవేటురంగ బ్యాంకు హెచ్‌డిఎఫ్‌సిలో అయితే బ్యాంకు ఆపద్ధర్మచైర్మన్ అతనుచక్రవర్తి రాజీనామా బ్యాంకు షేర్లను కుదిపేసిందనే చెప్పాలి. పార్ట్ టైమ్ ఛైర్మన్ అతాను చక్రవర్తి ఊహించని రీతిలో ఇటీవల మార్చి 18న ఆకస్మిక రాజీనామా చేయడంతో అక్కడి నుంచి హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ స్టాక్‌పై తీవ్ర ఒత్తిడి పడింది. వరుసగా పతనం అవుతూనే వచ్చింది. ఈ స్టాక్ 52 వారాల గరిష్ఠ ధర రూ. 1020.50 కాగా కనిష్ఠ ధర రూ. 726.65 గా ఉంది. ఇటీవల యుద్ధం నేపథ్యంలో స్టాక్ ధర మరింత పతనమై ఆల్ టైమ్ కనిష్ఠానికి చేరింది. సంస్థ మార్కెట్ విలువ రూ. 5.75 లక్షల కోట్లుగా ఉంది. గత 5 రోజుల వ్యవధిలో 2 శాతం వరకు షేర్ ధర తగ్గింది. నెల వ్యవధిలో చూస్తే 14 శాతం వరకు తగ్గింది. 6 నెలల వ్యవధిలో ఈ స్టాక్ ధర 23 శాతం తగ్గింది. ఈ ఏడాదిలోనే ఇప్పటివరకు చూస్తే ఏకంగా 25 శాతం తగ్గింది. దీంతో ఇన్వెస్టర్లకు భారీ నష్టాలు వస్తున్నాయి. ఏడాది వ్యవధిలో 18 శాతం వరకు పడిపోయింది. మార్కెట్ విలువ పరంగా ఇది ఒకప్పుడు రిలయన్స్ ఇండస్ట్రీస్‌ను కూడా అధిగమిస్తుందని భావించారు. కానీ ఇప్పుడు చూస్తే పరిస్థితి ఇలా తయారైంది.

## నేడు అఖిల భారత పోలీసు ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ ముగింపు వేడుకలు

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో 12 రోజులుగా జరుగుతున్న అఖిల భారత 74వ బిఎన్ మల్లిక్ స్మారక పోలీసు ఫుట్‌బాల్ ఛా ంపియన్‌షిప్ వేడుకలు ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు జరగనున్నాయి. గచ్చిబౌలిలోని బాలయోగి స్టేడియంలో ఈ వేడుకల కోసం పోలీ సు శాఖ ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. సిఎం రేవంత్ రెడ్డి ఈ ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. ఫైనల్ మ్యాచ్ కూడా ఇదే సమయంలో మొదలుకానుంది. మ్యాచ్ ముగిసిన తరువాత ఐదున్నర గంటల సమయంలో ముగింపు వేడుకలు నిర్వహించనున్నారు. వే డుకల తరువాత విజేత జట్టుకు సిఎం రేవంత్ రెడ్డి ట్రోఫీని అందజేస్తారు. ఈ వేడుకల్లో డిజిపి శివధర్ రెడ్డితో పాటు పోలీసు అకాడమి డైరక్టర్ అ భిలాష్ బిస్త్, సైబరాబాద్ కమిషనర్ ఎం.రమేష్ సహా ఇతర అధికారులు పాల్గొననున్నారు. ఈ టోర్నమెంట్‌లో దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల పోలీ సు విభాగాల జట్లు, పారా మిలటరీ విభాగాల జట్లు పాల్గొని తమ క్రీడా కౌశలాన్ని ప్రదర్శించాయి.

# కేరళంలో గూండాయిజంగా మారిన కమ్యూనిజం

### ఎన్నికల ప్రచారంలో డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** కేరళం అంటే కమ్యూనిజం, మార్క్సి జం గురించి మాట్లాడుతారు కానీ అది నేడు పక్కకుపోయి గూండాయిజం మాత్రమే కనిపిస్తుందని ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క మల్లు దుయ్య బట్టారు. కేరళం రాష్ట్రంలో గొప్పమార్పు కోసం, మెరుగైన సంక్షేమం కోసం, సుపరిపాలన, సెక్యులర్ పాలన కోసం ఈ నెల 9న జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. శనివారం డిప్యూటీ సిఎం భట్టి కేరళం రాష్ట్రంలోని పతనంతిట్ట అసెంబ్లీ నియోజకవర్గంతో పాటు పలు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం, ర్యాలీల్లో పాల్గొన్నారు. కాంగ్రెస్‌వాదులు శాంతి కాముకులు, సుపరిపాలన, సెక్యులరిజాన్ని కోరుకుంటారని, కేరళంలో పరిపాలనలో మానవీయ విలువలు దారుణంగా పడిపోయిందని విమర్శించారు. శబరిమల ఆలయంలో కుంభకోణం జరిగిందని ఆరోపణలు చేశారు. నిరుద్యోగం భారీగా పెరిగిపోయింది, పొట్ట చేత పట్టుకొని కేరళం యువత ప్రపంచం నలుమూలలకు వలస పోతుండగా ఇక్కడ వారి సీనియర్ సిటిజన్స్‌కు సరైన సంక్షేమం, ఆదరణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. యుడిఎఫ్ కూటమిని అధికారంలోకి తీసుకొస్తే కాలేజీలకు వెళ్లే విద్యార్థినులకు నెలకు రూ.1000 చొప్పున అందజేస్తామని, స్వయం ఉపాధి కోసం యువతకు వడ్డీ లేకుండా ఐదు లక్షల వరకు ఆర్థిక సహాయం చేస్తామని తెలిపారు. సామాజిక పెన్షన్‌ను రెండువేల నుంచి మూడు వేలకు పెంచుతామన్నారు. ప్రజల సీఎంగా పేరుగాంచిన కాంగ్రెస్ సీనియర్ నేత ఉమెన్ చాందీ పేరిట వృద్ధుల కోసం రూ.25 లక్షల బీమా పథకాన్ని తీసుకు వస్తున్నామని తెలిపారు. ఉపాధి కోసం కేరళం యువత పొట్ట చేత పట్టుకొని ప్రపంచం నలుమూలలకు వెళుతుంది ఫలితంగా వారి ఇళ్ల వద్ద ఉన్న పెద్దల సంక్షేమాన్ని ఎవరు పట్టించుకునే పరిస్థితులు లేవన్నారు. తెలంగాణలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఈ రెండు సంవత్సరాల్లో దాదాపు అన్ని అమలు చేశామని ఆర్థిక మంత్రిగా స్పష్టంగా లెక్కలతో సహా తాను వివరిస్తానని అన్నారు. గత ఎన్నికల ముందు లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. తెలంగాణలో కోటి 15 లక్షల కుటుంబాలు ఉంటే కోటి ఆరు లక్షల కుటుంబాలకు 55 రూపాయల విలువగల సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని



అలాంటి సంక్షేమం కేరళలో కూడా చేపడుతామని తెలిపారు. 25 ఎకరాలలో 200 కోట్ల రూపాయలతో సమీకృత గురుకుల పాఠశాలను ప్రతి నియోజకవర్గానికి ఒకటి చొప్పన కడుతున్నామని తెలిపారు.

## ముగిసిన రోహిత్, రితేష్, నమిత్‌శర్మ విచారణ

### చంచల్‌గూడ జైలుకు తరలింపు

### మొయినాబాద్ ఫాంహౌస్ డ్రగ్స్ పార్టీ కేసు

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన మొయినాబాద్ ఫాం హౌస్ డ్రగ్స్ పార్టీ కేసులో తాండూరు మాజీ ఎంఎ ల్‌ఏ పైలట్ రోహిత్ రెడ్డి ఆయన సోదరుడు రితేష్ రెడ్డి, ఢిల్లీకి చెందిన రియల్టర్ నమిత్ శర్మల రెండవ దఫా మూడు రోజుల పోలీసు కస్టడీ విచార ణ శనివారం ఉదయం 11 గంటలకు ముగియడంతో ముగ్గురిని చేవెళ్ల పోలీసులు చంచల్‌గూడ జైలుకు తరలించారు. రాజేంద్రనగర్ కోర్టు అనుమతి తో చేవెళ్ల పోలీసులు ఈ ముగ్గురిని బుధవారం ఉదయం చంచల్‌గూడ జైలు నుంచి కస్టడీలోకి తీసుకోవడం తెలిసిందే. అంతకు ముందు వీరిని గత నెల 24వ తేదీన మూడు రోజుల పాటు కస్టడీలోకి తీసుకుని విచారించడం విదితమే. బుధవారం నుంచి వీరిని శంషాబాద్ మండలంలోని పెద్దషాపూర్‌లో గల శంషాబాద్ రూరల్ పోలీసు స్టేషన్‌లో విచారించిన పోలీసులు ఫాంహౌస్‌లో జరిగిన డ్రగ్స్ పార్టీకి సంబంధించి కీలక సమాచారం రాబట్టారు. రెండో దఫా విచారణలో ఫాంహౌస్ డ్రగ్స్ పార్టీలో రాజకీయ నాయకులతోపాటు రియల్టర్ల పాత్రపై పోలీసులు ఆధారాలు సేకరించిన ట్లు తెలిసింది. కాగా రెండో దఫాగా జరిగిన విచారణ తాలూకు అంశాలను పోలీసులు రెండు రోజుల్లో కోర్టుకు సమ ర్పించే వీలుంది. చంచల్‌గూడ జైలుకు తరలించే ముందు ఉదయం పది గంటల సమయంలో ముగ్గురికి పోలీసులు ఉస్మానియా ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించారు.

## అమిత్‌షా రోడ్‌షోలో భద్రతా వైఫల్యం

### డిసిపిసహా ముగ్గురు పోలీస్ అధికారుల సస్పెన్షన్



**కోల్‌కతా, ఏప్రిల్ 4:** పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికల వాతావరణం ఉద్రిక్తంగా ఉంది. కేంద్ర హోం మంత్రి అమిత్ షా పర్యటనలోనే అక్కడ ఘర్షణ వాతావరణం నెలకొందంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ నెల 2న మంత్రి అమిత్ షా బెంగాల్‌లోని భవానిపూర్‌లో పర్యటించారు. అక్కడ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సువేందు అధికారి నామినేషన్ కార్యక్రమంలో అమిత్ షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోడ్ షో నిర్వహించారు. ఈ రోడ్ షోలో ఘర్షణ వాతావరణం తలెత్తింది. బీజేపీ శ్రేణులు పాల్గొన్న ఈ రోడ్ షోలో టీఎంసీకి చెందిన కొందరు దాడికి పాల్పడ్డారు. దీంతో ఇరుపక్షాల మధ్య దాడి జరిగింది. సాధారణంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా పాల్గొనే కార్యక్రమాలకు కఠిన భద్రత ఉంటుంది. ఇలాంటి దాడులకు అవకాశం ఉండదు. కానీ, భవానిపూర్‌లో మాత్రం హింసాత్మక వాతావరణం ఏర్పడింది. దీంతో ఈ అంశంపై ఎన్నికల సంఘానికి బీజేపీ ఫిర్యాదు చేసింది. దీనిపై నివేదిక ఇవ్వాలని బెంగాల్ ప్రధాన కార్యదర్శిని ఈసీ కోరింది. ఈ నివేదిక ఆధారంగా ఈసీ చర్యలు తీసుకుంది. అమిత్ షా పర్యటనలో అనేక భద్రతా వైఫల్యాలు ఉన్నట్లు గుర్తించింది. దీనికి బాధ్యుల్ని చేస్తూ సిద్ధార్థ్ దత్తా అనే డీసీపీ సహా మరో ముగ్గురిని సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకుంది. శాంతి భద్రతల్ని కాపాడటంలో వీరు విఫలమయ్యారని ఆరోపించింది. పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో భవానిపూర్ నియోజకవర్గం చాలా కీలకం. ఎందుకంటే ఇక్కడి నుంచి సీఎం మమతా బెనర్జీ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సువేందు అధికారి పోటీ చేస్తున్నారు. వీరిలో ఎవరు గెలిచినా సీఎం కావడం ఖాయం. అయితే, మమతను ఓడించాలని బీజేపీ గట్టి పట్టుదలతో ఉంది. అందుకే ఈ నియోజకవర్గంలో ఎన్నికల తతంగా ఆసక్తికరంగా మారింది.

## క్యాతన్‌పల్లి మున్సిపాలిటీపై గులాబీ, ఎర్రజెండాల రెపరెప

### ప్రజాతీర్పును శిరసా వహించిన బిఆర్ఎస్, సిపిఐ కౌన్సిలర్లు

**మంచిర్యాల/క్యాతన్‌పల్లి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ఉత్కంఠ రేపిన క్యాతన్ పల్లి మున్సిపల్ పీఠం ఎట్టకేలకు బీఆర్ఎస్ సీ.పి.ల కూటమి కైవసం చేసుకోవడంతో సుమారు 50 రోజుల నిరీక్షణకు తెర పడింది. శనివారం అడిషనల్ కలెక్టర్ ఎన్నికల ప్రత్యేక అధికారిగా, ఎలక్షన్ పరిశీలకులుగా బెల్లంపల్లి సబ్ కలెక్టర్ వ్యవహరించగా క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ పై గులాబీ, ఎర్రజెండా ఎగిరింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ క్యాతన్ పల్లి లోని ఆయన నివాసం లో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకుల దౌర్జన్యం, పోలీసులు అతుత్సా హం ప్రదర్శించినప్పటికీ న్యాయమే గెలిచిందని అన్నారు. కాంగ్రెస్ నాయకుల దురహంకారానికి క్యాతన్‌పల్లి ప్రజా నీకం ఇచ్చిన ప్రజాతీర్పు చెంపపెట్టని అన్నారు. ప్రజలు నిర్ణయించి గెలిపించిన 14 మంది కౌన్సిలర్లు 51 రోజుల పాటు వారి కుటుంబాలకు దూరంగా ఉండటం జరిగిందని తెలిపారు. క్యాతన్ పల్లి మున్సిపల్ కార్యాలయం చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక నేపథ్యంలో ఫిబ్రవరి 17న జరిగిన సిసి ఫుటేజ్ బయట పెట్టాలని సుమన్ డిమాండ్ చేశారు. పోలీస్, రెవెన్యూ యంత్రాంగం కాంగ్రెస్ నాయకులకు కొమ్ముకాస్తూ తమపై తమ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి 16



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్

రోజుల పాటు ఆదిలాబాద్ జైల్లో పెట్టడం జరిగిందని చెప్పుకొచ్చారు. తమ కౌన్సిలర్లను మానసికంగా భయపట్టిం చేందుకు వారి కుటుంబసభ్యుల మీద అక్రమ కేసులు పెడతామని, అలాగే 11 వార్డులో గెలిచిన బొమ్మ భూమయ్యగౌడ్‌ను ఎదుర్కొనే ధైర్యం లేక స్థానిక కాంగ్రెస్ నాయకులు సింగరేణి ఎస్ అండ్ పీసీ అధికారులతో కలిసి భూమయ్య కుటుంబ సభ్యులను భయభ్రాం తులకు గురిచేసిన సందర్భాలు కూడా ఉన్నాయని అన్నారు. సింగరేణి అధికారులు కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇలాంటి దౌర్జనానికి పాల్పడ వద్దని ప్రొడక్షన్ పై దృష్టి సారించాలని హితవు పలికారు. కో అప్షన్ సీట్ల పంపిణిలో తాము పొత్తు ధర్మానికి కట్టుబడి ఉంటామని హామీ ఇచ్చారు. అలాగే మున్సిపాలిటీకి సంబంధించి బిఆర్ఎస్ సిపిఐ పార్టీల నాయకులతో నలుగురు సభ్యులతో కూడిన సమన్వయ కమిటీ ఏర్పాటు చేస్తామని అన్నారు.

## పాక్ ఉగ్రసంస్థలకు పనిచేస్తున్న నలుగురు టెర్రరిస్టుల అరెస్టు



**లక్నో, ఏప్రిల్ 4:** ఉత్తర ప్రదేశ్‌లోని లక్నోలో భారీ పేలుళ్లకు కుట్ర పన్నిన నలుగురు ఉగ్రవాదుల ముఠాను ఉత్తర ప్రదేశ్ యాంటీ టెర్రరిజం స్క్వాడ్ అరెస్టు చేసింది. వీరికి పాకిస్థాన్ ఉగ్రవాద ముఠాలతో సంబంధం ఉంది. మీరట్‌కు చెందిన సాకిబ్ అలియాస్ డెవిల్ ప్రధాన నిందితుడు. సాకిబ్‌తోపాటు అతడి అనుచరులు లక్నోతోపాటు దేశంలో పలు ఉగ్రవాద, జాతి వ్యతిరేక కార్యకలాపాలకు ప్లాన్ చేశారు. వీరు టెలిగ్రామ్, ఇన్‌స్టాగ్రామ్ యాప్స్ ద్వారా పాకిస్తాన్ ఉగ్రముఠాలతో సంప్రదింపులు జరిపేవారు. ఈ నలుగురు ఉగ్రవాదుల ముఠా దేశంలో భారీ విధ్వంసానికి ప్లాన్ చేసింది. రైల్వే సిగ్నల్ బాక్స్‌ల ద్వారా రైళ్లను ఆపి భారీగా దాడులు చేయడం, ప్రముఖ సంస్థలు, సిలిండర్ గ్యాస్ తీసుకెళ్లే ట్రక్కులు, ప్రభుత్వం సంస్థలు, కీలక ప్రదేశాల్ని వీరు లక్ష్యంగా ఎంచుకున్నారు. పాకిస్తాన్‌కు చెందిన ఉగ్రవాదులు పంపిన గూగుల్ ఫొటోస్, లొకేషన్స్ ఆధారంగా ఇక్కడి కొందరు రాజకీయ నేతలు, ప్రముఖ సంస్థలపై నిఘా పెట్టి, వాటి సమాచారాన్ని సేకరించారు. ఈ సమాచారాన్ని పాకిస్తాన్ చేరవేశారు. ఘజియాబాద్, అలీఘడ్, లక్నోలో రైల్వే స్టేషన్ వంటి పలు ప్రాంతాల్ని సర్వే చేశారు. అలాగే, ఇక్కడ కొన్ని చిన్న చిన్న విధ్వంసాలకు పాల్పడి, వాటిని వీడియో తీసి, ఆ వీడియోల్ని పాకిస్తాన్ పంపించారు. ఇవన్నీ చేసినందుకుగాను, క్యూఆర్ కోడ్‌ల ద్వారా కొన్ని సంస్థల నుంచి నిధులు అందుకున్నారు.

## ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక మళ్లీ వాయిదా

### సమాన మద్దతుతో ప్రతిష్టంభన - బిజెపి, బిఆర్ఎస్ ఆందోళన

**ఖానాపూర్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** ఖానాపూర్ మున్సిపాలిటీలో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు మరోసారి వాయిదా పడ్డాయి. శనివారం ఎన్నికల ప్రక్రియను ప్రారంభించినప్పటికీ, అభ్యర్థులకు సమాన మద్దతు లభించడం వల్ల పరిస్థితి ప్రతిష్టంభనకు దారితీసింది. ఈరోజు నిర్వహించిన ఎన్నికల ప్రక్రియకు బీజేపీకి చెందిన నలుగురు, బీఆర్ఎస్ ముగ్గురు కౌన్సిలర్లు, ఎమ్మెల్యేతో పాటు కాంగ్రెస్‌కు చెందిన ముగ్గురు కౌన్సిలర్లు, ఒక స్వతంత్ర అభ్యర్థి, అలాగే ఇటీవల కిడ్నాప్‌కు గురైన బీఆర్ఎస్ కౌన్సిలర్ హాజరయ్యారు. ఈ క్రమంలో బీజేపీ, బీఆర్ఎస్ కూటమిగా ఏర్పడి బీజేపీ అభ్యర్థి అంకం మోనికను చైర్పర్సన్ అభ్యర్థిగా ప్రకటించారు. ఆమెకు మొత్తం ఏడుగురు కౌన్సిలర్లు మద్దతు తెలిపారు. మరోవైపు కాంగ్రెస్ అభ్యర్థి చిన్నం సత్యంకు కూడా ఏడుగురు కౌన్సిలర్ల మద్దతు లభించింది. అయితే చిన్నం సత్యంను చైర్మన్‌గా ప్రకటించాలని ఎమ్మెల్యే పట్టుబడడంతో ఎన్నికల ప్రక్రియలో గందరగోళం నెలకొంది. దీంతో అధికారులు ఎన్నికలను వాయిదా వేయాల్సి వచ్చింది. ఎన్నిక వాయిదా పడటంతో కాంగ్రెస్ అభ్యర్థులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. అనంతరం బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. దీంతో స్వల్ప ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. ఆందోళన కారులపై పోలీసులు స్వల్పంగా లాఠీచార్జీ చేయడం జరిగింది.




ఖానాపూర్ మున్సి పాలిటీ

MAULANA AZAD NATIONAL URDU UNIVERSITY
(భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ అధీనంలోని ఒక కేంద్రీయ విశ్వ విద్యాలయం)
గచ్చిబౌలి, హైదరాబాద్-500032, తెలంగాణ రాష్ట్రం

ప్రవేశ ప్రకటన : 2026 - 27

2026-27 విద్యా సంవత్సరానికి ఈ యూనివర్శిటీ దాని హైదరాబాద్ మెయిన్ క్యాంపస్ మరియు సాటిలైట్ క్యాంపస్‌లు, కాలేజీస్ ఆఫ్ టీచర్ ఎడ్యుకేషన్ (CTEs) మరియు పాలిటెక్నిక్‌లచే ఆఫర్ చేయబడుతున్న రెగ్యులర్ మోడ్ Ph.D. పోస్ట్ గ్రాడ్యుయేట్, B.Tech, B.Ed, B.A, LL.B (Hons), LL.B మరియు PG డిప్లమా/అడ్వాన్స్‌డ్ డిప్లమా/సర్టిఫికెట్ ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి ఆన్‌లైన్ దరఖాస్తులు కోరబడుతున్నవి.

ఆన్‌లైన్ దరఖాస్తుల దాఖలుకు చివరి తేది

27.04.2026 ప్రవేశ పరీక్ష ద్వారా అడ్మిషన్‌లు

- Ph.D. ప్రోగ్రామ్‌లు: ఉర్దూ, అరబిక్, ఇంగ్లీష్, హిందీ, పర్షియన్, ట్రాన్సలేషన్ స్టడీస్, ఉమెన్ స్టడీస్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, పొలిటికల్ సైన్స్, సోషల్ వర్క్, ఇస్లామిక్ స్టడీస్, హిస్టరీ, ఎకనామిక్స్, సోషియాలజీ, డెక్కన్ స్టడీస్, ఎడ్యుకేషన్, జర్నలిజం & మాస్ కమ్యూనికేషన్, మేనేజ్‌మెంట్, కామర్స్, మేథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జూవాలజీ, మెడికల్ ల్యాబరేటరీ టెక్నాలజీ (MLT) కంప్యూటర్ సైన్స్, ఉర్దూ కల్చర్ స్టడీస్, కంపేరిటివ్ లిటరేచర్, లా, సోషల్ ఇన్‌క్లూజర్, లాంగ్వేజ్ టీచింగ్ ఇన్ మదర్సా.
- PG ప్రోగ్రామ్‌లు: MBA, MCA, M.Tech (కంప్యూటర్ సైన్స్) M.Ed, మాస్టర్ ఆఫ్ లా (LLM), M.A. ఎడ్యుకేషన్.
- UG ప్రోగ్రామ్‌లు: B.Tech. (కంప్యూటర్ సైన్స్) B.Tech. CS (లేటరల్ ఎంట్రీ) B.Tech. సివిల్ ఇంజనీరింగ్ అండర్ (సెల్ఫ్ ఫైనాన్స్) రెగ్యులర్ మోడ్, LL.B, B.A., LL.B (Hons), B.Ed, B.Tech కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరింగ్, B.Tech ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, B.Tech ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, B.Tech సివిల్ ఇంజనీరింగ్.
- ప్రొఫెషనల్ డిప్లమోలు: డిప్లమో ఇన్-ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ (D.El.Ed.) పాలిటెక్నిక్-డిప్లమో ఇన్ ఇంజనీరింగ్-సివిల్, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్, మెకానికల్, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్ అండ్ ఎప్పరల్ టెక్నాలజీస్ అండ్ పాలిటెక్నిక్-డిప్లమో- ఇన్ ఇంజనీరింగ్ లేటరల్ ఎంట్రీ.

10.06.2026 మెరిట్ ప్రాతిపదిక ద్వారా ప్రవేశాలు

- పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌లు: M.A. ఇన్ ఉర్దూ, ఇంగ్లీష్, హిందీ, అరబిక్, పర్షియన్, ట్రాన్సలేషన్ స్టడీస్, ఉమెన్ స్టడీస్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, పొలిటికల్ సైన్స్, ఇస్లామిక్ స్టడీస్, హిస్టరీ, ఎకనామిక్స్, సోషియాలజీ, MSW (సోషల్ వర్క్) జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్, M.A. JMC (లేటరల్ ఎంట్రీ) M.Com. M.Sc. (మేథమెటిక్స్), M.Sc. (ఫిజిక్స్) M.Sc. (కెమిస్ట్రీ) M.Sc. (బోటనీ) M.Sc. జువాలజీ, M.Sc. (ఇండస్ట్రియల్ కెమిస్ట్రీ), M.Sc. (బయోఇన్ఫర్మేటిక్స్) అండ్ PG డిప్లమో ఇన్ టీచింగ్ ఇంగ్లీష్ (PGDTE) ఫుల్‌టైమ్, M.A. ఫిల్మ్ మేకింగ్ (సెల్ఫ్ ఫైనాన్స్ మోడ్).
- PG డిప్లమో ప్రోగ్రామ్‌లు (పార్ట్-టైమ్): ఫంక్షనల్ ఉర్దూ, హిందీ అండ్ ట్రాన్సలేషన్ ప్రొఫెషనల్ అరబిక్ ట్రాన్సలేషన్, PG డిప్లమో ఇన్ ఆల్టర్నేటివ్ డిస్ప్యూట్ రిజల్యూషన్, అండ్ PG డిప్లమో ఇన్ సైబర్ లా అండ్ డిజిటల్ గవర్నన్స్.
- డిప్లమో ప్రోగ్రామ్‌లు (పార్ట్-టైమ్): ఉర్దూ, అరబిక్, పర్షియన్, పాష్తో, ఫ్రెంచ్, రష్యన్, ఇస్లామిక్ స్టడీస్, తెలుగు, టర్కిష్, క్యాలిగ్రఫీ, తహసీన్-ఎ-ఖుజల్, అడ్వాన్స్‌డు డిప్లమో ఇన్ పాష్తో, అడ్వాన్స్‌డు డిప్లమో ఇన్ ఫ్రెంచ్ & అడ్వాన్స్‌డు డిప్లమో ఇన్ తెలుగు.
- సర్టిఫికెట్ ప్రోగ్రామ్‌లు (పార్ట్-టైమ్): ప్రొఫిషియన్సీ ఇన్ అరబిక్, పర్షియన్, పాష్తో, ఫ్రెంచ్, రష్యన్, తెలుగు, కాశ్మీర్, టర్కిష్ & ఉర్దూ.
- సర్టిఫికెట్ ప్రోగ్రామ్‌లు ఇన్ ఫ్యాషన్ టెక్నాలజీ: హైదరాబాద్, కడప, వారణాసి & ఉర్దూ హాల్ హిమాయత్‌నగర్ హైదరాబాద్.
- డిప్లమో అండ్ అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్స్ ఇన్ ఫ్యాషన్ టెక్నాలజీ: హైదరాబాద్, కడప మరియు వారణాసి.
- డిప్లమో అండ్ అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్స్ ఇన్ ఇంటీరియర్ డిజైన్: హైదరాబాద్, కడప మరియు వారణాసి.
- సర్టిఫికెట్ కోర్స్ ఇన్ జ్యూయలరీ డిజైన్: హైదరాబాద్.

గమనిక: అభ్యర్థులు ఉర్దూ ఒక సబ్జెక్ట్‌గా/లాంగ్వేజ్ లేదా 10th/12th/గ్రాడ్యుయేషన్ లెవెల్‌లో మీడియంగా ఉత్తీర్ణత పొంది ఉండవలెను. లేదా MANUUచే ఆమోదింపబడిన మీడియం ఆఫ్ ఇనస్ట్రక్షన్‌గా ఉర్దూతో సమానమైన మదర్సా కోర్సులు. లాంగ్వేజ్ కోర్సులు తప్ప అన్ని ప్రోగ్రామ్‌లు ఉర్దూ మీడియంలో ఆఫర్ చేయబడును.

ఇతరత్రా పేర్కొంటే తప్ప అన్ని ప్రోగ్రామ్‌లకు అడ్మిషన్‌లు MANUU క్యాంపస్ హైదరాబాద్ వద్ద ఆఫర్ ఉర్దూ మీడియంలో చేయబడును.

1. లక్నో క్యాంపస్: MA ఇన్ ఉర్దూ, ఇంగ్లీష్, అరబిక్, హిందీ & పర్షియన్ అండ్ Ph.D ఇన్ ఇంగ్లీష్, ఉర్దూ, అరబిక్ & పర్షియన్.
2. శ్రీనగర్ (బద్గామ్) క్యాంపస్: MA ఇన్ ఎకానమిక్స్, ఇస్లామిక్ స్టడీస్, ఉమెన్ స్టడీస్, ఉర్దూ, పర్షియన్, అరబిక్ & ఇంగ్లీష్, Ph.D ఇన్ ఉర్దూ, ఇంగ్లీష్, ఇస్లామిక్ స్టడీస్, ఎకానమిక్స్ & పర్షియన్.
3. భోపాల్ (MP) వద్ద కాలేజీస్ ఆఫ్ టీచర్ ఎడ్యుకేషన్: B.Ed., M.Ed., అండ్ Ph.D ఇన్ ఎడ్యుకేషన్.
4. దర్భాంగా (బీహార్) వద్ద కాలేజీస్ ఆఫ్ టీచర్ ఎడ్యుకేషన్: B.Ed., M.Ed., LLM అండ్ Ph.D ఇన్ ఎడ్యుకేషన్.
5. శ్రీనగర్ (J&K) అండ్ వారణాసి క్యాంపస్ (UP) వద్ద కాలేజీస్ ఆఫ్ టీచర్ ఎడ్యుకేషన్: M.A ఎడ్యుకేషన్.
6. అసన్‌సోల్ (WB) సంభాల్ (UP), Nuh (హర్యాణా) బీదర్ (KS) అండ్ శంభాజీనగర్ (ఔరంగాబాద్ MS): B.Ed.
7. డిప్లమో ఇన్ ఇంజనీరింగ్ ప్రోగ్రామ్‌లు: డిప్లమో ఇన్ సివిల్ ఇంజనీరింగ్, డిప్లమో ఇన్ కంప్యూటర్ సైన్సెస్ & ఇంజనీరింగ్, డిప్లమో ఇన్ ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (దర్భాంగా, బీహార్ అండ్ బెంగళూరు, కర్నాటక వద్ద) డిప్లమో ఇన్ సివిల్ ఇంజనీరింగ్, డిప్లమో ఇన్ మెకానికల్ ఇంజనీరింగ్, డిప్లమో ఇన్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, డిప్లమో ఇన్ అప్పరల్ టెక్నాలజీస్ (కడప, ఆంధ్రప్రదేశ్ వద్ద) డిప్లమో ఇన్ సివిల్ ఇంజనీరింగ్, డిప్లమో ఇన్ మెకానికల్ ఇంజనీరింగ్, డిప్లమో ఇన్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, డిప్లమో ఇన్ ఆటోమొబైల్ ఇంజనీరింగ్ (కటక్ ఒడిషా వద్ద)


దరఖాస్తులు ఆన్‌లైన్ మాత్రమే అంగీకరించబడతాయి. ఇ-ప్రోస్పెక్టస్ మరియు ఆన్‌లైన్ దరఖాస్తు ఫారమ్‌లు యూనివర్శిటీ వెబ్‌సైట్ https://manuu.edu.in/Regular-Admissions పై దాఖలు యొక్క చివరి తేదీ వరకు అందుబాటులో ఉంటాయి. తదుపరి వివరాలకు లేదా ఏవైనా స్పష్టతలకు దయచేసి admissionsregular@manuu.edu.in కు ఇ-మెయిల్ చేయండి. సాధారణ విచారణలకు అడ్మిషన్ హెల్ప్‌డెస్క్: 040-23006612 EXTN - 1801 సంప్రదించండి.

SC/ST/OBC/PwD/EWS అభ్యర్థులకు వివిధ ప్రోగ్రామ్‌లలోకి ప్రవేశానికి రిజర్వేషన్, భారత ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉంటాయి. పరిమిత వసతి గృహ సౌకర్యం అందుబాటులో ఉంటుంది.

గమనిక: MANUUచే ఆఫర్ చేయబడుతున్న 4YUG & ITEP ప్రోగ్రామ్‌లలోకి ప్రవేశం, కామన్ యూనివర్శిటీ ఎంట్రన్స్ టెస్ట్ (CUET-2026) ద్వారా మరియు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీచే నిర్వర్తించబడే, నేషనల్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (NCET-2026) ద్వారా ఉంటుంది.

05వ ఏప్రిల్, 2026 — www.manuu.edu.in — రిజిస్ట్రార్, MANUU

# ఆర్టెమిస్ నుంచి భూమి ఫొటోలు పంపిన వ్యోమగాములు



**న్యూయార్క్, ఏప్రిల్ 4:** అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ (నాసా) ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆర్టెమిస్2 యాత్ర విజయవంతంగా సాగుతోంది. సుమారు 50 యేళ్ల తర్వాత తొలిసారిగా చంద్రుడి వైపు వెళుతున్న వ్యోమగాములు, అంతరిక్షం నుంచి మన భూమికి సం బంధించిన అద్భు తమైన చిత్రాలను పంపిం చారు.

ఓరియన్ క్యాప్సూ ల్ కిటికీ నుంచి కమాం డర్ రీడ్ వైస్‌మన్ ఈ ఫొటోలను తీశారు. నాసా విడుదల చేసిన చిత్రాలలో ఓరియన్ క్యాప్సూల్ కిటికీ నుంచి వంపు తిరిగిన భూమి అంచు స్పష్టంగా కనిపిం చింది.

మరో చిత్రంలో తెల్లటి మేఘా లతో కప్పబడిన సముద్రాలు, ఆకుపచ్చని అరోరాతో మెరుస్తున్న పూర్తి భూగోళం అద్భుతంగా దర్శన మిచ్చింది. భూమిపై రాత్రి, పగలును వేరుచేసే టెర్మినేటర్ లైన్‌ను కూడా ఒక ఫొటోలో బంధించారు. ఈ భూమ్మీద మేల్కొని ఉన్నా, నిద్రిస్తున్నా మనమందరం కలిసి ఈ గ్రహంపైనే ఉన్నామని నాసా ఒక ఫొటోకు క్యాప్షన్ ఇచ్చింది. శుక్రవారం నాటికి వ్యోమ గాములు భూమి నుంచి 1.80 లక్షల కిలోమీటర్ల దూరం ప్రయాణించారు. చంద్రుడి సమీప కక్ష్యకు చేరేందుకు మరో 2.40 లక్షల కిలోమీటర్లు ప్రయాణించాల్సి ఉంది. సోమవారం నాటికి వీరు తమ గమ్యస్థానానికి చేరుకుంటారని అంచనా. ఈ యాత్రలో ముగ్గురు అమెరికన్లు, ఒక కెనడియన్ ఉన్నారు. వీరు చంద్రుడిపై దిగకుండా, దాని చుట్టూ ప్రదక్షిణ చేసి తిరిగి భూమికి రానున్నారు.

1972లో అపోలో17 తర్వాత చంద్రుడి వద్దకు మనుషులను తీసుకెళు తున్న తొలి యాత్ర ఇదే కావడం విశేషం. మిషన్ సజావుగా సాగుతోందని నాసా ఎక్స్ ప్లొరేషన్ సిస్టమ్స్ లీడర్ లకీషా హాకిన్స్ తెలిపారు.



గోల్కొండ జిల్లా బిజెపి ముఖ్యనాయకుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు టి.ఉమామహేంద్ర, వేదికపై కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి తదితరులు

## మహానగర పాలక సంస్థ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్ (గన్‌పౌండ్రి), ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** రాబోయే మహానగర పాలక సంస్థ ఎన్నికలు గొల్కొండ జిల్లా బిజెపి ముఖ్యనాయకులు, కార్యకర్తలు, అభిమానులు సిద్ధంగా ఉండాలి కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో గోల్కొండ జిల్లా బిజెపి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈసందర్బంగా ఆయన గోల్కొండజిల్లా బిజెపి నాయకులకు,ఎన్నికల సన్నద్ధతపై చర్చించారు. త్వరలో రాబోయే మహానగర పాలకసంస్థ ఎన్నికల నేపథ్యంలో జిల్లా నాయకులకు, ముఖ్య కార్యకర్తలకు, అభిమానులకు మార్గనిర్దేశం చేశారు. ముఖ్యంగా బూత్‌కమిటీల బలోపేతం,అన్ని బూత్ కమిటీల నియామకాన్ని తక్షణమే పూర్తి చేసి వాటిని ధ్రువీకరించాలన్నారు. ఓటర్ల జాబితా సవరణ, స్పెషల్ సమ్మరీ రివిజన్‌పై ప్రత్యేకదృష్టిపెట్టి, కొత్త ఓటర్ల నమోదు చేయించాలన్నారు. బూత్‌స్థాయి కార్యకర్తలకు రెండు రోజుల శిక్షణ తరగతులు నిర్వహించాలని సూచించారు. అంతేకాకుండా ఈ నెల 5న బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి, 6న బిజెపి అవిర్భావ దినోత్సవాలు, 14న బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అన్ని వర్గాల ప్రజలతో కలిసి వేడుకలను నిర్వహించాలన్నారు.

## ఎప్‌సెట్‌కు 2.89 లక్షల దరఖాస్తులు

### బాలికలు 1.54 లక్షలు.. బాలురు 1.35 లక్షల మంది దరఖాస్తు

### అపరాధ రుసుంతో మే 2 వరకు అవకాశం

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో 2026-27 విద్యా సంవత్సరానికి ఇంజనీరింగ్ కోర్సుల్లో చేరేందుకు నిర్వహించే ఈఏపి(ఎ) సెట్-2026కి సంబంధించిన దరఖాస్తు గడువు శనివారం(ఏప్రిల్ 4)తో ముగిసింది. అపరాధ రుసుంతో మే 2 వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉందని ఎప్ సెట్-2026 కన్వీనర్ ప్రొఫెసర్ విజయకుమార్ రెడ్డి తెలిపారు. శనివారం సాయంత్రం 5 గంటల వరకు 2,89,974 దరకాస్తులు వచ్చినట్టు తెలిపారు. అందులో 1,54,667 దరఖాస్తులు బాలికలు చేయగా.. 1,35,307 దరఖాస్తులు బాలుర నుంచి వచ్చినట్టు తెలిపారు. ఇంజనీరింగ్‌కి 2,03,167 దరఖాస్తులు రాగా, అగ్రికల్చర్, ఫార్మసీకి 86,523 దరఖాస్తులు వచ్చాయి. రెండింటికి కలిపి 284 దరఖాస్తులు వచ్చాయి. ఇంజనీరింగ్‌కి 88,256 మంది బాలికలు దరఖాస్తు చేసుకోగా.. 1,14,911 మంది బాలుర దరఖాస్తు చేశారు. అగ్రికల్చర్, ఫార్మసీకి 66,238 మంది బాలికలు, 20,285 మంది బాలురు దరఖాస్తు చేశారు. ఫిబ్రవరి 14న నోటిఫికేషన్ జారీ చేయగా.. ఫిబ్రవరి 19 నుంచి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరించడం ప్రారంభించారు. అపరాధ రుసుం రూ. 10వేలతో మే 2 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. పరీక్ష ఫీజు ఎస్సీ, ఎస్టీ, పీహెచ్ అభ్యర్థులకు రూ. 500 కాగా.. ఇతరులకు రూ. 900గా నిర్ణయించారు. రెండు పరీక్షలకు హాజరయ్యే ఎస్సీ, ఎస్టీ, పీహెచ్ అభ్యర్థులకు రూ. 1000 కాగా, ఇతరులకు రూ. 1800గా నిర్ణయించారు. ఎటువంటి అపరాధ రుసుం లేకుండా ఏప్రిల్ 4 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. రూ. 250 అపరాధ రుసుంతో ఏప్రిల్ 10 వరకు, రూ. 500తో ఏప్రిల్ 15 వరకు, రూ. 2500తో ఏప్రిల్ 20 వరకు, రూ. 5000 అపరాధ రుసుంతో ఏప్రిల్ 24 వరకు స్వీకరించనుండగా.. అపరాధ రుసుం రూ. 10వేలతో మే 2 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నారు. అగ్రికల్చర్ పరీక్షలను మే 4, 5 తేదిల్లో నిర్వహించనుండగా.. మే 9 నుంచి 11 వరకు ఇంజనీరింగ్ పరీక్షలను నిర్వహించనున్నారు.

## ట్రాఫిక్ ట్రైనీ సూపర్‌వైజర్లు, ట్రైనీ మెకానికల్ సూపర్‌వైజర్ల పోస్టుల రాత పరీక్షల కీ విడుదల

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** ఆర్టీసీలో ట్రాఫిక్ ట్రైనీ సూపర్‌వైజర్లు, ట్రైనీ మెకానికల్ సూపర్‌వైజర్ల పోస్టుల భర్తీకి గత నెల 29వ తేదీన జరి గిన రాత పరీక్షలకు సంబంధించి ప్రాథమిక కీ శనివారం విడుదలయ్యింది. ఈ మేరకు పోలీసు నియామక మండలి ఛైర్మన్ శ్రీనివాసరావు ఒక ప్రక టన విడుదల చేశారు. ఈ కీ శనివారం సాయంత్రం ఐదు గంటల నుంచి పోలీసు వెబ్‌సైట్‌లో అందుబాటులో వుంచారు. కీపై ఎవరికైనా అభ్యంత రాలు వుంటే ప్రతీ ప్రశ్నకు విడివిడిగా సరైన ఆధారాలతో ఏప్రిల్ ఏడవ తేదీ సాయంత్రం ఐదు గంటలలోపు పోలీసు వెబ్‌సైట్ ద్వారా సమర్పించాల ని నియామక మండలి ఛైర్మన్ కోరారు. అయితే ప్రతీ అభ్యంతరానికి అభ్యర్థులు 500 రూపాయల రుసుమును చెల్లించాలని, ఇందులో సరైనవి అయితే ఈ మొత్తాన్ని తిరిగి చెల్లించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## లైసెన్స్‌లేని సెక్యూరిటీ ఏజెన్సీపై కేసులు నమోదు

### నిఘా విభాగం అదనపుడిజి తనిఖీలో వెలుగుచూసిన అక్రమాలు

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో లైసెన్స్‌లు లేకుండా కొనసాగుతున్న సెక్యూరిటీ ఏజెన్సీలపై నిఘా విభాగం మరోసారి కొరడా ఝుళి పించింది. సెక్యూరిటీ ఏజెన్సీలు నిర్వహించే వ్యక్తులు కచ్చితంగా పోలీసుల నుంచి లైసెన్స్‌లు పొందడంతో పాటు నియమ నిబంధనలు పాటించాల ని నిఘా విభాగం రెండు నెలల క్రితం ఆదేశాలు జారీ చేయడం తెలిసిందే. ఈ క్రమంలో శనివారం నాడు నిఘా విభాగం అధిపతి విజయ్ కుమార్, ఇతర అధికారులు కాచిగూడలో గల క్రిష్ సెక్యూరిటీ ఫోర్స్, ఫైర్ ఫైటింగ్ విజిలెన్స్ సంస్థను ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిఘా విభాగం అధికారుల వెంట కాచిగూడ పోలీసులు కూడా వున్నారు. ఈ సందర్భంగా సదరు సంస్థకు ఎలాంటి లైసెన్స్ లేదని పోలీసులు గుర్తించారు. నిబంధనలు పాటించకుండానే కార్యాలయాన్ని నిర్వహిస్తున్నట్లు, సెక్యూరిటీ గార్డులను నియమించుకుని, వారిని ఆయా కంపెనీలలో ఉద్యోగులుగా పంపుతున్న ట్లు తేలడంతో సదరు సంస్థపై బిఎన్ఎస్ సెక్షన్ 223 (ఎ), పిఎస్ఏఆర్ చట్టం 2005లోని సెక్షన్ 20 కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ని ఘా విభాగం అధిపతి విజయ్‌కుమార్ మాట్లాడుతూ సెక్యూరిటీ ఏజెన్సీలు నిర్వహించే సంస్థలు కచ్చితంగా నియమ నిబంధనలు పాటించాల్సిందేనని లేనిపక్షంలో కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు. నిబంధనలు పాటించని సంస్థల నిర్వాహకులకు ఏడాది జైలు శిక్షతో పాటు 25 వేల రూపాయల జరిమానా విధిస్తామని ఆయన తెలిపారు.

## ఎస్సీ, ఎస్టీ నిధులు రూ.276 కోట్లు వెనక్కి

### వివరణ ఇవ్వాలన్న కేంద్ర గిరిజన మంత్రిత్వ శాఖ

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** రాష్ట్ర అధికారుల ఉదాశీనవైఖరి కారణంగా కేంద్రం నుండి వచ్చిన ఎస్సీ, ఎస్టీ సంక్షేమ నిధులు తిరిగి వెనక్కి వెళ్లిపోయాయి. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద కేంద్రం రూ.276 కోట్లను కేంద్ర గిరిజన మంత్రిత్వ శాఖ విడుదల చేసింది. నిర్దేశిత గడువులోపుగా మ్యాచింగ్ గ్రాంట్‌గా రాష్ట్ర వాటాగా జమ చేయాల్సి ఉంది. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా 25 శాతం మేర రూ.69 కోట్లు మార్చి 31లోపు అందించాల్సి ఉంది. అయితే ఈ నిధులు చెల్లించకపోవడంతో కేంద్రం విడుదల చేసిన సొమ్మును తిరిగి వాపసు తీసుకుంది. రాష్ట్ర వాటా నిధులు విడుదల చేయకపోవడం, అందుకు దారితీసిన పరిస్థితులపై వివరణ ఇవ్వాలని కేంద్ర గిరిజన మంత్రిత్వ శాఖ సీనియర్ కార్యదర్శి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కోరినట్టు తెలిసింది.

# చౌక దుకాణాల్లో సన్నబియ్యం లబ్ధిదారుల పడిగాపులు

### తెల్లవారకముందే దుకాణాల ముందు బారులు

### బయోమెట్రిక్‌తో ఇక్కట్లు.. ఈపాస్ సాఫ్ట్‌వేర్‌లో సాంకేతిక సమస్యలు

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** మూడు నెలల ఉచిత రేషన్ బియ్యం పంపిణీ ప్రక్రియ చౌకధరల దుకాణదారులకు సన్నబియ్యం లబ్ధిదారులకు కఠిన పరీక్షగా మారింది. ఈపోస్ సాఫ్టేర్ సాంకేతిక సమ్యలు, బయోమెట్రిక్ అప్‌డేట్ కాకపోవడంతో చౌక దుకాణాల వద్ద రెండు నిమిషాల్లో జరుగాల్సిన పంపిణీ ప్రక్రియ 18 నిమిషాలు కొనసాగుతుండటంతో గంటల తరబడి బారులు తీరి నిలుచొని తమ వంతు కోసం లబ్ధిదారులు వేచి చూస్తున్నారు.ప్రభుత్వం ఏప్రిల్,మే,జూన్ మాసాలకు చెందిన మూడు నెలల బియ్యం పంపిణీ ప్రక్రియ మొదలుపెట్టింది. పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో ప్రజల్లో అనిశ్చితి నెలకొంది. బియ్యం ఈ నెల 30 వరకు కొనసాగుతుందని అధికారులు స్పష్టం చేసినప్పటికీ పాలకులు లాక్‌డౌన్ లాంటిది ఏదైనా విధిస్తారేమో అని లబ్ధిదారుల్లో ఆందోళన నెలకొంది. ముందు వెళ్తేనే బియ్యం దొరుకు తాయి.. లేదంటే స్టాక్ అయిపోతుంది అన్న భయం కార్డుదారులను తెల్లవారుజాము నుంచే రేషన్ షాపుల ముందు బారులు తీరుతున్నారు. సాధారణంగా ఒక కార్డుదారుడికి రేషన్ పంపిణీ చేయడానికి ఒకటిన్నర నిమిషం సమయం సరిపోతుంది. ప్రస్తుతం సాంకేతిక చిక్కులతో ఒక్కో కార్డుకు కనీసం కనిష్ఠంగా పది నుంచి 13 నిమిషాల సమయం పడుతోంది. వేలిముద్రలు పడకపోయినా, సర్వర్‌లో సాంకేతిక బలహీనతలు తలెత్తినా సమయం 18 నిమిషాలకు పెరుగుతోంది. ఈ పోప్ యంత్రంతో అనుసంధానమైన వేయింగ్ మిషన్‌పై తూకం వేస్తారు. మొదటి నెల కోటా తూకం పూర్తై రసీదు వచ్చాక, మళ్లీ రెండో నెల కోసం బయోమెట్రిక్ వేయాలి, ఆపై మళ్లీ తూకం వేయాలి. ఇలా మూడుసార్లు చేయాల్సి వస్తోందనీ నిర్వహకులు వాపోతున్నారు.కోవిడ్ మహమ్మారి ప్రబలినపుడు కూడా మూడు నెలల బియ్యం పంపిణీ చేసినప్పుడు ప్రభుత్వం సాఫ్ట్‌వేర్ మార్పులు చేసి ఒకే బయోమెట్రిక్ అథెంటికేషన్‌తో పంపిణీని సులభతరం చేసింది. ప్రస్తుతం పంపిణీలో సాఫ్ట్వేర్ అప్డేట్ కాకపోవడంతో పాత పద్ధతినే అనుసరిస్తున్నారు. ప్రతి కార్డుదారు మూడు విడతల బియ్యం కోసం ఈపోస్ యంత్రంపై మూడు సార్లు వేలిముద్ర వేయాల్సి వస్తోంది. వేయింగ్ మిషన్‌పై మూడుసార్లు తూకం వేయడం అనివార్యమైంది. ఇప్పటికైనా సాఫ్ట్‌వేర్‌లో తగిన మార్పులు చేస్తే తప్ప ఈ రద్దీ తగ్గేలా కనిపించడం లేదని డీలర్లు అభిప్రాయపడు తున్నారు

# కుల గణనతో ఎవరికి లాభం?

### ఎస్సీ, ఎస్టీలతోపాటు ఒబిసిల వివరాలు సేకరించాలి

### రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్




అభివాదం చేస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యే శంకర్, వి.హనుమంతరావు, శ్రీనివాస్‌గౌడ్, చిరంజీవులు తదితరులు

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సెన్సెస్‌లో ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు మాత్రమే లెక్కిస్తుంది, మిగతా వారిని ఇతరులుగా చూపిస్తు న్నారు. ఇది ఓబీసీ లను అన్యాయానికి గురిచేయడమే అవుతుందని పలువురు వక్తలు అభిప్రాపడ్డారు. ఈమేరకు శనివారం హైదరాబాద్ ప్రెస్‌క్లబ్ మాజీ ఎంపి వి.హనుమంత్‌రావు అధ్యక్షతన జరిగిన రాజకీయపార్టీలు కుల సంఘాలు రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది దీనికి మాజీమంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్,షాద్‌నగగర్ ఎమ్మెల్యే ఓబీసీ రాష్ట్ర చైర్మన్ వీరపల్లి శంకర్, మాజీ ఐఏఎస్ చిరంజీవివులు బీసీ కుల సంఘాల నాయకులు జాజుల శ్రీనివాస్‌గౌడ్, విజెఆర్ నారాగౌని తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విహెచ్ మాట్లాడుతూ కర్ణాటక, పంజాబ్, బీహార్ రాష్ట్రాలలో ఆ ప్రభుత్వాలు బీసీ రిజర్వేషన్లు చేసినా దానికి చట్టబద్ధత లేదన్నారు. ఒక తమిళనాడు రాష్ట్రంలో మాత్రమే చట్టబద్ధత ఉందని రిజర్వేషన్లు అమలవుతున్నాయన్నారు. మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ దేశంలో ఎస్సీలకు, ఎస్టీలకు సెన్సెస్‌లో జనాభా లెక్కలు ఉన్నందున మాత్రమే వారికి రిజర్వేషన్లు అమలు అవుతున్నాయని బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలంటే వచ్చే ప్రధాన సమస్య సెన్సెస్‌లో బీసీల సరైన జనాభా లెక్కలు లేకపోవడం అన్నారు. మాజీ ఐఏఎస్ చిరంజీవులు మాట్లాడుతూ జనగణనలో కులగణన తప్పనిసరి చేయాలని పూర్తి డేటాను ప్రజలకు విడుదల చేయాలన్నారు. బీసీలకు తగిన రిజర్వేషన్లు కల్పించాలని రాజకీయ ప్రాతినిధ్యాన్ని పెంచాలన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ దేశంలో బిసి ప్రధాన మంత్రి ఉండి కూడా ప్రత్యేక ఓబీసీ మంత్రిత్వ శాఖను కేటాయించలేదని బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే ఉపయోగించుకుంటు న్నార న్నారు. జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వెంటనే సెన్సెస్‌లో ఎస్సీ, ఎస్టీ లతో పాటు బీసీలను కూడా లెక్కించాలని లేనిపక్షంలో దేశవ్యాప్తంగా ఉద్యమం చేపట్టాలని పిలుపునిచ్చారు.

# విద్యుత్ సరఫరా సంస్థ విలీన వివాదం

### అనుకూలంగా, వ్యతిరేకంగా హైకోర్టులో పిటిషన్లు

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఏకైక సిరిసిల్ల జిల్లా సహకార విద్యుత్ సరఫరా సంఘం (సెస్) వివాదం హైకోర్టుకు చేరింది. విద్యుత్ సరఫరా సంఘం లైసెన్స్ రెన్యూవల్ కాకపోవడంతో ఆ సంస్థ కార్యకలాపాలను ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎన్పీడీసీఎల్) స్వాధీనం చేసుకుంది. 56 యేళ్ల చరిత్రలో తొలిసారి సంఘం కార్యకలాపాలు ఎన్పీడీసీఎల్ పరిధిలో జరుగుతున్నాయి. ఆ సంస్థ అధికారులు మూడు రోజులుగా విద్యుత్ సరఫరా సంఘం కార్యాలయంలో సమీక్ష చేసి దాని నిర్వాహణ ఇక నుంచి ఎలా ఉండబోతోందన్న విషయాలపై దిశానిర్దేశం చేశారు. విద్యుత్ సరఫరా, బకాయిలు, ఇతర సమస్యలపై ఆఫీసర్లతో చర్చించారు.

వినియోగదారులకు ఎలాంటి నష్టం జరుగకుండా సంఘం నిర్వహణ ఉండాలని సూచనలు చేశారు. ఈ క్రమంలో పూర్తిగా ఎన్పీడీసీఎల్‌లో విలీనం చేయాలంటూ పౌర సంక్షేమ సమితి హైకోర్టులో పిటిషన్ వేసింది. ఈ పిటిషన్ ఈ నెల 6న విచారించే అవకాశం ఉంది. మరో వైపు విద్యుత్ సరఫరా సంఘం పాలకమండలి కొనసాగుతుండగానే సంస్థ నిర్వహణ బాధ్యతలను ఎన్పీడీసీఎల్ తీసుకోవడాన్ని సవాల్ చేస్తూ రెండు రోజుల్లో హైకోర్టు ఆశ్రయించేందుకు సమాయత్తం అవుతోంది. కాగా విద్యుత్ సరఫరా సంఘాన్ని పూర్తిగా ఎన్పీడీసీఎల్‌లో విలీనం చేయాలంటూ దాని పరిధిలోని ఒకరు వినియోగదారుడు గత నెల 31న హైకోర్టులో పిటిషన్ వేశారు.

సంఘంలో జరిగిన అవినీతి, అక్రమాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఆడిట్ లెక్కల ప్రకారం 2014-22 కాలానికి సంబంధించి సంఘానికి 94.99 కోట్ల నష్టం వాటిల్లిందని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇందులో కేటగిరి 3 కింద వసూలు చేయాల్సిన బిల్లులను కేటగిరి 2 కింద వసూలు చేయడం వల్ల రూ.3.41 కోట్ల నష్టం రాగా, కనెక్షన్లు సక్రమంగా ఇవ్వకపోవడం వల్ల రూ.22.16 కోట్లు, ఎల్టీ టారిఫ్ కింద తప్పు బిల్లింగ్ కారణంగా రూ.23.77 కోట్ల నష్టం వాటిల్లినట్లు పేర్కొ న్నారు.

విద్యుత్ కొనుగోలుకు సంబం ధించి ఎన్పీడీసీఎల్‌కు 2026 నాటికి రూ.900 కోట్లకు బకాయిలు చేరుకున్నాయన్నారు. సంఘం రెవెన్యూ రిపోర్ట్-2025 నాటికి ఆర్థిక పరిస్థితి పూర్తిగా కుప్పకూలిందని, 2026-27 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీపైనే ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడిందని పిటిషనర్ పేర్కొన్నాడు.

మరోపక్క సంఘాన్ని స్వతంత్ర సంస్థగా పాలక మండలి ఆధ్వర్యంలోనే కార్యకలాపాలు కొనసాగేలా చూడాలని, లైసెన్స్‌ను రెన్యూవల్ చేయాలంటూ పాలక మండలి రెండు రోజుల్లో హైకోర్టును ఆశ్రయించనున్నట్లు తెలుస్తోంది.

# జోయాలుక్కాస్ పంజాగుట్టలో 'బ్రిలియన్స్ డైమండ్ జ్యుయెలరీ షో'

### సంస్థ సిఎండి డాక్టర్ జోయ్‌అలుక్కాస్‌చే ప్రారంభం




**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** వరల్డ్ ఫేవరెట్ జ్యుయెలర్, జోయాలుక్కాస్ వారి పంజాగుట్ట షోరూంలో శనివారం నుండి బ్రిలియన్స్ డైమండ్ జ్యుయెలరీ షోను ప్రారంభించింది. హైదరాబాద్‌ను అబ్బురపరచడానికి జోయాలుక్కాస్ సిద్ధ మైంది. డైమండ్ ఆభరణాలలో నైపుణ్యం, సొగసు, వినూత్నతకు మరపు రాని వేడుకగా మారింది. ప్రముఖ బ్రైడల్ సెట్ల నుండి సమకాలీన దైనందిన మెరుపు వరకు, ఈ ప్రదర్శనలో శాశ్వత సంప్రదాయాన్ని ఆధునిక సౌందర్యంతో మేళవించే ఆభరణాలు ఉన్నాయి. ప్రతి డిజైన్ ఒక కళాఖండం, ఇది ప్రదర్శనలో పరిమిత కాలానికి మాత్రమే అందుబాటులో ఉంటుంది. జోయాలుక్కాస్ గ్రూప్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జోయ్ అలుక్కాస్ మాట్లాడుతూ.. "బ్రిలియన్స్ డైమండ్ జ్యుయెల్లరీషో అనేది వజ్రాల శాశ్వత ఆకర్షణకు, ఆభరణాల రూప కల్పనలో పరిపూర్ణత పట్ల మాకున్న అభిరుచికి నిదర్శన మన్నారు. తమ ప్రయా ణంలో హైదరాబాద్ ఒక ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉందన్నారు. పండుగ సీజన్‌లో జరిగే ఈ ప్రదర్శన వినియోగదారులకు అందం, వ్యక్తిత్వం అత్యుత్తమ నైపుణ్యాన్ని ప్రతిబింబించే డిజైన్‌లను ఎంచుకోవడానికి ఒక ప్రత్యేక అవకాశాన్ని అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా వినియో గదారులు ప్రదర్శన కాలంలో .. రూ. 1 లక్ష.. అంతకంటే ఎక్కువ విలువైన డైమండ్ జ్యువెల్లరీ కొనుగోలుపై ఉచిత బంగారు నాణెం పొందుతారని, ఇది షాపింగ్ అనుభవానికి మరింత మెరుపును జోడిస్తుంద న్నారు. ఈ బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో పంజాగుట్ట షోరూమ్‌లో మాత్రమే ఈ నెల 19 వరకు నిర్వహించ బడుతుందని తెలిపారు. విలాసానికి, ప్రేమకు శాశ్వతమైన అందానికి చిహ్నంగా నిలిచే ఈ అద్భుతమైన వజ్రాల ప్రపంచాన్ని సందర్శిం చాలని అందరినీ ఆహ్వానిస్తున్నామని తెలిపారు.

# ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలకు సిఎం బ్రాండ్‌అంబాసిడర్!

### కార్పొరేట్ పక్షపాత ముఖ్యమంత్రికి బుద్ధిచెబుతాం

### ఎబివిపి రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలకు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారని అఖిల భారత విద్యార్థి పరిషత్(ఏబీవీపీ) రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు మండిపడ్డారు. కార్పొరేట్ పక్షపాత ముఖ్యమంత్రికి విద్యార్థి సమాజంతో కలిసి బుద్ధి చెబుతామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం ఒక ప్రైవేట్ పాఠశాల ప్రారంభోత్సవంలో చేసిన వ్యాఖ్యలు చూస్తుంటే రాష్ట్రంలోని కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలకు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారా అన్న అనుమానం కలుగుతుందన్నారు. ఒకవైపు రాష్ట్రంలోని ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్ మాఫియా విద్యార్థుల తల్లితండ్రుల రక్త మాంసాలను పీల్చి పిప్పి చేస్తున్నాయని తల్లి తండ్రులు, విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తుంటే... ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులు చాలా తక్కువగా ఉంటాయని సాక్షాత్తూ ముఖ్యమంత్రి వ్యాఖ్యానించడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. వివిధ రకాల ఫౌండేషన్, యాక్టివిటీస్ పేరుతో ఆకర్షణీయమైన పేర్లతో నర్సరీ చదివే విద్యార్థులకే రూ.2 నుంచి రూ.3 లక్షల ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులను నిలువు దోపిడీ చేస్తున్న కార్పొరేట్ మాఫియా ముఖ్యమంత్రి కళ్లకు కనపడట్లేదా అని ప్రశ్నించారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థలోని లోపాలపై మాట్లాడిన ముఖ్యమంత్రి తనే రాష్ట్ర ముఖ్యమంత్రి అనే విషయాన్ని మర్చిపోయినట్టు ఉన్నార న్నారు. ఏనాడైనా ముఖ్యమంత్రి ప్రభుత్వ పాఠశాలల్ని సందర్శించిన సందర్భాలు ఉన్నాయా అని, పేద పిల్లల చదువులపై ముఖ్యమంత్రికి శ్రద్ధ ఉందా అని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాటలు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీకి రెడ్ కార్పెట్ పరిచే విధంగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రైవేటు, కార్పొరేట్ సంస్థలతో చేతులు కలిపి ప్రభుత్వ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నాడని ఎద్దేవా చేశారు. తల్లిదండ్రులు, విద్యార్థులు ముఖ్యమంత్రి తీరును గమనిస్తున్నా రని, రాబోయే కాలంలో కర్రు కాల్చి వాత పెట్టడం ఖాయమన్నారు. రేవంత్ రెడ్డికి ఏ మాత్రం ముఖ్యమంత్రిగా కొనసాగే అర్హత లేదని, వెంటనే రాజీనామా చేయాలని రాంబాబు డిమాండ్ చేశారు.

## జగ్జీవన్‌రామ్ ఆశయాలు అందరికి ఆదర్శం

### పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, ఏప్రిల్ 4,ప్రభాతవార్త:** బాబూ జగ్జీవన్‌రామ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ పిలుపు నిచ్చారు. బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి ఆదివారం జరుగుతున్న సందర్భం గా ఆయనకు నివా ళులు అర్పిస్తూ పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ ఒక ప్రకటన విడుదల చేశారు. సామాజిక న్యాయానికి ప్రతీకగా నిలిచిన మహానేత బాబూ జగ్జీవన్‌రామ్ అని అభివర్ణించారు. మాజీ ఉపప్రధాన మంత్రి బాబూ జగ్జీవన్‌రామ్ అణగారినవర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమనీ కొనియాడారు. సమాన త్వం, న్యాయం, సామాజిక సాధికారత కోసం ఆయన చూపిన మార్గం అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు స్ఫూర్తిగా తీసుకుని సమాజంలో సమాన అవకాశాలు కల్పించేందుకు మనమంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## దేశంలో భ్రష్టుపట్టిన రాజకీయ వ్యవస్థ

### అవినీతికి వ్యతిరేకంగా ప్రజాపోరాటాలు నిర్వహించాలి

### సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ కె.నారాయణ

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** దేశంలో రాజకీయ వ్యవస్థ పూర్తిగా భ్రష్టు పట్టిపోయి, అవినీతి మయమైందని సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ కె నారాయణ అన్నారు. అవినీతికి వ్యతిరేకంగా ప్రజా పోరాటాలు నిర్వహించాల్సిన అవసరముందని, లేకపోతే ప్రజాస్వామ్యానికే ప్రమాదం ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంటింటికి సిపిఐ కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో శనివారం హిమాయత్‌నగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో నారాయణ పాల్గొన్నారు. కార్యకర్తలను ఉద్దేశించి డాక్టర్ నారాయణ మాట్లాడుతూ .. రాజకీయ అవినీతిని ప్రజలకు వివరించడం ద్వారా వారిని ప్రజా ఉద్యమాల వైపు ముందుకు నడిపించేందుకు ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఇటువంటి ఉద్యమాలను నిర్వహించేందుకు కావాల్సిన వనరులను కూడా ఇందులో భాగంగా ప్రజల నుంచే సేకరిస్తున్నామని తెలిపారు. దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు అన్ని విధాలుగా భయాందోళనలకు గురువుతున్నారని, ఈ నేపథ్యంలో ఇతర రాజకీయ పార్టీలకు విరాళాలు ఇచ్చేందుకు సైతం వెనకాడుతున్న తరుణంలో ప్రజల నుంచే విరాళాలను సేకరించడంతో పాటు దేశంలో నెలకొన్న సమస్యలను ప్రజలకు వివరిస్తున్నామని నారాయణ తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ.టి.నరసింహా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్.ఛాయాదేవి, సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి బి.స్టాలిన్, సహాయ కార్యదర్శి కమతం యాదగిరి, ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు యూసుఫ్, నాయకులు బి.వెంకటేశం, ఎం.నర్సింహా, చంద్రమోళి, ఎఐవైఎఫ్ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు ఎన్.శ్రీకాంత్, సిపిఐజిల్లా కౌన్సిల్ సభ్యులు చెట్టుకింద శ్రీనివాస్, అటుకుల రాజు ,లక్షి ్మ, మదన్ సింగ్, కిష్టమ్మ కళ్యాణ్ అనిల్, సుశాంత్ మనోజ్, భాను పాల్గొన్నారు.

## మదర్ డెయిరీ గట్టెక్కేందుకు యత్నం

### ఎన్‌డిడిబి టేకోవర్‌పై చర్చలు ముమ్మరం

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** తీవ్ర ఆర్థిక సంక్షేభంలో కొట్టు మిట్టాడుతున్న మదర్ డెయిరీని (నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల పరస్పర సహాయ సహకార యూనియన్ లిమిటెడ్) గట్టెక్కించేందుకు తీవ్ర స్థాయిలో ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఉద్యోగులకు వేతన బకాయిలు, బ్యాంకులకు, ఇతర సంస్థలకు అప్పులతో పాటు, పాల యజమానులకు బకాయిలు పడి తీవ్ర ఆర్థిక సంక్షేభంలో ఇప్పటికే డెయిరీ కొట్టుమిట్టాడుతోంది. ఈ సంక్షోభం నుండి గట్టెక్కించేందుకు డెయిరీ పాలకవర్గం బకాయిలను చెల్లింపులు చేసేందుకు అవసరమైన ఆర్థిక సాయంతో పాటు, మనుగడ సాగించేందుకు జాతీయ పాడిపరిశ్రమాభివృద్ధి సంస్థ (ఎన్‌డీడీబీ)కు టేకోవర్ చేసే దిశగా ముమ్మరంగా చర్చలు సాగుతున్నాయి. మదర్ డెయిరీ సేకరించిన పాలను జాతీయ స్థాయిలో ప్రతిష్ఠాత్మకమైన ఎన్‌డీడీబీకి అప్పగించడం ద్వారా వాటిని ఉత్పత్తి చేయడమే గాక హైదరాబాద్, పరిసర ప్రాంతాల్లో పాల విక్రయం, పాల ఉత్పత్తుల మార్కెటింగ్ హక్కులను అప్పగించాలనే నిర్ణయం పాలకవర్గం తీసుకుంది. ఈ మేరకు పలు దఫాలు ఎన్‌డీడీబీ ఛైర్మన్, ఢిల్లీ మదర్ డెయిరీ ఛైర్మన్లతో పాలకవర్గం చర్చించింది. అయితే ప్రాథమికం గా ఎన్‌డీడీబీ ఉన్నతాధికారులు మదర్ డెయిరీతో ఒప్పందాలకు సానుకూలంగా స్పందించినప్పటికీ, ఆర్థిక అంశాలతో పాటు ఆ సంస్థ ఆస్తుల విషయంలో సాంకేతిక అంశాలపై రాష్ట్ర ప్రభుత్వంతో ఎంవోయూ, ఎన్వోసీ కోరుతున్నట్లు తెలుస్తోంది.

## థర్మల్ కరెంట్ 52,499 మిలియన్ యూనిట్ల కొనుగోలు

### జల విద్యుత్తు 3,826.74 మిలియన్ యూనిట్లు

### 2026-27 ఆర్థికానికి విద్యుత్ నియంత్రణ కమిషన్ ఆమోదం

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** తెలంగాణలోని థర్మల్ ప్లాంట్ల నుండి 52,499.03 మిలియన్ యూనిట్ల విద్యుత్తు కొనుగోలుకు రాష్ట్ర సంస్థలకు తెలంగాణ విద్యుత్తు నియంత్రణ కమిషన్ ఆమోదం తెలిపింది. ఇందులో 25,885.40 మిలియన్ యూనిట్ల విద్యుత్తును యాదాద్రి థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం నుంచి సేకరించనుంది. అలాగే వీటితో పాటు, రాష్ట్రంలోని జల విద్యుత్తు కేంద్రాల నుంచి 2026-27 ఆర్థిక సంవత్సరంలో 3,826.74 మిలియన్ యూనిట్ల విద్యుత్తును పొందేందుకు నియంత్రణ అనుమతించింది. ఇందులో నాగార్జునసాగర్ జల విద్యుత్ కేంద్రం నుంచి 1,441.31 మిలియన్ యూనిట్లు, శ్రీశైలం పవర్ ప్రాజెక్టు నుంచి 1,481.47 మిలియన్ యూనిట్లు, దిగువ జూరాల రిజర్వాయర్‌కు సంబంధించిన విద్యుత్ ఉత్పత్తి కేంద్రం నుంచి 395.06 మిలియన్ యూనిట్లు, పులిచింతల విద్యుత్ కేంద్రం నుండి 197.53 మిలియన్ యూనిట్లు, పోచంపాడు విద్యుత్ కేంద్రం నుంచి 29.63 మిలియన్ యూనిట్లు, చిన్న హైడల్ ప్లాంట్ల నుంచి 74.07 మిలియన్ యూనిట్లు, పెద్దపల్లి మినీ హైడల్ ప్లాంట్ నుంచి 15.08 మిలియన్ యూనిట్లు, ఇంటర్ స్టేట్ వాటాగా జూరాల విద్యుత్ కేంద్రం నుంచి 192.59 మిలియన్ యూనిట్ల కరెంటు కొనుగోలుకు విద్యుత్ నియంత్రణ కమిషన్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది.

## కార్పొరేట్ విద్యకు బ్రాండ్ అంబాసిడర్‌గా సిఎం మారడం విచారకరం

### టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ ఎద్దేవా

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రే కార్పొరేట్ విద్యకు బ్రాండ్ అంబాసిడర్‌గా మారడం విచారకరమని టిఎస్ యుటిఎఫ్ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఎద్దేవా చేసింది. ఒక ప్రైవేటు గ్లోబల్ పాఠశాల ప్రారంభోత్సవానికి హాజరైన ముఖ్యమంత్రి ప్రభుత్వ పాఠశాలల పట్ల చేసిన వ్యాఖ్యలు ఆయనను కార్పొరేట్ విద్యా వ్యాపారానికి బ్రాండ్ అంబాసిడర్‌గా నిరూపిస్తున్నాయని సంఘం రాష్ట్ర అధ్యక్షులు చావ రవి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకట్ విమర్శించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో అభ్యసనా సామర్థ్యాలు దాదాపు ఒకేవిధంగా ఉన్నాయని అసర్, నాస్ వంటి సంస్థల సర్వేలలో తేటతెల్లమైందని, కానీ ఆ విషయాన్ని విస్మరించి కేవలం ప్రభుత్వ పాఠశాలల్లోనే అభ్యసనా సామర్థ్యాలు లోపించాయని సీఎం మాట్లాడటం ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేయడానికే దోహదం చేస్తాయన్నారు. ఒక ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కార్పొరేట్ వ్యాపారాన్ని సమర్థిస్తూ, అక్కడ ప్రైవేటు పాఠశాలలో కంటే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిపై ఖర్చు ఎక్కువగా అవుతున్నట్లు పేర్కొనటమంటే పరోక్షంగా ప్రైవేటీకరణను, కార్పొరేట్ వ్యవస్థను ప్రోత్సహించడంగానే భావించాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వ విద్యను కించపరిచేలా ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాష్ట్రంలో పర్యవేక్షణ అధికారులు లేరు, పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కొరత ఉంది, ఉపాధ్యాయుల అసమతుల్యత, ప్రాథమిక పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ లేకపోవడం వంటి అనేక లోపాలున్నాయన్నారు. వాటిని సరిదిద్దేందుకు ముఖ్యమంత్రి కృషి చేయకపోవడం శోచనీయమన్నారు. విద్యకు 15 శాతం నిధులను బడ్జెట్‌లో కేటాయిస్తామని వాగ్దానం చేసి.. అధికారంలోకి వచ్చిన తర్వాత మూడో విడత బడ్జెట్‌లో కూడా కేవలం 8.22 శాతం దాటలేదన్నారు.



## ప్రభుత్వ బడ్జెట్ తప్పులతడక

### 28 నెలల్లో రూ.3.47 లక్షల కోట్ల అప్పులు

### బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూర నర్సయ్యగౌడ్

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంట్లో జీరో, బయట హీరో కావాలనే ప్రయత్నంలో ఉన్నారని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. బూర నర్సయ్య గౌడ్ అన్నారు. శనివారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. సిఎం చేతల్లో జీరో..మాటల్లో, మూటల్లో మాత్రం హీరో అనే స్థాయికి వెళ్లిపోయారని అన్నారు. ఢిల్లీకి మూటలు, కాంగ్రెస్‌కు మూటలు, కేరళంకు మూటలు.. మొత్తానికి రాష్ట్రం బయట మాటలే ఎక్కువగా వినిపిస్తున్నాయి. మొత్తం పరిస్థితి చూస్తే పర్ఫార్మెన్స్ వీక్.. పబ్లిసిటీ పీక్ అనేలా ఉందన్నారు. రేవంత్ రెడ్డి పాలనను ఒక మాటలో చెప్పాలంటే 5డి పాలనగా ఉందన్నారు. అభివృద్ధిలో మాత్రం డీలా. ఒక సినిమా డైలాగ్ మాదిరిగా (అప్పట్లో బుట్టో.. ఇప్పుడు ముషారఫ్) ఈరోజు రేవంత్ రెడ్డి పరిస్థితి అప్పట్లో ఆరు గ్యారెంటీలు.. ఇప్పుడు 6 మోసాలు". అప్పట్లో అభయహస్తం, ఇప్పుడు భస్మాసుర హస్తంగా మారిందని మండిపడ్డారు. మరోవైపు బడ్జెట్‌లో మూడు లక్షల కోట్లకు పైగా బడ్జెట్ పెట్టామని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు. కానీ అది వాస్తవానికి జీరో బడ్జెట్ అన్నారు. ఈ ప్రభుత్వ బడ్జెట్ పూర్తిగా తప్పుల తడకగా ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 28 నెలల్లోనే రూ.3 లక్షల 47 వేల కోట్ల అప్పు చేసిందన్నారు. గతంలో తొమ్మిదేళ్లలో రూ.6 లక్షల కోట్ల అప్పుల్లో ముంచితే.. మేమేం తక్కువ అన్నట్లుగా.. ఇప్పుడు కేవలం రెండున్నర సంవత్సరాల్లోనే భారీ అప్పు చేసి రికార్డు సృష్టించారని అన్నారు.

## కేరళంలో మార్పు తథ్యం

### యుడిఎఫ్ ఘన విజయం ఖాయం

### సిపిఎం-బిజెపి కలిసి ప్రజలను మోసం చేస్తున్నాయి

### రాహుల్‌గాంధీతో కలిసి మంత్రి పొంగులేటి ప్రచారం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 4:** కేరళంలో ఈసారి రాజకీయ మార్పు అనివార్యమని, ప్రజలు ప్రత్యామ్నాయం కోసం ఎదురుచూస్తున్నారని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. యుడిఎఫ్ నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన మెజార్టీతో అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కేరళంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం అలెప్పి నియోజకవర్గం మన్నన్‌చెరీ పంచాయితీలోని కవుంకల్‌లో జరిగిన ఎన్నికల ప్రచారసభలో కాంగ్రెస్ అగ్రనేత, లోకసభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీతో కలిపి పర్యటించిన మంత్రి పొంగులేటి స్థానిక అభ్యర్థుల తరఫున ప్రచారం నిర్వహించారు. ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడిన ఆయనకు మార్పు పట్ల ఉన్న ఆకాంక్ష స్పష్టంగా కనిపించిందన్నారు. కేరళంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అవకాశం ఇస్తే తెలంగాణలో అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ మోడల్‌ను అక్కడ కూడా అమలు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ముఖ్యంగా మహిళల సాధికారత కోసం తెలంగాణలో అమలు చేస్తున్నట్లే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కేరళంలో కూడా ప్రవేశపెడతామని ప్రకటించారు. ప్రస్తుతం కేరళంలో ఉన్న సిపిఎం ప్రభుత్వం ప్రజా సమస్యలను పక్కనపెట్టి, బిజెపిని కౌంటర్ చేయడం పేరుతో రాజకీయ నాటకాలు ఆడుతోందని మంత్రి విమర్శించారు. ఈ రెండు పార్టీలు కలిసి ప్రజల దృష్టిని అసలు సమస్యల నుంచి మళ్లిస్తున్నాయని ఆయన అన్నారు. ఉద్యోగాల కొరత, ధరల పెరుగుదల, వంటి ప్రధాన సమస్యలను పక్కనబెట్టి, రాజకీయ ఆరోపణలతో కాలక్షేపం చేస్తున్నారని మండిపడ్డారు. కేరళ ప్రజలు ఇప్పటికే సిపిఎం ప్రభుత్వంపై విసుగుచెందారని, ఈ ఎన్నికల్లో మార్పు కోసం ఓటు వేయాలని నిర్ణయించుకున్నారని మంత్రి తెలిపారు. ప్రజలకు పారదర్శకత, అభివృద్ధి, సంక్షేమం అందించగల శక్తి కాంగ్రెస్ పార్టీకే ఉంది. కేరళంలో యుడిఎఫ్ ప్రభుత్వం ఏర్పడటం ఖాయం అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కేరళలో ఈసారి ఎన్నికలు కేవలం ప్రభుత్వ మార్పుకే కాకుండా, ప్రజల భవిష్యత్తు మార్పుకు దారితీసే ఎన్నికలుగా నిలుస్తాయని పొంగులేటి పేర్కొన్నారు.

## 28 జిల్లాలతో ఎపి విపత్తు నిర్వహణ సంస్థ కొత్త మ్యాప్



### అధికారికంగా విడుదల

### అమరావతి రాజధానిగా గుర్తింపు

**విజయవాడ,ఏప్రిల్ 4,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్ర దేశ్ రాష్ట్రంలో జిల్లాల సంఖ్య 28 కి పెరిగింది. ఈ మేరకు 28 జిల్లాలతో కూడిన నూతన మ్యాప్‌ను ఎపి విపత్తు నిర్వహణ సంస్థ అధికా రికంగా విడుదల చేసింది. ఈ మ్యాప్‌లో రాష్ట్ర రాజధానిగా అమరావతిని స్పష్టంగా పేర్కొంది. పరిపాలనా సౌలభ్యం కోసం జిల్లా సంఖ్యను 26 నుంచి 28కి ప్రభుత్వం పెంచింది. రాష్ట్ర పటంలో ఈ మార్పులను ప్రభుత్వం చేసింది. రెండు కొత్త జిల్లాలను ఏర్పాటు చేసింది. ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతాలను వేరు చేస్తూ మార్కా పురం కేంద్రంగా ఒక జిల్లాను, పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాలతో పోలవరం కేంద్రంగా మరో జిల్లాను ఏర్పాటు చేశారు. వెనుకబడిన ప్రాంతాల అభివఅద్ధి, పోలవరం ప్రాజెక్టు ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రజలకు పాలనను మరింత చేరువ చేసేందుకు, అభివృ ద్ధిని వికేంద్రీకరించే లక్ష్యంతోనే ఈ పునర్విభజన చేపట్టినట్లు ప్రభుత్వం చెబుతోంది. గతంలో 13 జిల్లాలుగా ఉన్న ఎపి, వైఎస్ జగన్ హయాంలో 26జిల్లాలుగా మారింది. తాజాగా ఈ సంఖ్య 28 కి చేరింది. కొత్త జిల్లాల ఏర్పాటుతో ఆయా ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ సేవలు మరింత వేగంగా అందుబాటులోకి వస్తాయని అధికారులు ఆశిస్తున్నారు. ముఖ్యంగా రాజధాని విషయంలో కొంతకాలంగా నెలకొన్న సందిగ్ధతకు తెరదిం చుతూ, అధికారిక మ్యాప్‌లో అమరావతిని రాజధానిగా చేర్చడం ఈ ప్రకటనలో కీలక పరిణామం.

## భారత్‌లో కనుమరుగవుతున్న డంకిన్ డోనట్స్

**ముంబయి, ఏప్రిల్ 4:** భారతదేశంలోని ప్రముఖ ఆహార సేవల సంస్థ జుబిలెంట్ ఫుడ్ వర్క్స్, అమెరికాకు చెందిన ప్రసిద్ధ కాఫీ, డోనట్స్ బ్రాండ్ డంకిన్ తో తన వ్యాపార బంధానికి కటీఫ్ చెపుతోంది. జుబిలెంట్ ఫుడ్ వర్క్స్ మరియు డంకిన్ సంస్థల మధ్య 2011 ఫిబ్రవరి 24న ఫ్రాంచైజీ అగ్రిమెంట్ జరిగింది. భారతదేశంలో డంకిన్ బ్రాండ్ స్టోర్లను నడిపే బాధ్యతను జుబిలెంట్ తీసుకుంది. ఈ ఒప్పందం 2026 డిసెంబర్ 31తో ముగియనుంది. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా, ఈ గడువును మరికొన్ని ఏళ్లు పొడిగించడానికి జుబిలెంట్ యాజమాన్యం సుముఖంగా లేదు. ఈ నిర్ణయం వల్ల భారతదేశంలో ఉన్న డంకిన్ స్టోర్లను ఒకేసారి కాకుండా, దశలవారీగా మూసివేయనున్నారు. ఇప్పటికే ఉన్న స్టోర్ల పనితీరును సమీక్షించి, అవసరమైన చోట కార్యకలాపాలను నిలిపివేస్తారు.

# జిఎస్టీ వసూళ్లు రూ.60,840 కోట్లు

### ఇందులో రాష్ట్ర వాటా రూ.22,685 కోట్లు

### సెంట్రల్ వాటా రూ.18,212 కోట్లు

### జిఎస్టీ మొత్తం వృద్ధి 7.4 శాతం నమోదు

### మెరుగుపడుతున్న రాష్ట్ర ఆర్థిక కార్యకలాపాలు

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** తెలంగాణలో జీఎస్టీ ఆదాయం గణనీయ వృద్ధిని నమోదు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా మెరుగుపడుతున్న ఆర్థిక కార్యకలాపాలు, పటిష్టమైన పన్నుల చెల్లింపునకు నిదర్శనంగా, 2025-26 సంవత్సరంలో తెలంగాణ వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్లు, రిజిస్ట్రేషన్లలో స్థిరమైన వృద్ధి నమోదైందని కేంద్రం వెల్లడించింది. ఈ మేరకు శనివారం విడుదల చేసిన గణాంకాల ప్రకారం. గత ఏడాది 2024-25 ఆర్థిక సంవత్సరంలో 2,48,378 గా ఉన్న జీఎస్టీ రిజిస్ట్రేషన్ల (జీఎస్టీఐఎన్) సంఖ్య, 2025-26 ఆర్థిక సంవత్సరం ముగింపు లెక్కలను చూస్తే గత మార్చి 31 నాటికి 3,21,043కు గణనీయంగా పెరిగింది. ఏప్రిల్ 2025 నుండి మార్చి 2026 వరకు గల ఆర్థిక సంవత్సరంలో, రాష్ట్రం మొత్తం రూ.60,840 కోట్ల జీఎస్టీ ఆదాయాన్ని ఆర్జించింది. ఇందులో, సెంట్రల్ జీఎస్టీ (సీజీఎస్టీ) వాటా రూ.18,212 కోట్లు, స్టేట్ జీఎస్టీ (ఎస్‌జీఎస్టీ) వాటా రూ.22,685 కోట్లు, ఇంటిగ్రేటెడ్ జీఎస్టీ (ఐజీఎస్టీ) వాటా మరో రూ.19,943 కోట్లుగా ఉంది. ఇది అన్ని పన్ను విభాగాల వాటా సమతుల్యంగా ఉందని సూచిస్తుంది. ఇక వృద్ధి పరంగా చూస్తే, సీజీఎస్టీ వసూళ్లు 10.3 శాతం పెరగగా, ఎస్జీఎస్టీ 4.9 శాతం పెరిగింది. ఫలితంగా, ఏడాదిలో జీఎస్టీ మొత్తం వృద్ధి 7.4 శాతంగా నమోదైంది. ఈ గణాంకాలు రాబడి సమీకరణలో స్థిరమైన పెరుగుదల ధోరణిని స్పష్టం చేస్తున్నాయి. ప్రీసెటిల్మెంట్ ఎస్జీఎస్టీ వసూళ్లు మార్చి 2025లో రూ.1,822 కోట్ల నుండి మార్చి 2026 నాటికి రూ.2,168 కోట్లకు భారీగా పెరిగాయి. ఇది 19 శాతం వృద్ధిని నమోదు చేసి, జాతీయ సగటు కంటే చాలా ఎక్కువగా ఉంది. అలాగే పోస్ట్ సెటిల్మెంట్ ఎస్జీఎస్టీ వసూళ్లు రూ.3,685 కోట్ల నుండి రూ.4,020 కోట్లకు పెరిగి, 9 శాతం వృద్ధిని నమోదు చేయడం ద్వారా మరోసారి జాతీయ స్థాయిని అధిగమించింది. వార్షిక ప్రాతిపదికన, తెలంగాణ ఎస్జీఎస్టీ వసూళ్లలో స్థిరమైన వృద్ధిని కొనసాగించింది. ప్రీసెటిల్మెంట్ ఎస్జీఎస్టీ వసూళ్లు 2024-25లో రూ.21,292 కోట్ల నుండి 2025-26 నాటికి రూ.22,685 కోట్లకు పెరిగాయి, ఇది 7 శాతం పెరుగుదలను సూచిస్తుంది. అదే సమయంలో, పోస్ట్ సెటిల్మెంట్ ఎస్జీఎస్టీ వసూళ్లు రూ.44,025 కోట్ల నుండి రూ.46,202 కోట్లకు పెరిగి, 5 శాతం పెరుగుదలను నమోదు చేసింది.

## ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 174 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల మెరిట్ లిస్టు విడుదల

### జాబితాను విడుదల చేసిన మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు

### 7న నియామకపత్రాల అందజేత

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 174 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి సంబంధించిన సెలక్షన్ లిస్టును మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు శనివారం విడుదల చేసింది. గైనకాలజీ, అనస్తీషియా, పీడియాట్రిక్, ఆర్థో పెడిక్స్ విభాగాల్లో పోస్టులకు ఎంపికైన వారి జాబితాను బోర్డు ప్రకటించింది. ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లోని వివిధ స్పెషాలిటీ డిపార్ట్‌మెంట్లలో ఖాళీగా ఉన్న 607 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి గతేడాది చివరలో బోర్డు నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. అందులో గైనకాలజీ, అనస్తేషియా, పీడియాట్రిక్స్, ఆర్థోపెడిక్స్ స్పెషాలిటీలకు సంబంధించిన 174 పోస్టుల భర్తీ ప్రక్రియ పూర్తవడంతో ఉద్యోగాలకు ఎంపికైన వారి తుది జాబితాను శనివారం విడుదల చేసింది. వారికి ఈ నెల 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా నిర్వహించనున్న కార్యక్రమంలో ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ నియామక పత్రాలు అందజేయనున్నారు. మిగిలిన 433 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ ప్రక్రియను మరో నెల రోజుల్లో పూర్తి చేయనున్నారు. గైనకాలజీ 90 పోస్టులు, అనస్తేషియా 44, పీడియాట్రిక్స్ 28, ఆర్థోపెడిక్స్ 12 పోస్టులు కలిపి మొత్తం 174 పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేశారు. మరో వారం రోజుల్లో 2312 నర్సింగ్ ఆఫీసర్ పోస్టుల ఫలితాలను కూడా విడుదల చేస్తామని మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ప్రకటించింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆరోగ్యశాఖలో ఖాళీగా ఉన్న డాక్టర్లు, నర్సింగ్ ఆఫీసర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు సహా అన్నిరకాల పోస్టుల భర్తీ ప్రక్రియను చేపట్టింది. మరో 692 సివిల్ అసిస్టెంట్ సర్జన్ (స్పెషలిస్ట్) పోస్టులకు సంబంధించిన తుది ఫలితాలను ఒకటి, రెండు రోజుల్లో ప్రకటించే అవకాశం ఉన్నందున.. అసిస్టెంట్ ప్రొఫెసర్లతో పాటుగా 692 పోస్టులకు ఎంపికైన డాక్టర్లకు కూడా ఈ నెల 7న మంత్రి చేతుల మీదుగా నియామక పత్రాలు అందించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

## తక్షణమే పంట కొనుగోలు కేంద్రాలను ప్రారంభించండి

### అకాల వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు

### బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు బస్వా లక్ష్మీనర్సయ్య



**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ పంట కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు బస్వా లక్ష్మీ నర్సయ్య అన్నారు. శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లా డారు. అకాల వర్షాల భయం ఒకవైపు, కొనుగోలు వ్యవస్థ లేకపోవడం మరోవైపు రైతులను ఆందోళనకు గురి చేస్తుందని, ఈ పరిస్థితికి రాష్ట్ర ప్రభుత్వ నిరక్ష్యమే కారణం అన్నారు. ఏప్రిల్ మొదటి వారం పూర్తవుతున్నా ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, రైస్ మిల్లర్ల మధ్య సమన్వయం లేకపోవడం వల్ల, మిల్లర్లు బ్యాంక్ గ్యారంటీలు సమర్పించకపోవడంతో ఈ సమస్య మరింత తీవ్రమైందన్నారు. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకొచ్చి కుప్పలుగా వేసి, మళ్లీ మళ్లీ ఆరబోసు కుంటున్నారు. ఇదే సమయంలో అకాల వర్షాల కారణంగా తీవ్ర భయాందోళనలకు గురవుతు న్నారు.

ఇప్పటికే అనేక ప్రాంతాల్లో వర్షాల వల్ల పంట నష్టం జరిగింది. ఇప్పుడు ధాన్యం బయట ఉండడంతో ఎప్పుడు వర్షం పడుతుందోననే భయంతో రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుభరోసా పేరుతో ప్రజలను మభ్యపెట్టి మోసం చేసిందన్నారు. పెట్టుబడి సాయం అందిస్తామని హామీ ఇచ్చి, ఆచరణలో మాత్రం విఫలమైందన్నారు. ఇది రైతులను మోసం చేయడమే అన్నారు. అందువల్ల రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా నల్లగొండ వంటి జిల్లాల్లో ఇప్పటికే కోతలు పూర్తయ్యి, రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి వేచి చూస్తున్నారు. రైతుల ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయకపోతే, వారు రైస్ మిల్లర్లకు తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడే ప్రమాదం ఉంది. ఒకవైపు కేంద్ర ప్రభుత్వం రైతులకు కనీస మద్దతు ధరగా రూ.2,389 ప్రకటించి మద్దతు ఇస్తుంటే, మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు వ్యవస్థను సక్రమంగా నిర్వహించకపోవడంతో రైతులు రూ.2,000 నుండి రూ.2,100 మధ్య తక్కువ ధరలకు తమ ధాన్యాన్ని అమ్ముకోవాల్సి వస్తుందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రైతుల నోట్లో మట్టి కొట్టకుండా, తక్షణమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, రైతుల ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

## రిలయన్స్ జియో ట్రాయ్ ఝలక్!





**ముంబయి, ఏప్రిల్ 4:** రిలయన్స్ జియో అనుసరిస్తున్న కొన్ని టారిఫ్ పద్ధతులు పారదర్శకంగా లేవని, అవి వినియోగదారుల పట్ల వివక్ష చూపేలా ఉన్నాయని భారత టెలికాం నియంత్రణ సంస్థ ట్రాయ్ పరిగణించింది. రోజుకు 1జిబి డేటా అందించే కొన్ని ప్రారంభ స్థాయి ప్లాన్లను జియో నిలిపివేయడంపై విచారణ జరిపిన ట్రాయ్, కంపెనీకి కీలక ఆదేశాలు జారీ చేసింది. రూ.249, రూ.199 ధర కలిగిన ప్లాన్లు కేవలం జియో రిటైల్ స్టోర్లలో మాత్రమే లభిస్తుండగా రూ.209 ప్లాన్ కేవలం మైజియో యాప్‌లో మాత్రమే అందుబాటులో ఉండటాన్ని ట్రాయ్ తప్పుబట్టింది. ఒకే రకమైన సేవలు పొందేందుకు వినియోగదారులు వేర్వేరు చోట్లకు వెళ్లాల్సి రావడం టెలికమ్యూనికేషన్ టారిఫ్ ఆర్డర్ నిబంధనలకు విరుద్ధమని స్పష్టం చేసింది. జియో ఫోన్, జియో భారత్ వంటి నిర్దిష్ట పరికరాలను వాడే వారికి మాత్రమే కొన్ని ప్రత్యేక ఆఫర్లను పరిమితం చేయడం వివక్షా పూరితమని ట్రాయ్ పేర్కొంది. ఇలా ఒక నిర్దిష్టమైన ఫోన్ లేదా సాంకేతికతను కొనుగోలు చేస్తేనే తక్కువ ధర ప్లాన్లు లభిస్తాయనే నిబంధన వినియోగదారుల స్వేచ్ఛను హరిస్తుందని దీనివల్ల మొబైల్ నంబర్ పోర్టబిలిటీ సదుపాయం కూడా దెబ్బతింటుందని హెచ్చరించింది. ఈ పద్ధతులను సరిదిద్దుకోవడానికి జియోకు ఏప్రిల్ 14 వరకు గడువు ఇచ్చింది. ఈ గడువులోగా రూ.249, రూ.199, రూ.209 వంటి అన్ని ప్లాన్లను వెబ్‌సైట్, మొబైల్ యాప్ మరియు రిటైల్ స్టోర్లలో అందరికీ సమానంగా అందుబాటులో ఉంచాలని ఆదేశించింది. జియో భారత్ మరియు జియో ఫోన్ల కోసం అందిస్తున్న ప్రత్యేక ప్లాన్లను ఇతర మొబైల్ ఫోన్లు వాడే వినియోగదారులందరికీ కూడా వర్తింపజేయాలని ట్రాయ్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. మొదటి సారి రీఛార్జ్ చేసే వారికి మాత్రమే ఈ నిబంధనలు వర్తిస్తాయన్న జియో వాదనను నియంత్రణ సంస్థ తోసిపుచ్చింది.

## బాబూజగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా కేసీఆర్ నివాళులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 4:** స్వాతంత్ర్య సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా జాతికి వారు అందించిన సేవలను బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్మరించుకున్నారు. సామాజిక న్యాయం కోసం, వర్ణ వివక్షకు వ్యతిరేకంగా వారి పోరాటం కొనసాగిందని తెలిపారు. రక్షణ శాఖ, వ్యవసాయ శాఖ, కార్మిక శాఖ వంటి శాఖలకు కేంద్ర మంత్రిగా కీలక బాధ్యతలను నిర్వర్తించి, స్వాతంత్ర్యానంతర స్వయంపాలనలో దేశ ప్రగతికోసం తన వంతు కృషి చేశారని తెలిపారు. పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో దళిత కులాలకు సామాజిక న్యాయం అమలు దిశగా గొప్ప కృషి సాగిందని అన్నారు. ఉప ముఖ్యమంత్రి వంటి పదవులతో నాటి ప్రభుత్వంలో ఎస్సీ (మాదిగ) కుల నాయకత్వానికి ప్రాధాన్యతనిచ్చిన విషయాన్ని కేసీఆర్ గుర్తుచేశారు. దళితుల సాధికారత కోసం దళిత బంధు వంటి విప్లవాత్మక పథకాన్ని అమలుచేయడంలో బాబూ జగ్జీవన్ రామ్ ఆలోచనల స్ఫూర్తి ఇమిడి ఉన్నదని కేసీఆర్ అన్నారు.

## పెళ్లి దుస్తులతో యువకుని ఆత్మహత్య

### ప్రేమించిన యువతితో హోటల్‌కు వెళ్లి అక్కడే ప్రాణం విడిచాడు..



వనమాల లోకేష్ (ఫైల్)

**హైదరాబాద్ (కెపిహెచ్‌బి కాలనీ), ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** పెళ్లి దుస్తుల్లో ఉన్న యువకుడు ఓయో రూమ్‌లో ఆత్మహత్య చేసుకుని చనిపోయిన ఘటన హైదరాబాద్ కెపిహెచ్‌బిలో కలకలం రేపింది. బంజారాహిల్స్ ప్రాంతానికి చెందిన వనమాల ప్రకాశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. ఆయన తమ్ముడు వనమాల లోకేష్ (29)కు ఉద్యోగం లేదు. గత మూడు సంవత్సరాలుగా చింతల్ గణేష్ నగర్‌లో నివసిస్తూ ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్నాడు. ఈ క్రమంలో లోకేష్‌కు అంబిక అనే యువతితో పరిచయం ఏర్పడి, ఇద్దరూ వివాహం చేసుకోవాలని నిర్ణయించుకుని, కుటుంబాలకు తెలియజేయగా, రెండు కుటుంబాలు కూడా పెళ్లికి అంగీకరించాయి. అయితే.. ఏప్రిల్ 3న అంబిక తల్లిదండ్రులు ఆమె గదికి వెళ్లగా, ఆమె కనిపించలేదు. దీంతో వారు లోకేష్ గురించి ప్రకాశ్‌లను సంప్రదించారు. అనంతరం ఇద్దరూ లోకేష్ గదికి వెళ్లగా, అతను కూడా అక్కడ లేదని గుర్తించారు. ఇద్దరూ కలిసి ఎక్కడికైనా వెళ్లి ఉంటారని అంతా భావించారు. ఇంతలో లోకేష్ స్నేహితుడు ఫోన్ చేసి, "మిస్ యూ బై" అంటూ మెసేజ్ పంపి తన లొకేషన్ షేర్ చేశాడని తెలిపాడు. వెంటనే ఆ లొకేషన్ ఆధారంగా ప్రకాశ్ కెపిహెచ్‌బి వెళ్లాడు. ఫస్ట్ ఎయిడ్ సెంటర్‌లో లోకేష్ అపస్మారక స్థితిలో కనిపించాడు. వైద్యులను అడగగా.. లోకేష్ ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. అనంతరం విచారణలో తెలిసిన వివరాల ప్రకారం, అదే రోజు ఉదయం సుమారు 10 గంటలకు లోకేష్, అంబిక ఇద్దరూ అడ్డగుట్టలోని ఓయో హోటల్లో గది తీసుకున్నారు. కొద్దిసేపటి తర్వాత లోకేష్, అంబికను ఆహారం తీసుకురావడానికి పంపించాడు. తర్వాత ఆమె తిరిగి రాగానే గది తలుపు లోపల నుంచి మూసి ఉండటంతో, హోటల్ సిబ్బంది, లోకేష్ స్నేహితులకు ఆమె సమాచారం ఇచ్చింది. మధ్యాహ్నం సుమారు 2:40 గంటలకు తలుపు బద్దలు కొట్టి చూడగా, లోకేష్ ఫ్యాన్‌కు ఉరివేసుకుని కనిపించాడు. వెంటనే ఆసుపత్రికి తరలించగా, వైద్యులు అతను మృతిచెందినట్లు నిర్ధారించారు. లోకేష్ స్వస్థలం ఏపీలోని అనంతపురం జిల్లా పొట్లూరు మండలం చెర్లోపల్లి గ్రామం. అయితే.. లోకేష్ పెళ్లి దుస్తుల్లో చనిపోయి కనిపించడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎసిఐ, ఏఎస్ఐఐ ఏ. జగన్ తెలిపారు.

## ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో ఓటువేసే వారికి సెలవు ప్రకటన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 4:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఐదు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కీలక నిర్ణయం తీసుకుంది. ఆయా రాష్ట్రాలకు చెందిన వారై ఉండి తెలంగానలో నివసిస్తున్న ఓటర్ల కోసం ప్రత్యేక సెలవును ప్రకటించింది. అసోం, కేరళ, పుదుచ్చేరి, తమిళ నాడు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు చెందిన ఓటర్లు ఎవరైతే తెలంగాణలో ఉద్యోగ రీత్యా లేదా ఇతర పనుల నిమిత్తం స్థిరపడ్డారో వారందరికీ తమ సొంత రాష్ట్రాల్లో ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఈ వెసులుబాటు కల్పించింది. ఈ సెలవు కేవలం ప్రభుత్వ కార్యాలయాలకే పరిమితం కాకుండా ప్రైవేట్ రంగాలకు కూడా వర్తిస్తుంది. రాష్ట్రంలోని అన్ని రకాల ఫ్యాక్టరీలు, వాణిజ్య సంస్థలు, దుకాణాలు, ఇతర సంస్థలలో పనిచేస్తున్న అర్హులైన కార్మికులకు, ఉద్యోగులకు పోలింగ్ రోజున పెయిడ్ హాలిడే ఇవ్వాలని కార్మిక, ఉపాధి శాఖ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. అసోం, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాలకు చెందిన ఓటర్ల కోసం ఏప్రిల్ 9న సెలవు ప్రకటించారు. తమిళనాడు ఓటర్ల కోసం ఏప్రిల్ 23న ప్రత్యేక సెలవు వర్తించనుంది. పశ్చిమ బెంగాల్‌లో వివిధ దశల్లో ఎన్నికలు జరుగుతున్నందున అక్కడి ఓటర్ల కోసం ఏప్రిల్23, ఏప్రిల్ 29న సెలవులను కేటాయించారు.

## కాంగ్రెస్ అరాచకాలను ఓడించిన ప్రజాస్వామ్యం

### క్యాతనపల్లి, ఇబ్రహీంపట్నంలో విజయంపై కెటిఆర్ హర్షం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 4:** కాంగ్రెస్ ప్రభుత్వం సాగిస్తున్న అరాచకాలను ఎదిరించి, మున్సిపల్ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి సాధించిన ఘనవిజయాన్ని ప్రజాస్వామ్య జయకేతనంగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభివర్ణించారు. మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి, రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ పీఠాలను బీఆర్ఎస్ కైవసం చేసుకోవడం ఎంతో హర్షణీయమని పేర్కొన్నారు. నూతనంగా మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్లుగా ఎన్నికైన వారికి ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ విజయం కోసం అహర్నిశలు కృషి చేసిన మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బాల్క సుమన్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, పార్టీ యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ (బంటి)తో పాటు, పార్టీ శ్రేణులకు కేటీఆర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. అడ్డదారుల్లో మున్సిపాలిటీలను దక్కించుకోవడానికి కాంగ్రెస్ పార్టీ ఎన్ని ప్రలోభాలు పెట్టినా, మరెన్ని ఒత్తిళ్లు తెచ్చినా వేటికీ లొంగకుండా, మొక్కవోని దీక్షతో ఒక్క తాటిపై నిలిచిన కౌన్సిలర్ల ధైర్యానికి ఆయన సెల్యూట్ చేశారు. అలాగే క్యాతనపల్లి విజయంలో మిత్రపక్షమైన సిపిఐ కామ్రేడ్లు కనబరిచిన పోరాట పటిమ ఎంతో స్ఫూర్తిదాయకమని ఆయన కొనియాడారు. తెలంగాణలో అణచివేతకు, బెదిరింపులకు, అవినీతి అక్రమాలకు తావులేదని ఈ ఎన్నికల తీర్పు స్పష్టంగా తేల్చి చెప్పిందని కేటీఆర్ విమర్శించారు. కేవలం రెండున్నరేళ్ల పాలనలోనే పీకల్లోతు ప్రజావ్యతిరేకతను మూటగట్టుకున్న కాంగ్రెస్ పార్టీకి, ప్రజాక్షేత్రంలో కౌంట్ డౌన్ మొదలైందని మున్సిపల్, పంచాయతీ ఎన్నికల ఫలితాలు చాటిచెబుతున్నాయని అన్నారు. అటు పంచాయతీ, ఇటు మున్సిపల్ ఎన్నికల్లో అధికార పార్టీకి ముచ్చెమటలు పట్టించిన గులాబీ జెండా సైనికులను పార్టీ ఎప్పటికీ కంటికి రెప్పలా కాపాడుకుంటుందని ఆయన భరోసా ఇచ్చారు. చివరగా, ఈ విజయాలు అందించిన స్ఫూర్తితో ముందుకు సాగాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణను అడుగడుగునా విధ్వంసం చేస్తున్న రేవంత్ రెడ్డి సర్కారుకు రాబోయే రోజుల్లో తగిన బుద్ధి చెబుతామని కేటీఆర్ హెచ్చరించారు.

## ఉత్తరాది ప్రజలు తెలుగు, తమిళం మాట్లాడతారా?

### హిందీ నిర్బంధంగా అమలు చేస్తున్నారని స్టాలిన్ ధ్వజం

**చెన్నై, ఏప్రిల్ 4:** కేంద్ర ప్రభుత్వం, సీబీఎస్‌ఈపై తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. 2026-27 విద్యా సంవత్సరం నుంచి 6వ తరగతి విద్యార్థులకు త్రిభాషా విధానాన్ని అమలు చేయాలన్న ప్రతిపాదనపై ఆయన మండిపడ్డారు. ఇది రాజ కీయ ప్రేరేపిత చర్య అని, దేశ భాషా వైవిధ్యానికి తూట్లు పొడిచే ప్రయత్న మని తీవ్రంగా ఆరోపించారు. జాతీయ విద్యా విధానం 2020లో భాగం గా తీసుకొచ్చిన ఈ పాలసీని తమిళనాడు మొదటి నుంచి వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో స్టాలిన్ ఘాటుగా స్పందించారు. ఇది సాధారణ విద్యా సంస్కరణ కాదు. భారతీయ భాషలను ప్రోత్సహిస్తున్నామనే ముసుగులో హిందీని రుద్దేందుకు జరుగుతున్న ఆందోళనకర ప్రయత్నం. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం ఇతర ప్రాంతీయ భాషలను పక్కనపెట్టి హిందీకి అగ్రస్థానం కల్పిస్తోందని ఆయన పేర్కొన్నారు. త్రిభాషా విధానం పేరుతో హిందీయేతర రాష్ట్రాల్లో హిందీని విస్తరించాలని చూస్తున్నారు. దక్షిణాది రాష్ట్రాల విద్యార్థులకు ఇది బలవంతంగా హిందీని నేర్పడమే తప్ప మరొకటి కాదని స్టాలిన్ అన్నారు.

హిందీ మాట్లాడే రాష్ట్రాల్లోని విద్యార్థులు తమిళం, తెలుగు, కన్నడ, మలయాళం వంటి భాషలను తప్పనిసరిగా నేర్చుకుంటారా అని ఆయన కేంద్రాన్ని సూటిగా ప్రశ్నించారు. కేంద్రీయ విద్యాలయాల్లో తమిళాన్ని తప్పనిసరి చేయడంలో విఫలమైన కేంద్రం, ఇప్పుడు రాష్ట్రాలకు భాషల గురించి నీతులు చెప్పడం ద్వంద్వ నీతికి పరాకాష్ఠ అని ఆయన ఎద్దేవా చేశారు. ఈ విధానాన్ని అమలు చేయడానికి అవసరమైన మౌలిక సదుపాయాలు, శిక్షణ పొందిన ఉపాధ్యాయులు, ఆర్థిక ప్రణాళికలు ఉన్నాయా అని స్టాలిన్ ప్రశ్నించారు.

## హైదరాబాద్‌లో మరోసారి డ్రగ్స్ కలకలం

### అక్కడికక్కడే డ్రగ్ టెస్టులు, ఐదుగురికి పాజిటివ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 4:** హైదరాబాద్‌లో మరోసారి డ్రగ్స్ కలకలం రేపింది. డ్రగ్స్ మహమ్మారిని అంతమొందించడమే లక్ష్యంగా ఈగల్ అధికారులు దూకుడుగా వ్యవహరిస్తున్నారు. శనివారం అర్ధరాత్రి గోల్కొండ పరిధిలోని చారిత్రాత్మక తారామతి రిసార్ట్‌లో ఈగల్ బృందం ఆకస్మిక దాడులు నిర్వహించింది. రిసార్ట్‌లో నిర్వహిస్తున్న జాక్ అండ్ జాన్సన్ అనే హై ప్రొఫైల్ ఈవెంట్‌పై ఈగల్, టాస్క్‌ఫోర్స్ అధికారులు జాయింట్ ఆపరేషన్ చేశారు. ఈగల్ తనిఖీల్లో ఐదుగురికి పాజిటీవ్ వచ్చినట్లు సమాచారం. కాగా, ఈవెంట్‌కు పలువురు బాలీవుడ్ సెలబ్రిటీలు ఉన్నట్లు హాజరైనట్లు సమాచారం. అనుమానితులందరికీ అధికారులు అక్కడికక్కడే డ్రగ్ టెస్టులు చేశారు.

ఆట

# ఫుట్‌బాల్ ఛాంపియన్‌గా బంగ్లాదేశ్



భారత్ జట్టు ఓటమి

**న్యూఢిల్లీ:** శాఫ్ అండర్ 20 ఛాంపియన్‌షిప్-2026 ఫైనల్లో భారత్‌ను ఓడించి బాంగ్లాదేశ్ ఛాంపియన్‌గా నిలిచింది. ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో పెనాల్టీ షూటౌట్‌లో 4-3 తేడాతో భారత ఓటమిపాలయింది. మాల్దీవుల్లో జరిగిన ఫైనల్స్ పోటీ షూటౌట్‌లో ఇరు జట్ల మధ్య హోరాహోరీగా పోరు సాగినా, బంగ్లాదేశ్ ట్రోఫీని కైవసం చేసుకుంది. భారత్ తరఫున మహ్మద్ అర్బాష్, సామ్సన్ అహోంగ్‌షాంగ్‌బామ్, విశాల్ యాదవ్ పెనాల్టీలను గోల్స్‌గా మలచగా, రిషి సింగ్ నింగ్‌థౌఖోంగ్‌జామ్ కొట్టిన పెనాల్టీని గోల్ కీపర్ అడ్డుకోగా, ఒమాంగ్ డోడుమ్ కొట్టిన పెనాల్టీ క్రాస్‌బార్ పైనుంచి వెళ్లిపోయింది. మహమ్మద్ ముర్సెద్ అలీ, చందన్ రాయ్ మరియు మహమ్మద్ యూసుఫ్ అలీ ద్వారా బంగ్లాదేశ్ గోల్స్ సాధించగా, శామ్యూల్ రాక్సామ్ కొట్టిన షాట్‌తో భారత్‌కు ఒక ఆశాకిరణం కనిపించింది. అయితే, స్ట్రైకర్ రోనన్ సుల్లివన్ నిర్ణయాత్మక కిక్‌ను గోల్‌గా మలిచి బంగ్లాకు టైటిల్‌ను అందించాడు. భారత్, బంగ్లా జట్లుకు తొలి అర్ధభాగంలో అవకాశాలు పరిమితంగా లభించాయి. బంగ్లాదేశ్‌కు కేవలం ఒక్క గోల్ మాత్రమే ఇచ్చి ఆకట్టుకున్న భారత్ జట్టు అరకొర అవకాశాలకే పరిమితం చేసింది. అయితే భారత్ పట్టు సాధించడానికి ఇబ్బంది పడింది. ఆరంభంలో ప్రభావం చూపిన ఒమాంగ్ డోడుమ్, విశాల్ యాదవ్ వంటి ఆటగాళ్లకు బంతి పరిమితంగానే అందింది. తొలి అర్ధభాగంలో భారత్‌కు లభించిన ఏకైక అవకాశం 32వ నిమిషంలో వచ్చింది. ఎడమవైపు నుంచి వచ్చిన క్రాస్‌ను బంగ్లాదేశ్ గోల్ కీపర్ మహ్మద్ ఇస్మాయిల్ హుస్సేన్ మహీన్ అందుకోవడంలో విఫలమయ్యాడు. బంతిని మైఫరెంబా చింగాఖం నేరుగా డిఫెండర్ వైపు షాట్ కొట్టడంతో, బంగ్లా ఆ ప్రమాదాన్ని తప్పించుకుంది. రెండవ అర్ధ భాగంలో కూడా ఇరు జట్లు కూడా ప్రత్యర్థికి అవకాశం ఇవ్వడానికి ఇష్టపడలేదు. దీంతో మ్యాచ్ చాలా వరకు మిడ్‌ఫీల్డ్‌లోనే కొనసాగింది.

# బాక్సింగ్ ఛాంపియన్‌షిప్స్‌లో వరల్డ్ నం.1పై విశ్వనాథ్ విజయం



**న్యూఢిల్లీ:** ఆసియా బాక్సింగ్ ఛాంపియన్‌షిప్స్-2026లో భారత్‌కు చెందిన బాక్సర్ విశ్వనాథ్ సురేష్ ప్రపంచ ఛాంపియన్ సంజరును మట్టి కరిపించాడు. శనివారం జరిగిన బాక్సింగ్ ఛాంపియన్‌షిప్స్ క్వార్టర్ ఫైనల్స్‌లో విశ్వనాథ్ కజకిస్తాన్‌కు చెందిన ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్, ప్రపంచ నంబర్ 1 సంజార్ తాష్కెన్‌బేను ఓడించాడు. 21 ఏళ్ల ఈ యువకుడు, తన ఆధిపత్య యువ కెరీర్ నుండి ఉన్నత సీనియర్ స్థాయికి సునాయాసంగా మారి, భారతదేశపు అత్యంత ఉత్తేజకరమైన బాక్సింగ్ యువ ప్రతిభావంతులలో ఒకరిగా వేగంగా తనను తాను నిలబెట్టుకున్నాడు. అలాగే అంకుషిత బోరో (మహిళల 65 కేజీలు), సచిన్ సివాచ్ (పురుషుల 60 కేజీలు), నరేందర్ బెర్వాల్ (పురుషుల 90+ కేజీలు) కూడా సెమీఫైనల్స్‌కు చేరుకోవడంతో భారత్ మరో మూడు పతకాలను ఖరారు చేసుకుంది. అంకుషిత కజఖ్ బాక్సర్ లారా యెస్సెన్‌కెల్డిని స్ప్లిట్ డెసిషన్ 4-1 తో ఓడించగా, సచిన్, నరేందర్ వరుసగా చైనీస్ తైపీ, యూఏఈ బాక్సర్లపై విజయం సాధించారు. మరోవైపు, ఆదిత్య ప్రతాప్ యాదవ్ (పురుషుల 65 కేజీల విభాగం) తన క్వార్టర్ ఫైనల్‌లో ఉజ్బెకిస్తాన్‌కు చెందిన అబ్దుల్లో మదామినోవ్ చేతిలో 0-5 తేడాతో ఓడిపోవడంతో పతకాన్ని కోల్పోయాడు.

# ఢిల్లీ క్యాపిటల్స్ జోరు

## ఐపిఎల్‌లో 6 వికెట్లు తేడాతో ముంబై ఇండియన్స్ ఓటమి

**న్యూఢిల్లీ:** ఐపీఎల్ 2026 సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ తమ జోరు కొనసాగిస్తోంది. వరుసగా రెండో మ్యాచ్‌లోనూ విజయం సాధించింది. ముంబై ఇండియన్స్‌తో శనివారం న్యూఢిల్లీ వేదికగా జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన ఢిల్లీ 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. మరోసారి ఇంపాక్ట్ ప్లేయర్ సమీర్ రిజ్వీ అసాధారణమైన బ్యాటింగ్‌తో మ్యాచ్‌ను ఏకపక్షంగా ముగించాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 162 పరుగులు చేసింది. సూర్యకుమార్ యాదవ్(36 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 51) హాఫ్ సెంచరీతో రాణించగా, రోహిత్ శర్మ(26 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 35) విలువైన పరుగులు చేశాడు. ఢిల్లీ బౌలర్లలో ముఖేష్ కుమార్ 2 వికెట్లు తీయగా, లుంగి ఎంగిడి, అక్షర్ పటేల్, విప్రజ్ నిగమ్, నటరాజన్ తలో వికెట్ తీసారు. అనంతరం ఢిల్లీ క్యాపిటల్స్ 18.1 ఓవర్లలో 4 వికెట్లకు 164 పరుగులు చేసి గెలుపొందింది. 163 పరుగుల లక్ష్య ఛేదనలో ఢిల్లీకి ఆశించిన ఆరంభం దక్కలేదు. ఓపెనర్ కేఎల్ రాహుల్(1) మరోసారి నిరాశపర్చగా, నితీష్ రాణా(0) రనౌటయ్యాడు. 7 పరుగులకే 2 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడ్డ జట్టును పాతుమ్ నిస్సంకతో కలిసి సమీర్ రిజ్వీ ఆదుకున్నాడు. సమీర్ రిజ్వీ(51 బంతుల్లో 7 ఫోర్లు, 7 సిక్స్‌లతో 90) భారీ హాఫ్ సెంచరీతో చెలరేగగా, పాతుమ్ నిస్సంక(30 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 44) విలువైన పరుగులు చేశాడు. స్లోగా ఉన్న వికెట్‌పై ఆచితూచి ఆడిన ఈ జోడీ ఆ తర్వాత ఎదురుదాడికి దిగింది. ముఖ్యంగా సమీర్ రిజ్వీ భారీ సిక్సర్లతో ముంబై బ్యాటర్లపై విరుచుకుపడ్డాడు. పాతుమ్ నిస్సంక ఔటైనా, డేవిడ్ మిల్లర్ సాయంతో సెంచరీ దిశగా సాగాడు. తనదైన విధ్వంసంతో మ్యాచ్‌ను ముంబై నుంచి లాగేసుకున్నాడు. విజయం ముంగిట బోష్ బౌలింగ్‌లో రిజ్వీ ఔటైనా, స్టబ్స్‌తో కలిసి మిల్లర్ విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు. ముంబై ఇండియన్స్ బౌలర్లలో దీపక్ చాహర్, మిచెల్ సాంట్నర్, కార్బిన్ బోష్ తలో వికెట్ తీసారు.







## హార్స్ షో చాంపియన్‌లో.. స్టాస్యాకు రెండు పతకాలు

**న్యూఢిల్లీ:** అగ్రశ్రేణి అశ్వ క్రీడా పోటీలలో ఒకటిగా పరిగణించబడుతున్న ఢిల్లీ హార్స్ షో-2026లో భారత్ వర్ధమాన అశ్వదళ ప్రతిభావంతురాలు స్టాస్యా పాండ్యా అద్భుతమైన ప్రదర్శన కనబరిచి, ప్రతిష్టాత్మక యంగ్ ఛాంపియన్ విభాగంలో రెండు టీమ్ పతకాలను కైవసం చేసుకుంది. వివిధ విభాగాలలో 200 మందికి పైగా అశ్వశిక్షకులతో పోటీపడిన స్టాస్యా, అన్ని విభాగాలలోనూ అసాధారణమైన నైపుణ్యాన్ని ప్రదర్శించింది. డ్రెస్సేజ్‌లో ఆమె కాన్సుల్ అనే గుర్రంపై స్వారీ చేసి టీమ్ సిల్వర్ పతకాన్ని గెలుచుకుంది. ఈ విజయం స్ఫూర్తితో, ఆమె కౌగర్ డి ఫీస్ అనే గుర్రంపై షో జంపింగ్‌లో టీమ్ కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. 1.10 మీటర్ల ఎత్తులో ఏర్పాటు చేసిన 12 జంప్‌లతో కూడిన సవాలుతో కూడిన కోర్సును అధిగమిస్తూ, స్టాస్యా కచ్చితత్వం, నియంత్రణ, పోటీ పటిమను ప్రదర్శించింది. స్టాస్యా రెండుసార్లు పోడియంపై నిలవడం ఆమె అశ్వక్రీడా ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తోంది.

# ఐపిఎల్‌లో ఆల్‌టైమ్ రికార్డ్



## ఎవరికీ అందని హీరోస్

**న్యూఢిల్లీ:** పరుగుల వరద, సిక్సర్ల మోత, బౌండరీల వర్షం ఇలా ఎన్నింటికి వేదిక అయిన ఐపీఎల్ ప్రపంచంలోనే అత్యంత ప్రాచుర్యం పొందిన క్రికెట్ లీగ్ ప్రస్తుత సీజన్ ఉత్కంఠతగా సాగుతోంది. ప్రతి ఏడాది కొత్త రికార్డులకు వేదికగా నిలుస్తున్న ఐపీఎల్‌లో ఈ సీజన్‌లో ఎటువంటి నమోదవుతాయనేది ఆసక్తికరమైంది. అయితే ఐపీఎల్‌లో కొన్ని రికార్డులు మాత్రం ఏళ్ల తరబడి చెక్కుచెదరకుండా నిలిచి ఇప్పటికీ ఎవరికీ అందని ఆల్టైమ్ రికార్డులు నమోదు చేశాయి. స్టార్ బ్యాట్మన్ విరాట్ కోహ్లీ ఐపీఎల్‌లో నెలకొల్పిన రికార్డు 10 సంవత్సరాలుగా చెక్కుచెదరకుండా ఉంది. దీన్ని అందుకోవడం కూడా అసాధ్యంగా అనిపిస్తోంది. 2016లో సీజన్లో 973 పరుగులతో అత్యధిక పరుగులు చేసిన రికార్డు కోహ్లీ పేరిట ఉంది. ఆ సమయంలో 4 సెంచరీలు, 7 హాఫ్ సెంచరీలు సాధించాడు. అలాగే ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక భాగస్వామ్య రికార్డును విరాట్ కోహ్లీ, ఏబీ డి విలియర్స్ నెలకొల్పారు. 2016 సీజన్లో గుజరాత్ లయన్స్‌పై వీరు 229 పరుగులు జోడించారు. ఆ మ్యాచ్లో కోహ్లీ, డి విలియర్స్ ఇద్దరూ సూపర్ సెంచరీలతో ఆకట్టుకున్నారు. కోహ్లీ 55 బంతుల్లో 109 పరుగులు చేస్తే. విలియర్స్ 52 బంతుల్లో 129 పరుగులు చేసి సత్తా చాటాడు. 2013లో క్రిస్ గేల్ ఆర్సీబీ తరఫున పూణే వారియర్స్‌పై కేవలం 30 బంతుల్లో సెంచరీ నమోదు చేశాడు. ఇది ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత వేగవంతమైన శతకంగా నిలిచింది. రాజస్థాన్ రాయల్స్ ఓపెనర్ యశస్వి జైస్వాల్, ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత వేగవంతమైన అర్ధశతకం రికార్డు నెలకొల్పాడు. 2023న ఈడెన్ గార్డెన్స్‌లో కోల్కతా నైట్ రైడర్స్ జట్టుపై 13 బంతుల్లో అర్ధశతకం పూర్తి చేశాడు. ఐపీఎల్‌లో ఒక ఓవర్లో అత్యధిక పరుగుల రికార్డు క్రిస్ గేల్, రవీంద్ర జడేజాల పేరిట ఉంది. 2011 సీజన్‌లో ఆర్సీబీకి చెందిన క్రిస్ గేల్, కొచ్చి టస్కర్స్ బౌలర్ పరాస్నాథ్ పరమేశ్వరన్ వేసిన ఒక ఓవర్లో 37 పరుగులు (6 నోబాల్, 6, 4, 4, 6, 6, 4) చేశాడు. గేల్ వరుసగా మూడు సిక్సర్లు కొట్టాడు.. ఇక, 2021 సీజన్లో చెన్నై సూపర్ కింగ్స్ తరఫున ఆడిన రవీంద్ర జడేజా ఆర్సీబీ బౌలర్ హర్షల్ పటేల్ వేసిన ఒక ఓవర్లో 37 పరుగులు (6, 6 నోబాల్, 6, 6, 2, 6, 4) చేశాడు. వెస్టిండీస్ పేసర్ అల్జారీ జోసెఫ్ తన ఐపీఎల్ అరంగేట్రంలోనే విధ్వంసం సృష్టించాడు. అతను ఏప్రిల్ 6, 2019న ముంబై ఇండియన్స్ తరఫున అరంగేట్రం చేశాడు. తన తొలి మ్యాచ్లోనే, సన్రైజర్స్ హైదరాబాద్పై 3.4 ఓవర్లలో 12 పరుగులకు 6 వికెట్లు పడగొట్టాడు. ఈ రికార్డు ఇప్పటికీ చెక్కుచెదరకుండా ఉంది.

# తమిళ పగ్గాలు మళ్లీ స్టాలిన్‌కే!

## రెండోస్థానంలో అన్నా డీఎంకె కూటమి టివికె విజయ్‌కి మూడోస్థానం

**చెన్నై, ఏప్రిల్ 4:** తమిళనాడులో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ నేతృత్వంలోని అధికార డీఎంకే కూటమి మరోసారి ఘన విజయం సాధించనుందని రెండు వేర్వేరు సంస్థలు నిర్వహించిన ప్రీపోల్ సర్వేలు స్పష్టం చేశాయి. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, విపక్షాల ఓట్ల చీలిక డీఎంకేకు భారీగా లాభం చేకూర్చనున్నాయని ఈ సర్వేలు అంచనా వేశాయి. లోక్ పోల్ సంస్థ మార్చి 1 నుంచి ఏప్రిల్ 1 మధ్య 1.17లక్షల మందితో నిర్వహించిన సర్వే ప్రకారం మొత్తం 234 స్థానాలకు గాను డీఎంకే కూటమి 181 నుంచి 189 సీట్లు గెలుచుకుంటుందని వెల్లడైంది. డీఎంకే కూటమికి 40.1 శాతం ఓట్లు వస్తాయని అంచనా వేసింది. ప్రధాన ప్రతిపక్షమైన అన్నాడీఎంకే నేతృత్వంలోని ఎన్డీయే కూటమికి 29 శాతం ఓట్లతో 38 నుంచి 42 సీట్లకు పరిమితమవుతుందని పేర్కొంది. తొలిసారి ఎన్నికల బరిలోకి దిగుతున్న నటుడు విజయ్ పార్టీ తమిళగ వెట్రి కళగం (టీవీకే) 23.9



శాతం ఓట్లతో 8 నుంచి 10 స్థానాలు దక్కించుకోవచ్చని తెలిపింది. మరోవైపు పోల్ ట్రాకర్ నిర్వహించిన సర్వే కూడా డీఎంకే కూటమికే పట్టం కట్టింది. ఈ సర్వే ప్రకారం డీఎంకే కూటమి 42.7 శాతం ఓట్లతో 172 నుంచి 178 స్థానాల్లో గెలుపొందనుంది. అన్నాడీఎంకే 46 నుంచి 52 సీట్లతో సరిపెట్టుకుంటుందని అంచనా వేసింది. విజయ్ పార్టీ టీవీకే 19.2 శాతం ఓట్లతో 6 నుంచి 12 సీట్లు గెలుచుకోవచ్చని తెలిపింది. నాయకత్వం విషయంలోనూ ఎడప్పాడి పళనిస్వామి, విజయ్‌లతో పోలిస్తే అనుభవజ్ఞుడైన నేతగా స్టాలిన్ వైపే ప్రజలు మొగ్గు చూపుతున్నారని ఈ సర్వే పేర్కొంది. మొత్తంగా రెండు సర్వేలు కూడా తమిళనాడులో డీఎంకే హవా కొనసాగుతుందని స్పష్టం చేశాయి.

## డీఎంకెలో చిచ్చురేపిన వారసత్వం

తమిళనాడు అధికార పార్టీ డీఎంకేలో వారసత్వ పోరు బహిర్గతమైంది. ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ తన తనయుడు ఉదయనిధిని రాజకీయ వారసుడిగా నిలబెట్టాలని చూస్తుండగా, ఆయన సోదరి, ఎంపీ కనిమొళి పేరు అనూహ్యంగా తెరపైకి వచ్చింది. ఇది పార్టీలో కొత్త చర్చకు దారితీసింది. తిరునెల్వేలి జిల్లా పాళయంగోట్టయ్‌లో జరిగిన ప్రచార సభలో ఈ పరిణామం స్పష్టంగా కనిపించింది. డీఎంకే అభ్యర్థికి మద్దతుగా ప్రసంగించేందుకు కనిమొళి వేదిక వద్దకు రాగానే, ఆమె మద్దతుదారులు కాబోయే సీఎం కనిమొళి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ ఊహించని స్పందనకు ఆమె ఆశ్చర్యపోయినా, మౌనంగానే ఉండిపోయారు. మరోవైపు క్షేత్రస్థాయిలో మంచి పట్టున్న సోదరి, ఈ ఇద్దరి మధ్య సమతుల్యత పాటించడం ఇప్పుడు స్టాలిన్‌కు రాజకీయంగా పెద్ద సవాల్‌గా మారింది. ఈ వారసత్వ పోరు భవిష్యత్తులో ఎలాంటి మలుపులు తీసుకుంటుందోనని రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

## మేం ఇజ్రాయెల్ పాలకుల్లా క్రూరులం కాదు

### మిస్సింగ్ పైలట్ తల్లి ఆవేదనపై ఇరాన్ స్పందన

**టెహ్రాన్, ఏప్రిల్ 4:** అమెరికాఇరాన్ యుద్ధం రోజు రోజుకు తీవ్రమవుతోంది. మరోవైపు, ఇరాన్ అమెరికాకు చెందిన అత్యాధునిక ఎఫ్15 యుద్ధ విమానాన్ని కూల్చడం సంచలనంగా మారింది. ఎఫ్15 కూలిపోతున్న సమయంలో ఇద్దరు పైలట్లు విమానం నుంచి బయటపడ్డారు. వీరిలో ఒకరిని అమెరికన్ బలగాలు రెస్క్యూ చేశాయి. గల్లంతైన పైలట్ తల్లి సోషల్ మీడియాలో ఒక భావోద్వేగ పోస్ట్ పెట్టింది.



తప్పిపోయిన పైలట్ తమ కుమారుడే అని, అతడి నుంచి ఎలాంటి సమాచారం రాలేదని, తన కుమారుడి కోసం అలాగే ఇతర పైలట్లందరి కోసం ప్రార్థించమని ఆమె అందరినీ కోరారు. ఆమె పోస్ట్‌పై పాకిస్తాన్, దక్షిణాఫ్రికాలోని ఇరాన్ రాయబార కార్యాలయాలు స్పందించాయి. ఇరాన్ చెరలో సురక్షితంగా ఉండటం కన్నా డొనాల్డ్ ట్రంప్‌తోనే మీ కుమారుడికి ఎక్కువ ప్రమాదం. అమెరికన్ రెస్క్యూ బృందాల అతడిని కనుగొనే వరకు అతను ఇరాన్ చెరలోనే ఉండేలా ప్రార్థించండి అంటూ పాకిస్తాన్ లోని ఇరాన్ ఎంబసీ ట్వీట్ చేసింది.

# మంటల్లో పశ్చిమాసియా

## ఇరాన్ తర్వాతి లక్ష్యం‘బాబ్ అల్ మాండెబ్’



**టెహ్రాన్, ఏప్రిల్ 4:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలకు ముగింపు ఎప్పుడో తెలియని అని శ్చితి ప్రపంచాన్ని ఆందోళనకు గురిచేస్తోంది. ఇప్పటికే హార్మూజ్ దిగ్బంధంతో చాలా దేశాల్లో చమురు, గ్యాస్ సంక్షోభం నెలకొంది. ఇలాంటి నేపథ్యంలో యుద్ధాన్ని విస్త రించేలా ఇరాన్ నుంచి హెచ్చరికలు వచ్చాయి. తమ తర్వాతి లక్ష్యం ‘బాబ్ అల్ మాం డెబ్’ జలసంధి అని అర్థం వచ్చేలా ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ బాగేర్ గాలిబఫ్ ‘ఎక్స్’ వేదికగా పోస్టు పెట్టారు. ‘అంతర్జాతీయంగా చమురు, ఎల్ఎన్జీ, గోధుమలు, బియ్యం, ఎరువుల రవాణాలో ఎంత వాటా బాబ్ అల్ మాండెబ్ మీదుగా వెళ్తోంది. ఏయే దేశాలు, కంపెనీలు ఎక్కువగా లబ్ధి పొందుతున్నాయి?’ అని అర్థం వచ్చేలా ఇరాన్ స్పీకర్ తన ‘ఎక్స్’ ఖాతాలో రాసుకొచ్చారు. ఈ జలమార్గం కూడా మూసుకుపోతే ప్రపంచం మరింతగా కష్టాల్లో కూరుకుపోనుంది. మాండెబ్ జలసంధి.. యెమన్, జిబౌటి మధ్య ఉంది. ఎర్ర సముద్రాన్ని అరేబియా సముద్రంతో అనుసంధానం చేస్తోంది. సూయెజ్ కాలువ దిశగా వెళ్లే నౌకలు, చమురు ట్యాంకర్లకు ఇది కీలక నడవాగా మారింది. ఎర్ర సముద్రానికి, గల్ఫ్ ఆఫ్ ఎడెన్‌కు మధ్య ద్వారంలా వ్యవహరిస్తోంది. దీని వెడల్పు దాదాపు 30 కి.మీ. మాత్రమే.

## హార్ముజ్ జలసంధిని దాటిన గ్యాస్ నౌక గ్రీన్ శాన్వి

**అహ్మదాబాద్, ఏప్రిల్ 4:** భారతదేశ జెండా కలిగిన గ్యాస్ కంటైనర్ గ్రీన్ శాన్వి, సుమారు 46,650 మెట్రిక్ టన్నుల ఎల్పీజీ గ్యాస్‌తో హార్మూజ్ జలసంధిని సురక్షితంగా దాటింది. ఇంతకుముందు, గతనెల 28న 47వేల మెట్రిక్ టన్నుల పెట్రోలియం గ్యాస్‌తో కూడిన నౌక గుజరాత్, జామ్‌నగర్‌లోని కాండ్లాలో గల వాడినార్ టెర్మినల్‌కు చేరుకుంది. ఇప్పుడు ఎల్పీజీతో కూడిన గ్రీన్ శాన్వి మరికొద్ది రోజుల్లో భారత్‌కు చేరుకోనుంది. ఈ మేరకు గుజరాత్ మంత్రి హర్ష్ సింఘ్వీ ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. ఎల్పీజీ నౌక గ్రీన్ శాన్వి విజయవంతంగా హార్మూజ్ జలసంధిని దాటింది. భారత దౌత్యానికి ఇది మరో విజయమని పేర్కొన్నారు. మంత్రి ట్వీట్‌పై ముంబైలోని ఇరాన్ కాన్సులేట్ జనరల్ స్పందించింది. భారత్‌తో స్నేహ సంబంధాలను మరింత బలోపేతం చేసుకునేందుకు కట్టుబడి ఉన్నట్లు తెలిపింది. శతాబ్దాల క్రితం మా ప్రాంతం నుంచి వచ్చిన వారికి భారత్, ముఖ్యంగా గుజరాత్ సాదరంగా



స్వాగతం పలికాయని, కాబట్టి మా చరిత్రలో వీటికి విశిష్ఠ స్థానం ఉందని పేర్కొంది. ఈ సుదీర్ఘ నాగరికత అనుబంధాన్ని పునాదిగా చేసుకుని, స్నేహం, సహకార సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడానికి కట్టుబడి ఉన్నామని పేర్కొంది. భారత్ జెండాతో కూడిన ఎనిమిది నౌకలు ఇప్పటి వరకు హార్మూజ్ జలసంధిని దాటాయి. మరో 15 నౌకలు అక్కడే ఉండిపోయాయి. ఆ నౌకలను సురక్షితంగా భారత్ తీసుకురావడానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు కేంద్రం తెలిపింది.

## బుషెహర్ అణువిద్యుత్‌కేంద్రంపై ఇజ్రాయెల్ దాడి

**టెహ్రాన్, ఏప్రిల్ 4:** ఇరాన్‌లోని బుషెహర్ అణు విద్యుత్ కేంద్రం సమీపంలో క్షిపణి దాడి జరిగింది. ఈ దాడిలో ఒక వ్యక్తి మరణించినట్లు తెలుస్తోంది. బుషెహర్ అణు విద్యుత్ కేంద్రం లక్ష్యంగా ఈ క్షిపణి దాడి జరిగిందని అంతర్జాతీయ అణు శక్తి సంస్థ (ఐఏఈఏ) తెలిపింది. క్షిపణి శకలం తగిలి సిబ్బందిలో ఒకరు మృతి చెందినట్లు వెల్లడించింది. ఆ ప్రాంతంలోని భవనం కూడా దెబ్బతిన్నదని తెలిపింది. అయితే ఈ క్షిపణి దాడి అణు విద్యుత్ కేంద్రంలో ఎలాంటి రేడియేషన్‌కు దారి తీయలేదని తెలిపింది. ఇరాన్‌లో ప్రస్తుతం పనిచేస్తున్న ఏకైక అణు విద్యుత్ ప్లాంట్ ఇదే. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఈ కేంద్రంపై దాడి జరగడం ఇది నాలుగోసారి. ఈ దాడి ఘటనపై ఐఏఈఏ డైరెక్టర్ జనరల్ రాఫెల్ మరియానో గ్రాస్సీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఆయా భవనాల్లో కీలకమైన పరికరాలు ఉండే అవకాశం ఉందని



అన్నారు. అణు కేంద్రాల సమీప ప్రాంతాలపై ఎన్నడూ దాడి చేయకూడదని అన్నారు. అణు ప్రమాదం ముప్పును నివారించేందుకు సంయమనం పాటించాలని కోరారు.

## సైన్యంలోకి మీ ఉద్యోగులను నామినేట్ చేయండి



**మాస్కో, ఏప్రిల్ 4:** ఉక్రెయిన్‌తో నాలుగేళ్లుగా యుద్ధం కారణంగా దాదాపు 3.25లక్షల మంది రష్యా సైనికులు ప్రాణాలు కోల్పోయారు. దీంతో మళ్లీ తన సైన్యాన్ని బలోపేతం చేసేందుకు అధికారులు కాంట్రాక్టు పద్ధతిలో భారీగా సైన్యాన్ని సమీకరిస్తున్నారు. ఇందుకోసం రహస్య నియామకాలు జరుగుతున్నాయని సైనిక శిక్షణ తీసుకున్నవారే కాకుండా వివిధ వర్గాల పౌరులు కూడా రష్యన్ ఆర్మీలో చేరాలని అధికారులు ప్రజలను కోరుతున్నట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు వెల్లడించాయి. సైనిక సేవల కోసం ప్రభుత్వ, ప్రైవేటు కంపెనీలలోని ఉద్యోగులను నామినేట్ చేయాల్సిందిగా పలు పెద్ద కంపెనీలు, వ్యాపార సంస్థలకు ర్యాజాన్ నగర గవర్నర్ రహస్య నోటీసులు పంపినట్లు బిజినెస్ ఇన్‌సైడర్ వెల్లడించింది.


కంపెనీల్లో పని చేసే ఉద్యోగులను సైనిక అభ్యర్థులుగా షార్ట్‌లిస్ట్ చేసి, ఆ జాబితాను సెప్టెంబరు 20లోగా తమకు పంపాల్సిందిగా ఆయన కోరినట్లు తెలిపింది. నోటీసు ప్రకారం.. సైన్యంలోని ఎంపిక చేసే అభ్యర్థుల సంఖ్య కంపెనీ పరిమాణంపై ఆధారపడి ఉంటుంది. 150-300 మంది ఉద్యోగులు ఉన్న సంస్థలు కనీసం రెండు పేర్లను, 300-500 మంది ఉద్యోగులు ఉన్న సంస్థలు మూడు పేర్లను సమర్పించాల్సి ఉంటుందని పేర్కొంది. 500 లేదా అంతకంటే ఎక్కువ మంది ఉద్యోగులు ఉన్న సంస్థలు ఐదుగురిని ఎంపిక చేయాల్సి ఉంటుంది. ఈ ఆదేశాలు పాటించని కంపెనీలకు పెద్ద మొత్తంలో జరిమానా విధించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. సైనిక సమీకరణ ప్రక్రియను వీలైనంత తొందరగా పూర్తి చేసి, ఎంపిక చేసిన వారిని పోరాటానికి సిద్ధం చేయడానికి రష్యా మిలిటరీ, నేవీ కమాండర్లు చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. శిక్షణ పూర్తయిన వెంటనే వారిని యుద్ధంలో భాగం చేసే అవకాశం ఉంది.

## నేను బెంగాలీనే: లియాండర్ పేస్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 4:** టెన్నిస్ దిగ్గజం లియాండర్ పేస్ ఇటీవల బిజెపిలో చేరిన విషయం తెలిసిందే. తాజాగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను బెంగాలీ వ్యక్తిని కాదంటూ వస్తోన్న విమర్శలపై స్పందించారు. బహిరంగ కార్యక్రమాలకు వెళ్లినప్పుడు తాను బెంగాలీనేనా అని ప్రజలు అడిగితే బాధ కలుగుతుందన్నారు. తన పేరు గంగూలీ కాకపోవచ్చు కానీ తాను మాత్రం బెం గాలీనేనని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తమ కుటుంబానికి పోర్చుగీస్ మూలాలు ఉన్నప్పటికీ తాము మాత్రం భారతీయులమేనని పేర్కొన్నారు. తాను కోల్‌కతాలో పుట్టానని తన టెన్నిస్ ప్రయాణం సౌత్ క్లబ్‌లో ప్రారంభమైందని లియాండర్ పేస్ తెలిపారు. లా మార్టినియర్ స్కూల్‌లో చదువుకొన్నానని కోల్‌కతాలోని మైదానాల్లోనే ఆడుకొన్నానని అన్నారు. ప్రస్తుత బెంగాల్ ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించట్లేదని విమర్శించారు. గతేడాది అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ పర్యటన వేళ కోల్‌కతా సాల్ట్ లేక్ స్టేడియంలో చోటుచేసుకున్న గందరగోళం, నిర్వహణ లోపాలను లియాండర్ పేస్ ఎత్తిచూపారు. కోల్‌కతాలో పుట్టిన పేస్ తల్లిదండ్రుల ప్రోత్సాహంతో టెన్నిస్ వైపు నడిచారు. తన కెరీర్‌లో ఏకంగా 18గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు గెలిచారు. అందులో 10 మిక్స్‌డ్ డబుల్స్‌లో, 8 పురుషుల డబుల్స్‌లో నెగ్గారు. రాకెట్ వదిలి 2021లో తృణమూల్ కాంగ్రెస్‌లో చేరారు. అప్పుడు ఆ పార్టీ తరఫున ప్రచారం చేశారు. పశ్చిమబెంగాల్ ఎన్నికలకు ముందు ఇటీవల బిజెపిలో చేరారు. బెంగాల్‌కు రెండు దఫాలుగా ఏప్రిల్ 23, ఏప్రిల్ 29న ఎన్నికలు జరగనున్నాయి. మే 4న ఫలితాలు వెల్లడికానున్నాయి.

## మేం యుద్ధంలో ఉన్నాం..చర్చలపై ఎఫెక్ట్ ఉండదు: ట్రంప్



**వాషింగ్టన్, ఏప్రిల్ 4:** ఇరాన్‌తో కొనసాగుతున్న ఉద్రిక్తతల నడుమ అమెరికా యుద్ధ విమానం కూలిపోవడం, ఇరాన్‌తో జరగబోయే చర్చలపై ఎలాంటి ప్రభావం చూపబోదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. ఈ ఘటనలపై తొలిసారిగా స్పందించిన ఆయన, దౌత్యపరమైన ప్రయత్నాలకు ఈ పరిణామాలతో ఎలాంటి ఆటంకం కలగదని పేర్కొన్నారు. విమానం కూలిపోవడం చర్చలను ప్రభావితం చేస్తుందాన్న ప్రశ్నకు, “లేదు, అస్సలు చేయదు. మేం యుద్ధంలో ఉన్నాం“ అని ఆయన బదులిచ్చారు. మధ్యప్రాచ్యంలో శుక్రవారం ఒకేరోజు రెండు అమెరికా సైనిక విమానాలు ప్రమాదాలకు గురవడం తీవ్ర కలకలం సృష్టించింది. తొలుత, ఇరాన్ గగనతలంలో అమెరికాకు చెందిన ఎఫ్ 15ఈ స్ట్రైక్ ఈగిల్ యుద్ధ విమానాన్ని కూల్చివేసినట్లు వార్తలు వచ్చాయి. ఈ విమానంలో ఇద్దరు సిబ్బంది ఉండగా, ఒక పైలట్‌ను సహాయక బృందాలు సురక్షితంగా రక్షించాయి. రెండో పైలట్ ఆచూకీపై గందరగోళం నెలకొంది. అతను ఇరాన్ అదుపులో ఉన్నట్లు కొన్ని కథనాలు పేర్కొంటుండగా, అతని కోసం గాలింపు చర్యలు ఇంకా కొనసాగుతు న్నాయని మరికొన్ని వర్గాలు తెలిపాయి.

# వేసవిలో చల్ల చల్లగా..

ఎండల్లో మనందరికీ చప్పున గుర్తొచ్చేది కూల్‌డ్రింక్. కానీ అవి ఆరోగ్యానికి అంత మంచివి కావని నిపుణులు చెబుతుండటం తెలిసిందే. అందువల్ల వాటి జోలికి వెళ్లకపోవడం మంచిది. నిజానికి శీతల పానీయాలు ఇంట్లోనే చేసుకోవచ్చు. వీటిల్లో ఏవైనా ప్రయత్నించి చూడండి.



## యాపిల్ ..

**కావలసినవి :** యాపిల్స్-18, పంచదార-పావు కిలో, దాల్చిన చెక్కపొడి- పావు చెంచా

**తయారీ :** యాపిల్స్‌ను కడిగి, గింజలు తీసేసి ముక్కలుగా కోయాలి. చెక్కు తీయనవసరం లేదు.అందులో అరలీటరు నీళ్లు పోసి.. సన్న సెగ మీద 20 నుంచి 25 నిమిషాలు ఉడికించాలి. ఈ రసాన్ని వడకట్టి,పంచదార, దాల్చినచెక్క జతచేసి మరో ఐదు నిమిషాలు తెర్లించాలి. చల్లారాక ఫ్రిజ్‌లో ఉంచి, తాగేటప్పుడు పల్చన చేసుకుంటే సరిపోతుంది.

## నారింజ...



**కావలసినవి :** నారింజపండ్లు-20, పంచదార- మూడు కప్పులు.

**తయారీ :** నారింజపండ్ల తొక్క, గింజలూ కూడా తీసేయాలి. తొనలను గ్రైండ్ చేసి రసాన్ని వడకట్టాలి. నాలుగు కప్పుల నీళ్లలో పంచదార వేసి మరిగించాలి. అందులో నారింజ రసం వేసి ఉడికించాలి. చిక్కగా అయ్యాక దించేసి చల్లారనివ్వాలి. దీన్ని గాలి చొరబడని సీసాలో పోసి ఫ్రిజ్‌లో భద్రపరచుకోవాలి. ఒక వంతు పానీయానికి రెండొంతులు నీళ్లు, రెండు మూడు ఐస్ క్యూబ్స్ జోడించి, చల్లని నారింజరసాన్ని ఆస్వాదించండి.

## పుచ్చకాయ

**కావలసినవి :** పుచ్చకాయ- ఒకటి, పంచదార-2 కప్పులు, నిమ్మరసం-2 స్పూన్లు , యాపిల్ గుజ్జు-అర కప్పు, రేగుపండ్లు - పావు కప్పు.



**తయారీ :** పచ్చకాయను సగానికి కోసి విత్తనాలు తీసేసి స్పూన్‌తో ఎర్రటి గుజ్జును తీయాలి. రేగుపండ్లు కడిగి, గింజలుర తీసేయాలి. వీటికి యాపిల్ గుజ్జు చేర్చాలి. ఈ మూడు రకాల పండ్లనూ మందపాటి గిన్నెలో వేసి, మునిగే వరకూ నీళ్లు పోయాలి. అందులో పంచదార వేసి.. సన్నసెగ మీద సుమారు పావు గంట సేపు ఉడికించాలి. చల్లారిన తర్వాత నిమ్మరసం కలిపి, ఫ్రిజ్‌లో భద్రం చేసుకోవాలి. ఒక వంతుకు మూడొంతుల నీళ్ల కలిపి తియ్యతియ్యగా ఆస్వాదించండి.

## మామిడి



**కావలసినవి :** మామిడిపండ్లు పెద్దవి-6, పంచదార-రెండు కప్పు, నిమ్మరసం-రెండు చెంచాలు

**తయారీ :** మామిడిపండ్లు చెక్కు తీసి ముక్కలు కోసి, గ్రైండ్ చేయాలి. మందపాటి గిన్నెలో 4 కప్పుల నీళ్లు. పంచదార వేసి.. సన్నసెగ మీద తెర్లించి, దించేయాలి. చల్లారిన తర్వాత మామిడింపడ్ల గుజ్జు, నిమ్మరసం వేసి కలపాలి. ఈ చిక్కటి రసాన్ని శుభ్రమైన సీసాలో పోసి ఫ్రిజ్‌లో ఉంచాలి. గ్లాసులో ఒక వంతు పానీయానికి మూడొంతుల నీళ్ల కలిపి తాగితే.. ఏ కూల్‌డ్రింకూ సాటిరాదనిపిస్తుంది.

## ద్రాక్ష

**కావలసినవి :** గింజల్లేని నల్ల ద్రాక్షపండ్లు-14 కప్పులు, పంచదార-కప్పున్నర

**తయారీ :** నల్ల ద్రాక్షపండ్లను కడిగి, రెండు కప్పుల నీళ్లు పోసి సన్న సెగ మీద సుమారు అర గంట సేపు ఉడికించాలి. చల్లారాక వడకట్ట, ఒక రోజంతా ఫ్రిజ్‌లో ఉంచాలి. బయటకు తీసి పంచదార కలిపి పది నిమిషాలు ఉడికించాలి. కాస్త చిక్కబడ్డాక దించేయాలి. చల్లారిన తర్వాత తడి లేని, గాలి చొరబడని సీసాల్లో నింపి ఫ్రిజ్‌లో ఉంచితే ఎప్పటికప్పుడు పల్చన చేసుకుని తాగొచ్చు.



# రవి కిరణాల్ని ఒడిసిపట్టి ఇంధనంగా..

స్మార్ట్



**సూర్యుణ్ణి చూస్తే ఏమనిపిస్తుంది... చలికాలంలో హాయిగా, వేసవిలో చిరగ్గా... అంతేగా! ఆమెకు మాత్రం ఆ రవి కిరణాల్ని ఒడిసిపట్టి ఇంధనంగా మార్చాలనిపిస్తుంది... అనంత సౌరశక్తిని దేశ ప్రగతికి చోదకశక్తిగా మళ్లించాలని. మిత్రులతో కలిసి 'సన్ వర్క్స్ ఎనర్జీ'ని అందుకే. రాజ్యలక్ష్మి కోల, ఆంత్రప్రెన్యూర్గా తన జర్నీని తెలుసుకుందాం..**

తాతయ్య రఘు వెంకయ్య, నానమ్మ రాజ్యలక్ష్మి... ఇద్దరూ ప్రఖ్యాత వైద్యులు, ప్రొఫెసర్లు, తిరుపతి దగ్గర్లోని ఓ పల్లె నుంచి వచ్చి హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. నాన్న రవీంద్రనాథ్ బిజినెస్మేన్, అమ్మ కనకదుర్గ గృహిణి నేను పుట్టి హైదరాబాద్ లోనే, భారతీయ విద్యా భవన్ స్కూల్లో చదువుకున్నా. ఐఐటీ మద్రాస్ నుంచి 2007లో సివిల్ ఇంజినీరింగ్ పూర్తిచేశా. ఇంటర్న్ ఐటీసీలో ఓ పెద్ద ప్రాజెక్టు నిర్మాణంలో పనిచేశా అది ఈ రంగంలోనే కొనసాగాలనుకుంటున్న తర్వాత అమెరికాలోని వర్జీనియా టెక్ యూనివర్సిటీ నుంచి కన్‌స్ట్రక్షన్ మేనేజ్‌మెంట్ ఎం.ఎస్. చేశా. తిరిగొచ్చి ఎస్ఈడబ్ల్యూ ఇన్ ఫ్రా సంస్థలో చేరి...విద్యుత్ ప్లాంట్ల నిర్మాణాల్లో భాగమవుతూనే ఉంది. నేర్చుకున్నా దేశంలో పుష్కలంగా లభించే సౌరశక్తిని ఇంధనంగా మార్చాలనే లక్ష్యంతో ఎలియోస్ సోలార్‌లో చేరిన ప్రాజెక్టు మేనేజర్‌గా సైట్‌కు వెళ్లి పనులను పర్యవేక్షించడం. ఆ అనుభవంతో సొంత సంస్థ పెట్టాలనుకున్నా. అర్జున్ స్కూల్లో క్లాస్మేట్, సందీప్ ఐఐటీలో సీనియర్... వాళ్లూ ఆ సంస్థలోనే పనిచేసేవారు. ముగ్గురం 2015లో సన్ వర్క్స్ ఎనర్జీని స్థాపించాం. కంపెనీ పెడుతున్నా అనగానే మా మేనత్త నిర్మల రూ.5లక్షలు చెక్ రాసిచ్చి.. వాళ్లింటిమీద సోలార్ ప్యానల్స్ పెట్టమన్నారు. తర్వాత రెండు గృహ నిర్మాణ సంస్థల నుంచి 20కెవి. 100కెవి ప్రాజెక్టులు వచ్చాయి. ఆపై అమరరాజా బ్యాటరీస్ తిరుపతిలో పట్టిన 1 మెగా వాట్ ప్రాజెక్టుకు డిజైనింగ్, టెక్నికల్ అంశాల్లో కన్సల్టెన్సీ సేవలు అందించాం.

**నాలుగేళ్లకే లాభాలు...** తర్వాత చిన్నా పెద్ద ప్రాజెక్టులెన్నో చేసుకుంటూ వచ్చాం. ఆ ప్రయాణంలో ఒడుదొడుకుల్ని ఎదుర్కొన్నాం. కేంద్రం సిటీ ప్రాజెక్టు తెచ్చినప్పుడు తిరుపతి కార్పొరేషన్ స్కూళ్లు, ప్రభుత్వ స్థలాలు, రిజర్వాయర్లపైన సోలార్ ప్యానెల్స్‌కు డిజైన్లు ఇచ్చాం. ఆ ప్రాజెక్టుకు అవార్డులు వచ్చాయి. నేను చదివిన స్కూల్లో సోలార్ ప్రాజెక్టునీ చేపట్టాం. పీఎం కుసుమ్‌యోజనలో భాగంగా తాజాగా కర్ణాటక, మహారాష్ట్రల్లో రైతుల కోసం కొన్ని ప్రాజెక్టులు చేశాం. సూర్యఘర్లో భాగమవుతూ మన్యం పార్వతీపురం జిల్లాలో పనిచేస్తున్నాం. భారీ సోలార్ ప్రాజెక్టులకూ డిజైన్ సర్వీసెస్ కన్సల్టెన్సీ సేవలు అందిస్తాం. బ్యాటరీ, పవన విద్యుత్ రంగాల్లో అడుగు పెట్టాలనేది మా ఆలోచన కొవిడ్ తర్వాత దేశంలో ఇంధన స్వయం ప్రతిపత్తి దిశగా వడివడిగా అడుగులు పడుతున్నాయి. 15 ఏళ్లలో జరిగిన మార్పుల్ని, రానున్న మూడేళ్లలో తీసుకురావాలనేది ప్రభుత్వ ప్రయత్నం. ఆ దిశగా పరిశ్రమలకూ ప్రోత్సాహకాలు అందుతున్నాయి. ఇప్పటికీ మనం పెద్దమొత్తంలో ఆయిల్, గ్యాస్, బొగ్గు దిగుమతి చేసుకుంటున్నాం. పూర్తిగా పునరుత్పాదక ఇంధనం వాడాలంటే విద్యుచ్ఛక్తిని బ్యాటరీల్లో నిల్వ చేయాలి. ఇది ఖరీదైన ప్రక్రియ. ఇప్పుడిప్పుడే మన దగ్గర సోలార్ సెల్స్, ప్యానెల్స్, బ్యాటరీల తయారీ ఊపందుకుంటున్నాయి. పదేళ్లలో లక్ష్యాన్ని చేరుకుంటాం. అప్పటిదాకా మాత్రం హైబ్రిడ్ విధానం మేలు. ▫

# హ్యాపీ 'ఈస్టర్'

అంతర్వాణి

'ఆదివారమున తెల్లవారుచుండగా (ఆ స్త్రీలు) తాము సిద్ధపరచిన సుగంధ ద్రవ్యములను తీసికొని సమాధి యొద్దకు వచ్చి! సమాధిముందర ఉండిన రాయి దొరలింపబడియుండుట చూచి లోపలికి వెళ్లిరి గాని! ప్రభువైన యేసు దేహము వారికి కనబడలేదు.. సజీవుడైన వానిని మీరెందుకు మృతులలో వెదుకుచున్నారు? ఆయన ఇక్కడలేదు, ఆయన లేచియున్నాడు..'(లూకా 24:1,6). 'గుడ్‌ఫ్రైడే' నాడు యేసుక్రీస్తు సిలువలో సర్వమానవాళి పాపం కోసం మరణిస్తే, మూడవరోజు ఆదివారం ఆయన సమాధిలో నుంచి మృత్యుంజయుడిగా లేచాడు. ఇదే ప్రపంచ క్రైస్తవులకు గొప్ప నిరీక్షణ. యేసుక్రీస్తు మరణించకముందే తాను మరణిస్తానని, మూడవ రోజు తిరిగి లేస్తానని చెప్పారు. ఆయన పుట్టుకముందు అనేక వందల సంవత్సరాలక్రితమే ఆయన జన్మ, మరణ, భూస్థాపం గురించి ప్రవక్తలు, భక్తులు తమ గ్రంథాల్లో లిఖించారు. 'యేసు పునరుత్థానమును జీవమును నేనే, నాయందు విశ్వాసముంచువాడు చనిపోయినను బ్రదుకును' (యోహాను 11:25). ప్రభువు తాను ఇంకా మరణించకముందే తానే జీవం, పునరుత్థానమని చెప్పారు. కాబట్టి గుడ్‌ఫ్రైడే నాడు ప్రభువు మరణించాడని అదొక సంతాపసభగా దుఃఖపడాల్సిన అవసరం లేదు, పునరుత్థానం (ఈస్టర్)నాడు తిరిగి లేచాడని ఆర్భాటంతో ఉత్సవాలు జరుపుకోవడం కాదుకానీ, ఆయన త్యాగాన్ని గుర్తించి, తమ కోసమే ప్రభువు మరణించాడని, తిరిగి లేచాడని గ్రహించి, ఆయనను క్షమాపణ వేడుకుని, సొంత రక్షకుడిగా అంగీకరించడమే నిజమైన ఈస్టర్ ఆనందాన్ని అనుభవిస్తారు.



లేకపోతే ప్రతిసంవత్సరం పండుగలు వస్తుంటాయి, పోతుంటాయి, కానీ మనలో ఎలాంటి మార్పు లేకపోతే మనకోసం నిత్య నరకాగ్ని కాచుకుని ఉందనే సత్యాన్ని తెలుసుకుని, మారుమనసు పొందడమే ప్రభువు మనసుంచి కోరుతున్నాడు.


-పి.వాణిపుష్ప

# వేడి నీటి స్నానంతో లాభం..

ప్రతిరోజూ కనీసం ఒక్కసారైనా స్నానం చేయడం దాదాపు అందరికీ అలవాటు. కొందరు వేడి నీటితో, మరికొందరు చల్లటి నీటితో స్నానం చేస్తారు. కానీ వేడి నీటి ( మరీ వేడి నీళ్లు కాదు) స్నానంతో లెక్కలేనన్ని ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. వాస్తవానికి సీజన్ ఏదైనా వామ్ వాటర్‌తో స్నానంతో శరీరం, మనస్సు సేద తీరుతాయి. మరివేడి నీటి స్నానంతో ఇంకా ఎలాంటి ప్రయోజనాలు న్నాయో తెలుసుకుందాం.. చలికాలంలో వేడి స్నానం చేయడం కామన్. కానీ వేసవిలో కూడా వేడి నీటి స్నానం చేయడం ఆరోగ్యానికి మంచిదే. అన్ని సీజన్లలో వేడి స్నానం చేయడం వల్ల అనేక ఇతర ప్రయోజనాలు ఉన్నాయి. అయితే గుండెజబ్బులు, అధిక బిపి ఉన్న వారు కొంచెం అప్రమత్తంగా ఉండాలి.

**కండరాల ఒత్తిడిని తగ్గిస్తుంది...** రోజంతా పనిచేసి అలిసిపోయిన శరీరానికి కండరాలకు వేడి నీటి స్నానం హాయినిస్తుంది. వేడి నీటితో స్నానం చేయడం వల్ల కండరాలు, కీళ్లకు ఉపశమనం కలుగుతుంది.

**ఒత్తిడిని తగ్గంచడంలో సహాయపడుతుంది...** ఆధునిక జీవనశైలిలో ఒత్తిడి చాలా కామన్ అయి పోయింది. అందువల్ల, మనస్సు ప్రశాంతంఆ, పూర్తిగా రిలాక్స్‌గా ఉండాలంటే వేడి స్నానం ఉత్తమం. ఇందులో ఎప్సమ్ లవణాలు, మంచి సువాసన గల నూనెలు కూడా ఉపయోగించ వచ్చు. వేడి నీటితో స్నానం చేయడం వల్ల చర్మ రంధ్రాలు తెరుచుకుం టాయి. పేరుకుపోయిన మురికి, శరీరం శుభ్రపడి, బ్యాక్టీరియా వ్యాప్తిని నిరోధిస్తుంది.



**చర్మాన్ని మాయిశ్చరైజ్ చేస్తుంది..** అందరికీ ఆరోగ్యకరమైన చర్మాన్నే కోరుకుంటారు. ఇందుకోసం కొంతమంది సౌందర్య సాధనాలు ఆశ్రయిస్తారు. కానీ, రోజువారీ వేడి స్నానంలో రహస్యాన్ని మర్చిపోకూడదు. వేడినీరు చర్మాన్ని హైడ్రేట్ చేసి,చర్మ కణాలలో ఆక్సిజన్ పవాహాన్ని ప్రేరేపిస్తుంది. ఫలితంగా మృదువైన స్కిన్ సొంతమవుతుంది ఏర్పడుతుంది. ▫

# పరీక్ష హాల్‌లో..

పరీక్షల సమయంలో ఎప్పటి కప్పుడు సమయం చాలా తక్కువగా ఉన్నట్లే అనిపిస్తుంది. ఎవరికైనా అది సహజమే! అందుకే ఒక ఆన్సర్ తర్వాత మరొక ఆన్సర్ వేగంగా రాసుకుంటూ వెళుతుంటారు. ఒక రకంగా అది అవసరం కూడా! కాకపోతే, ఈ క్రమంలో మనసు ఎంతో కొంత ఉద్వేగానికి లోనవుతూ ఉంటుంది. అందువల్ల.. ఒక ఆన్సర్ రాయడం పూర్తయిన తర్వాత ఒకటి రెండు నిమిషాలు ఖాళీగా రిలాక్స్ కావడం అవసరం. అలా ఖాళీగా ఉండడం వల్ల రెండు నిమిషాల సమయం వృథా అవుతుంది కదా అనిపించవచ్చు. కానీ, అలా ఓ రెండు నిమిషాలు ఆగి ఆలోచించడం వల్ల పదింతల లాభం కలుగుతుంది. మౌనంగా ఉండే ఆ రెండు నిమిషాలు మనసు పూర్తిగా స్తబ్ధంగా ఉంటుందనేమీ కాదు. ఆ తర్వాత రాయబోయే ప్రశ్నను పరిశీలిస్తూ ఉంటుంది. ఆన్సర్‌లోని అంశాల గురించి మనసు ఆలోచించుకుంది. ఆలోచనా క్రమంలో ఏదైనా తేడా



ఉంటే సరిచేసుకుంటుంది. ఆ ఒకటి రెండు నిమిషాల విరామం వల్ల కలిగే మరో ప్రయోజనం కూడా ఉంది. అదేమిటంటే, అంత బాగా రాయలేని వాటిని స్పష్టంగా గుర్తించి, బాగా రాయగలిగే వాటిని ఎంచుకోవడం ఆ విరామంలో సాధ్యమవుతుంది. ఆన్సర్‌కూ ఆన్సర్‌కూ మధ్య తీసుకునే ఆ స్వల్ప విరామం వల్ల మనసు తేలిక పడుతుంది. ఆ తర్వాత రాయబోయే ఆన్సర్‌ను మరింత ప్రభావవంతంగా రాసే శక్తి కలుగుతుంది. వీలైతే, ఆ విరామ సమయంలో బలంగా శ్వాస తీసుకుని వదిలితే మరింత మంచిది. అలా చేయడం వల్ల ఒత్తిడి తగ్గి, పరీక్షల్ని మరింత ఉత్సాహంగా రాయగలిగే మనోబలం ఏర్పడుతుంది. ▫

# తెర

# 'రణబాలి' అనంతపూర్‌లో షెడ్యూల్ కంప్లీట్



'రణబాలి' మూవీ అనంతపూర్ షెడ్యూల్ కంప్లీట్, సీమ వాసుల అభిమానానికి కృతజ్ఞతలు తెలిపిన హీరో విజయ్ దేవరకొండవిజయ్ దేవరకొండ, రశ్మిక మందన్న జంటగా రాహుల్ సంకృత్యన్ దర్శకత్వంలో టీ సిరీస్ సమర్పణలో ప్రెస్టీజియస్ బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న క్రేజీ మూవీ "రణబాలి". ఈ సినిమాను ప్రొడ్యూసర్స్ నవీన్ యెర్నేని, వై రవిశంకర్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. "రణబాలి" సెప్టెంబర్ 11న వరల్డ్ వైడ్ గ్రాండ్ రిలీజ్ కు రాబోతోంది. తాజాగా ఈ సినిమా అనంతపూర్ షెడ్యూల్ కంప్లీట్ చేసుకుంది. అనంతపూర్ లో షూటింగ్ సందర్భంగా అక్కడి స్థానికులు, రౌడీ ఫ్యాన్స్ విజయ్ దేవరకొండ, రశ్మిక మందన్న జంట మీద ఎంతో ప్రేమాభిమానాలు చూపించారు. అభిమానులు బైక్ ర్యాలీలతో విజయ్ పట్ల ప్రేమను చాటుకున్నారు. విజయ్ దేవరకొండ తన రాయలసీమ అభిమానులను ఫ్యాన్స్ మీట్ లో కలుసుకున్నారు. రాయలసీమకు ఎప్పుడు షూటింగ్‌కు వచ్చినా తన సొంతూరుకు వచ్చినట్లు అనిపిస్తుందని, తనలోపల సీమ ఫీల్ ఉందని విజయ్ దేవరకొండ అన్నారు. ఇలా ఎన్నో ఎమోషనల్ మూవ్ మెంట్స్ తో "రణబాలి" అనంతపూర్ షెడ్యూల్ పూర్తయ్యింది.

# 'ది లెజెండ్ ఆఫ్ హనుమాన్' భక్తి, వినోద చిత్రం



హనుమాన్ జయంతి సందర్భంగా భక్తి, ఆధ్యాత్మికత, విజువల్ గ్రాండ్యూర్‌తో కూడిన ఉత్తమ వినోదాన్ని అందించే యానిమేటెడ్ సిరీస్ కోసం చూస్తున్న ప్రేక్షకులకు ది లెజెండ్ ఆఫ్ హనుమాన్ ఒక అద్భుతమైన కథగా నిలుస్తోంది. గ్రాఫిక్ ఇండియా నిర్మాణంలో, శారద్ దేవరాజన్ మరియు జీవన్. జె కాంగ్ సృష్టించిన ఈ సిరీస్, భారతీయ ఇతిహాసాల్లో ఒక ముఖ్యమైన పాత్ర అయిన హనుమాన్ మహిమను ఆధునిక యానిమేషన్ రూపంలో ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తోంది.ఆరు సీజన్లుగా ఈ సిరీస్ హనుమంతుడి బాల్యం నుండి ప్రారంభమై, తన దివ్య శక్తులను మరిచిపోయిన స్థితి నుంచి మళ్లీ అవగాహన పొందే ప్రయాణాన్ని హృదయానికి హత్తుకునేలా చూపిస్తుంది. ఈ ప్రయాణం తర్వాత ఆయన రాముడు తో కలసి ధర్మం కోసం చేసే యుద్ధంలో కీలక పాత్ర పోషించడం, లంక యుద్ధం వంటి మహత్తర ఘట్టాలు సిరీస్‌కు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయి. ప్రత్యేకంగా సంజీవని కోసం హనుమంతుడు చేసిన ప్రస్థానం, లక్ష్మణుని రక్షించేం దుకు చూపిన ధైర్యం, భక్తి - ఇవన్నీ ప్రేక్షకులను భావోద్వేగానికి గురిచేస్తాయి. కథలో ప్రతి దశలో భావోద్వేగం, యాక్షన్, ఆధ్యాత్మికత సమపాళ్లలో కలిసి ఉంటాయి. హనుమంతుడి ఆత్మసాక్షాత్కా రం, తన దివ్య శక్తులను గుర్తించుకునే ప్రయాణం అత్యంత ప్రభావవంతంగా చిత్రీకరించబడిది. ప్రతి సీజన్‌తో కథ మరింత ఉత్కంఠభరితంగా, విస్తృతంగా మారుతుంది.

# 'వీరభద్రుడు' మే 14న వరల్డ్ వైడ్ రిలీజ్



సూర్య, శిరి బాలాజీ, డ్రీమ్ వారియర్ పిక్చర్స్ మాగ్నమ్ ఓపస్ కరుప్పు తెలుగు టైటిల్ 'వీరభద్రుడు' మే 14న వరల్డ్ వైడ్ గ్రాండ్ గా రిలీజ్ సూర్య తన మాగ్నమోపస్ మాస్ కమర్షియల్ ఎంటర్‌టైనర్ ఖికరుప్పుఖి కోసం దర్శకుడు ఆర్జే బాలాజీతో చేతులు కలిపారు. ఈ మోస్ట్ ఎవైటెడ్ మూవీని అనేక విజయవంతమైన చిత్రాలను నిర్మించడం ద్వారా పేరును తెచ్చుకున్న నిర్మాణ సంస్థ డ్రీమ్ వారియర్ పిక్చర్స్ ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తోంది. తమిళం, తెలుగు, హిందీ పరిశ్రమలలో పాపులర్ కంటెంట్‌ను అందించిన డ్రీమ్ వారియర్ పిక్చర్స్ ఈ చిత్రాన్ని స్కేల్, కంటెంట్ రెండింటినీ దృష్టిలో ఉంచుకుని ప్రతిష్టాత్మకగా తెరకెక్కిస్తోంది. ఇప్పటికే విడుదలైన టీజర్ భారీ అంచనాలని సృష్టించింది. తాజాగా ఈ చిత్రానికి తెలుగులో వీరభద్రుడు అనే టైటిల్ పెట్టారు. సూర్య పవర్‌ఫుల్ అవతార్‌లో కనిపించిన టైటిల్ పోస్టర్ అదిరిపోయింది. ఈ చిత్రంలో త్రిష హీరోయిన్ గా నటిస్తోంది. ఇంద్రన్స్, నట్టి, స్వసిక, అనఘ మాయ రవి కీలక పాత్రలు పోషిస్తున్నారు. సాయి అభ్యంకర్ మ్యూజిక్ అందిస్తున్న ఈ చిత్రానికి జికె విష్ణు సినిమాటోగ్రఫీ. 2026 మే 14న ఈ చిత్రాన్ని వరల్డ్ వైడ్ గ్రాండ్ గా రిలీజ్ కానుంది.

# 'రాయవలస' ఫస్ట్ లుక్ విడుదల



RAYSUN ప్రొడక్షన్స్ బ్యానర్‌పై గోపీ కృష్ణ నిర్మాణంలో, రాధిక జయంతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'రాయవలస" సినిమా నుంచి నవ యువ కథానాయకుడు కార్తిక్ జయంతి ఇంటెన్స్ ఫస్ట్ లుక్ రిలీజ్. RAYSUN తమ తొలి చిత్రమైన "రాయవలస" ఫస్ట్ లుక్‌ను విడుదల చేసింది. ఊరి జీవితం, నిజ సంఘటనల ఆధారంగా మనసును తాకే కథతో వస్తున్న ఈ చిత్రం తెలుగు సినీ రంగంలో ఓ తొలి ప్రయత్నంగా నిలుస్తోంది. గోపీ కృష్ణ జె నిర్మించిన ఈ సినిమా, కొత్త ప్రతిభను ప్రోత్సహించాలనే ఆయన విజన్‌కు నిదర్శనం. డెబ్యూ ప్రొడ్యూసర్ అయినప్పటికీ, గోపీ కృష్ణ తన నిబద్ధత, ప్రణాళికా సామర్థం, మరియు కట్టుబాటుతో మొత్తం ప్రొడక్షన్‌ను సజావుగా నడిపారు.అమెరికా నుంచి వచ్చిన ఎన్ఆర్ఐ మహిళా దర్శకురాలు రాధిక , చిన్న గ్రామీణ కథలు, ఊరి జీవితం, మనుషుల మధ్య భావోద్వేగాలను ప్రతిబింబించే కథను తెచ్చే లక్ష్యంతో భారతదేశానికి వచ్చి సినిమా తీర్చిదిద్దారు.

# 'బైకర్' బంపర్ బ్లాక్ బస్టర్



'బైకర్'కు బంపర్ బ్లాక్ బస్టర్ ఇచ్చిన ఆడియన్స్‌కి థాంక్స్. తెలుగు సినిమా గర్వంగా చెప్పుకునే సినిమా బైకర్. ఇది నా బెస్ట్ ఫిల్మ్: చార్మింగ్ స్టార్ శర్వా. చార్మింగ్ స్టార్ శర్వా లేటెస్ట్ బంపర్ బ్లాక్ బస్టర్ బైకర్. మాళవిక నాయర్ హీరోయిన్ గా నటించిన ఈ చిత్రంలో రాజశేఖర్ పవర్ ఫుల్ పాత్రని పోషించారు. అభిలాష్ రెడ్డి దర్శకత్వంలో ప్రతిష్టాత్మక బ్యానర్ గేజు క్రియేషన్స్ నిర్మాణంలో భారతదేశపు మొట్టమొదటి కంప్లీట్ మోటో క్రాస్ డ్రామాగా రూపొందిన ఈ సినిమా ప్రిమియర్స్ కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. . చార్మింగ్ స్టార్ శర్వా మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ముందుగా ప్రభాస్ అన్నకి థాంక్స్ చెప్పాలి. మా ట్రైలర్ రిలీజ్ కి ట్వీట్ వేశారు. అలాగే సినిమా రిలీజ్‌కు ముందు ఒక చిన్న యాడ్ చేసి సపోర్ట్ ఇచ్చారు. సీనియర్ హీరో రాజశేఖర్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈ సినిమా ఇంత అద్భుతంగా రావడం, మంచి పేరు తెచ్చుకోవడానికి ఒక ముఖ్య కారణం డైరెక్టర్ అభిలాష్ రెడ్డి గారు. ఆయన ఈ సినిమాను ఎంతో అద్భుతంగా తీర్చిదిద్ది ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చారు. జీవిత రాజశేఖర్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. బైకర్ సినిమాతో నేను డే వన్ నుంచే ట్రావెల్ అవుతున్నాను. ఈ టీమ్ మొత్తం పడిన ప్రతి కష్టం నేను దగ్గరగా చూసాను. సంపత్ నంది మాట్లాడుతూ.."బైకర్" ప్రీమియర్స్ చూసినప్పటి నుంచి బైక్ సౌండ్ ఇంకా చెవుల్లో మోగుతూనే ఉంది. హీరోయిన్ మాళవిక నాయర్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈ మూమెంట్ చాలా ఎమోషనల్‌గా ఉంది. సినిమాకు వస్తున్న రెస్పాన్స్ చూస్తుంటే చాలా గౌరవంగా ఫీల్ అవుతున్నాను. డైరెక్టర్ అభిలాష్ రెడ్డి మాట్లాడుతూ... ఈ సినిమా ప్రీమియర్స్‌కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. రిలీజ్ తర్వాత అది మరింత పెరిగింది.

# 'కామాఖ్య' 'సఖీ' సాంగ్ రిలీజ్



సమైరా, సముద్రఖని, అభిరామి ప్రధాన పాత్రల్లో అభినయ కృష్ణ దర్శకత్వం లో రూపొందు తున్న థ్రిల్లింగ్ 'కామాఖ్య'. మై ఫిల్మ్ ప్రొడక్షన్స్ PVT LTD బ్యానర్ పై వడ్డేపల్లి శ్రీ వాణీ నాథ్, యశ్వంత్‌రాజ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్, టీజర్ కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ కామాఖ్య మ్యూజిక్ ప్రమోషన్స్ స్టార్ట్ చేశారు. ఫస్ట్ సింగిల్ సఖీ పాటని రిలీజ్ చేశారు. ట్యాలెంటెడ్ కంపోజర్ జ్ఞానీ ఈ పాటని ఎప్పటికీ నిలిచిపోయే ఫ్రెండ్షిప్ సాంగ్‌గా స్వరపరిచారు. అనంత శ్రీరాం రాసిన లిరిక్స్ మనసుని హత్తుకునేలా వున్నాయి. లక్ష్మీ మేఘన వాయిస్ పాటకు మరింత మాధుర్యాన్ని జోడించింది. లిరికల్ వీడియో ఆకట్టుకునే భావోద్వేగా లను, మ్యూజికల్ ట్రీట్ ని అందిస్తుంది. ఈ చిత్రానికి రమేష్ కుశేందర్ రెడ్డి డీవోపీ, వరప్రసాద్ ఎడిటర్.

# 10న 'డైమండ్ డెకాయిట్ 'మూవీ విడుదల



టాలీవుడ్ తెరపైకి ఎమోషనల్ రివెంజ్ డ్రామా హీరో పార్ధ గోపాల్ స్వీయనిర్మాణంలో సినిమా ప్రతి ఒక్కరికి నచ్చుతుంది: డైరెక్టర్ సూర్య జి. యాదవ్ తెలుగు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌కు తెర లేపుతూ, పార్ధ గోపాల్ నిర్మాణంలో, దర్శకుడు సూర్య జి. యాదవ్ రూపొందిస్తున్న మూవీ"డైమండ్ డెకాయిట్" (దీ.తిలీవీవిదీ దీతిదివీ.గి). ఈ సినిమా చిత్ర ట్రైలర్‌ను ఆంధ్రప్రదేశ్ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆవిష్కరించారు. ఈ ట్రైలర్‌ను వీక్షి ంచిన స్పీకర్ చిత్రయూనిట్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ వాకడ అప్పారావు, శివాజీరాజా, థర్టీ ఇయర్స్ ఇండస్ట్రీ పృథ్వీరాజ్ తదితరులు పాల్గొని చిత్రయూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంధర్భంగా ప్రముఖ నిర్మాత శిరీష్ రెడ్డి ఈ టీమ్ మంచి కంటెంట్‌తో వచ్చారు. ఈ సినిమా ఖచ్చితంగా ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేస్తుంది," అని

PATANJALI®

# దేశంలోనే అతిపెద్ద బ్రాండ్‌గా పతంజలి అవతరించిన కథ

पतंजलि®

మూడు దశాబ్దాలకు పైగా పూజ్య స్వామి రాందేవ్ జీ మరియు ఆచార్య శ్రీ బాలకృష్ణ జీల అవిశ్రాంత కృషి, నిబద్ధత మరియు దృఢ సంకల్పం ద్వారా, పతంజలి భారతదేశంలోని ప్రతి ఇంటిని చేరుకుంది మరియు లక్షలాది మంది దేశస్థుల హృదయాలలో స్థానం సంపాదించింది. ఒకప్పుడు గుహలు మరియు గురుకులాలకే పరిమితమైన యోగా మరియు ఆయుర్వేదాన్ని ప్రజలకు చేరువ చేసే చారిత్రాత్మక పనిని పతంజలి సాధించింది. ప్రజల అవసరాలు మరియు డిమాండ్లకు అనుగుణంగా మందులు మరియు రోజువారీ నిత్యావసరాలను ఉత్పత్తి చేయడం ద్వారా పతంజలి దేశస్థులలో స్వదేశీ చైతన్యాన్ని బలోపేతం చేసింది. ఈ ప్రయత్నాలు దాదాపు ఐదు లక్షల ప్రత్యక్ష మరియు పరోక్ష ఉపాధి అవకాశాలను సృష్టించగా, స్వదేశీ తరంగం ఒక కోటి దుకాణాలకు చేరుకుంది. దాదాపు 1 బిలియన్ భారతీయులు తమ మద్దతుకు మరియు వారి నిస్వార్థ సేవకు కోటి మందికి పైగా కార్మికులకు మేము కృతజ్ఞతలు తెలుపుతున్నాము.

**5,000 కంటే ఎక్కువ ఉత్పత్తులతో స్వదేశీ ప్రతిజ్ఞ:** పతంజలి పశుగ్రాసం, మందులు మరియు ఇతర ఉపయోగకరమైన ఉత్పత్తులతో సహా 5,000 కంటే ఎక్కువ రోజువారీ వినియోగ వస్తువులను దేశ ప్రజలకు అందుబాటులో ఉంచింది. ఉద్యోగ కల్పనతో పాటు, దాదాపు కోటి మంది శిక్షణ పొందిన కార్మికులు దేశ ప్రజలకు నిస్వార్థ మరియు ఉచిత సేవలకు అంకితభావంతో ఉన్నారు. ఈ నిరంతర ప్రయత్నాలు మరియు నిబద్ధతల ఫలితంగా, పతంజలి గ్రూప్ వార్షిక టర్నోవర్ సుమారు రూ.50,000 కోట్లకు చేరుకుంది.

**దాతృత్వానికి శ్రేయస్సు:** పతంజలి గ్రూప్ సంపాదించే లాభాలన్నీ విద్య, ఔషధాల అభివృద్ధి, చెట్ల పెంపకం, సనాతన ధర్మ ప్రచారం మరియు భారతమాత సేవలో నిమగ్నమై ఉన్న పతంజలి గురుకులం, భారతీయ శిక్షా బోర్డు, ఆచార్యకులం, పతంజలి విశ్వవిద్యాలయం మరియు పరిశోధనా ఫౌండేషన్‌కు అంకితం చేయబడ్డాయి. ఈ విధంగా లాభాలలో 100% నిస్వార్థ దాతృత్వం మరియు జాతీయ సేవలో పెట్టుబడి పెట్టబడతాయి. ఆరోగ్యకరమైన, సంపన్నమైన మరియు ఉజ్వలమైన భారతదేశాన్ని సృష్టించడానికి తన చివరి శ్వాస వరకు స్వచ్ఛత మరియు సమగ్రతతో భారతమాతకు సేవ చేస్తూనే ఉంటానని పూజ్య స్వామి రామ్‌దేవ్ జీ ప్రతిజ్ఞ చేశారు. చాలా సంవత్సరాలుగా, పూజ్య ఆచార్య బాలకృష్ణ జీ ప్రపంచంలోని అగ్రశ్రేణి 2% శాస్త్రవేత్తలు మరియు పరిశోధకులలో ఒకరిగా ఉన్నారు. ఆయన దార్శనికత పతంజలిని సైన్స్, పరిశోధన మరియు స్వదేశీ ఆవిష్కరణల ద్వారా ప్రపంచ పటంలో ప్రముఖ బ్రాండ్‌గా ఎదగడానికి దారితీసింది. నేడు, పతంజలి యోగా, ఆయుర్వేదం, స్వదేశీ మరియు సనాతన ధర్మాలకు సేవలందిస్తున్న భారతదేశంలోని ప్రముఖ సంస్థ.



అధిక బిపిని సహజంగా తగ్గించుకోవడానికి



మధుమేహాన్ని తిప్పికొట్టడంలో ప్రయోజనకరమైనది



వాత వ్యాధులు, ఆర్థరైటిస్, RA, CRP, AVN, ANA, HIA-B27 మొదలైన వాటికి.



బ్రోన్కైటిస్, ఆస్తమా, దగ్గు & జలుబుకు పరిశోధన & ఆధారాల ఆధారిత ఔషధం



మెదడు, నాడీ వ్యవస్థ మరియు జ్ఞాపకశక్తికి ఉత్తమ మందులు



రోగనిరోధక శక్తికి ఉత్తమ మందులు



కిడ్నీ సమస్యలను తిప్పికొట్టడం కోసం



ఫ్యాటీ లివర్, లివర్ సిర్రోసిస్ మరియు హెపటైటిస్ మొదలైన వాటిని తిప్పికొట్టడానికి



రసాయన మరియు జంతు ఆధారిత ఉత్పత్తులను బహిష్కరించండి మరియు న్యూట్రెలా సహజ సేంద్రీయ ప్రోటీన్, విటమిన్లు మరియు ఒమేగా మొదలైన వాటిని స్వీకరించండి.



స్థూలకాయానికి తప్పని ఔషధం



కొలెస్ట్రాల్ కోసం



థైరాయిడ్ కోసం

వైద్య సంప్రదింపుల కోసం సమీపంలోని పతంజలి చికిత్సాలయ్‌ను సందర్శించండి.

5,000 పతంజలి ఎక్స్‌క్లూజివ్ స్టోర్‌లను కనుగొనడానికి Googleలో శోధించండి.

మీ ఇంటి నుండే 1800 296 1111 కు కాల్ చేసి మీ సమస్యలన్నింటినీ ఉచితంగా పరిష్కరించుకోండి.

పతంజలి సేవల గురించి తెలుసుకోవడానికి 8954 555 999 కు కాల్ చేయండి.

పతంజలి ఉత్పత్తుల కోసం ఆన్‌లైన్ ఆర్డర్ చేయడానికి, OrderMe యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోండి.

ఇప్పుడే డౌన్‌లోడ్ చేయండి

ORDER ME

సభ్యత్వం పొందండి
పతంజలి సమృద్ధి కార్డు
ప్రత్యేకమైన పతంజలి దుకాణాలలో డిస్కౌంట్లను పొందడానికి, అలాగే రూ. 15 లక్షల బీమా కూడా లభిస్తుంది. సమీపంలోని పతంజలి స్టోర్‌ను సంప్రదించండి.
కార్డ్ హోల్డర్‌గా మారడానికి.






PATANJALI® wellness
Yoga, Ayurveda & Naturopathy

అన్ని నయం కాని వ్యాధుల నుండి శాశ్వత ఉపశమనం పొందడానికి, రెసిడెన్షియల్ యోగా, ఆయుర్వేదం మరియు పంచకర్మ చికిత్సలు మొదలైన వాటిని కలుపుకొని 7 రోజుల చికిత్స కోసం పతంజలి వెల్నెస్‌కు ఒకసారి రండి.
రిజిస్ట్రేషన్ కోసం సంప్రదించండి: 8954666111, 8954666222, 8954666333

పతంజలి ఉత్పత్తులు దాదాపు 1 కోటి దుకాణాల్లో అందుబాటులో ఉన్నాయి. అయితే, ఏదైనా ఉత్పత్తి దుకాణంలో అందుబాటులో లేకపోతే, దయచేసి దుకాణదారుడితో డిమాండ్ చేసినట్లయితే అతను దాని లభ్యతను నిర్ధారిస్తాడు.




భారతదేశం వ్యవసాయ దేశం, అందువల్ల, అత్యుత్తమ నాణ్యత గల పశువుల దాణా మరియు ఆహార పదార్థాలు లభిస్తాయి.

పతంజలి పశువుల మేత



పతంజలి సుగంధ ద్రవ్యాలు, పాపడ్, గంజి, క్యాండీ, మురబ్బా, రుచికరమైన స్నాక్స్ మరియు జీర్ణ పదార్థాలు




**గమనిక:**
పతంజలి మల్టీ-గ్రెయిన్ పిండి మరియు దాదాపు 1,000 ప్రత్యేక ఉత్పత్తులు మా ప్రత్యేక దుకాణాలలో మాత్రమే అందుబాటులో ఉన్నాయి.

పతంజలి పిండి మరియు బియ్యం శ్రేణి



పతంజలి పిండి మరియు బియ్యం శ్రేణి



పతంజలి ఆరోగ్యకరమైన మరియు పోషకమైన ఆహార ఉత్పత్తులు, పవర్ వీటా, కుంకుమపువ్వు మరియు డ్రై ఫ్రూట్స్, ఊరగాయలు, జామ్ మరియు సాస్‌లు, పోహా, సెమోలినా, బేసన్ మరియు వర్మిసెల్లి.



స్వీట్లు మరియు స్నాక్స్




పతంజలి రోఘన్ బాదం షిరిన్ మరియు బాదం పాక్ మైగ్రేన్ నొప్పి మరియు మెదడుకు ఉత్తమమైనది.



బాదం నూనె (బాదం రోఘన్) మరియు బాదం పాక్, ఎనర్జీ బార్ మరియు ఇన్‌స్టంట్ మిక్స్



మహాకోష్, సన్‌రిచ్, మరియు దేశంలో నంబర్ 1 పామ్ ఆయిల్ బ్రాండ్, రుచి గోల్డ్. అలాగే న్యూట్రెలా శ్రేణి నూనెలు.



మీరు ఎంచుకున్న దేవుడిని ప్రార్థించడంలో మీకు సహాయపడటానికి 100% స్వచ్ఛమైన వెదురు లేని అగర్బత్తిలు, భీమ్సేని కర్పూరం, స్వచ్ఛమైన నువ్వుల నూనె మరియు హవాన్ సమగ్రి.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.